ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

## సోమవారం, సెప్టెంబర్17, 2001

**11శా. స. 5 స. వాల్యూం -- I నంబరు -- 4**

శకసంవత్సరము – **1923,** భాద్ర –**26**

***MONDAY, THE 17th SEPTEMBER, 2001***

11 L.A. 5 S. VOL-- I No. 4
**26 - BHADRA , 1923 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( ఐదవ సమావేశము : నాల్గవ రోజు )
సోమవారము, సెప్టెంబర్ **17, 2001**
సభ ఉ. **8** గం.**30** ని. లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్న

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. ప్రకటన

   శ్రీ బి. సారయ్య అరెస్టు మరియు విడుదల గురించి
6. సభా సమక్షంలో ఉంచిన పత్రము
7. ప్రభుత్వ బిల్లులు

   1. 2001, హైదరాబాదు నగర పాలక సంస్థల (రెండవ సవరణ) బిల్లు
   2. 2001, ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనాల (మూడవ సవరణ) బిల్లు

   (ప్రవేశ పెట్టబడినవి)
8. జీరో అవర్
9. అర్జీల సమర్పణ
10. 304 వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

    1. రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలు గురించి
    2. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన హింసను గురించి

------

## సభాకార్యక్రమము

శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి(బాల్కొండ) : మేడమ్ ఏలేరు స్కాంకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడ ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఇది చాల అన్యాయం ..

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : చట్ట సభలన్నా ఈ ప్రభుత్వానికి గౌరవం లేదు అంటే చాల దురదృష్టకరం .

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి (తాడిపత్రి) : మేడమ్, మైక్ ఇవ్వండి. రెండు మాటలు చెపుతాను . మేము ఎందుకు నిలబడ్డామో తెలుసుకోవలసిన బాధ్యత మీ మీద ఉంది.

శ్రీ నోముల నరసింహయ్య (నక్రేకల్) : అమ్మా, మాది కూడ ఉంది.

MADAM SPEAKER: First Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhar Reddy, S.Sri P. Shanker Rao, J.C. Diwaker Reddy, Dr. M.V. Mysura Reddy, Dr. G. Chinna Reddy, Dr. P. Jagan Mohan Rao, S.Sri K.R. Suresh Reddy, N. Rahuveera Reddy, Jakhampudi Ram Mohan Rao, T. Jeevan Reddy, N. Varada Rajula Reddy, Anam Ramanarayana Reddy, P. Venugopal Reddy, N. Kiran Kumar Reddy, P. Sambasiva Raju, D. Nagender, A Vittal Reddy, Ponnala Lakshmaiah, P. Kista Reddy, Younis Sultan, A. Indrakaran Reddy and Smt. Sunitha Lakshma Reddy regarding continuation of Justice Soma Sekhara Commission on 'Yeleru Scam'; in view of recent Supreme Court Judgment, has been disallowed. You please come in another form, I will definitely allow you.

Second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and Sri Sunnam Rajaiah regarding recent attrocities on Scheduled Castes and Scheduled Tribes in the State, has been disallowed. You please come in another form, I will allow you.

డా. ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) : పేర్లు అయినా చదవండి. పేర్లు చదవే సాంప్రదాయం ఉంది.

మేడమ్ స్పీకర్ : అండ్ అదర్స్ అని చదివే సాంప్రదాయం కూడ ఉంది.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : కన్వెన్షన్ ప్రకారం పేర్లన్నీ చదవాలి.

SRI K.R. SURESH REDDY: As per the procedure, the names should be read out.

DR. M.V. MYSURA REDDY: I am on a Point of Order under Rule 67. Para 3 of Rule 67. Provided further that where the Speaker has refused his consent under Rule 63 or is of opinion that the motion proposed to be discussed is not in order he may, if he thinks it necessary. This is irrelevant. If we see the para 1 of Rule 67; provided that Speaker may, if necessary, hear the member concerned before refusing his consent under Rule 63 or holding the motion as not being in order.

MADAM SPEAKER: If you can come in another from, I will allow you.

డా. ఎం .వి .మైసూరారెడ్డి : మీరు రీజనబుల్ కాదంటే, రీజన్స్ చెప్పండి. డిజఅలౌ చేసినపుడు ఎందుకు డిజఅలౌ చేస్తున్నారో మీరు రీజన్స్‌చెప్పాలి కదా !

మేడమ్ స్పీకర్ : ఎందుకంటే, మనకు ఎజెండాలో వేరే ఐటెమ్స్ కూడ ఉన్నాయి.

DR. M.V. MYSURA REDDY: As per rule 63, ఎజెండాలో ఎప్పుడూ అదర్ ఐటెమ్స్ ఉంటాయి. నేను అడుగుతునేది అడ్జర్న్‌మెంట్ మోషన్ మీరు ఎందుకు డిజఅలౌ చేశారో రీజన్స్ చెప్పండి. No, Madam, I am not yielding. You have to explain us the reasons for disallowing our Adjournment Motion.

మేడమ్ స్పీకర్ : నేను చెప్పాను కదా డిజఅలౌ చేశానని. If you come in another form, definitely, I will allow you.

DR. M.V. MYSURA REDDY: Why? ఎందుకు రిజక్టు చేశారో మాకు కారణాలు తెలపండి. వేరే ఫార్మ్‌లో రమ్మనమని చెప్పడం అది మీ డిస్‌క్రిషన్. కాని అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఎందుకు డిజఅలౌ చేశారో చెప్పండి.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా ........

శ్రీ డి. నాగేందర్ : సార్ మేము మిమ్మల్ని రీజన్స్ చెప్పమని అడగలేదు.

మేడమ్ స్పీకర్ : నాగేందర్‌గారు కూర్చోండి. He is not giving any clarification.

శ్రీ డి. నాగేందర్ : వారు ఎందుకు క్లారిఫికేషన్ ఇవ్వాలి మేడమ్ ?

MADAM SPEAKER: Please resume your seat.

శ్రీ వై. రామకృష్ణుడు : నేను నాగేందర్‌గారికి మాత్రమే చెప్పడం లేదు. మొత్తం హౌజ్ అంతటికి ఇన్‌ఫర్మేషన్ చెపుతున్నాను. ఎంచేతనంటే, గౌ.సభ్యులు కోట్ చేసిన ఈ ప్రొవైజ్‌లోనే మనం చూసినట్లయితే 'if he thinks it necessary' అని చాల క్లియర్‌గా ఉంది. అంతేకాకుండా మన సాంప్రదాయం ప్రకారం ఇంతకు ముందు ఎప్పుడూ ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ చదివే సాంప్రదాయం లేదు. కాకపోతే, గత సెషన్‌లో చదివే సాంప్రదాయం పెట్టుకున్నాం. పేర్లు కూడ ఎక్కువుగా ఉంటున్నాయి కాబట్టి టైమ్ సేవ్ చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే చదవడం లేదు .

MADAM SPEAKER: That of course, I know. అంచేత మీ డిస్‌క్రిషన్‌ను క్వశ్చన్ చేసే అధికారం ఎవరికీ లేదు. ప్రొవైజో చాల క్లియర్‌గా ఉంది. 'if he thinks it necessary' అంచేత అనవసరంగా ఈ హౌజ్ యొక్క సమయం ఎక్కువుగా వృథా కాకుండా రెగ్యులర్ ఎజెండాను చేపడితే బాగుంటుంది.

డా.ఎం.వి.మైసూరారెడ్డి: వారు కూడ అదే రూల్ చెప్పారు.

మేడమ్ స్పీకర్ : మైసూరారెడ్డిగారు దయచేసి కూర్చోం డి. You are a senior Member. If you come in another form, I will definitely allow you to discuss on this issue. It is the discretion of the Chair.

డా.ఎం.వి. మైసూరారెడ్డి : మీ డిస్‌క్రిషన్‌ను కాదనడం లేదు మేడమ్. నా సబ్మిషన్ ఏమిటంటే, మనకు సెషన్స్ రోజులు చాల తక్కువుగా ఉన్నాయి. మాకు వస్తే ఒకొక 304 మాత్రమే వస్తుంది.

మేడమ్ స్పీకర్ : లేదు రెండు వస్తాయి.

డా. ఎం. వి. మైసూరారెడ్డి : మీరు క్యాటగారికల్‌గా అస్యూరెన్స్ ఇవ్వండి ఎందుకంటే మేడమ్, ఏలేరు స్కాంలో అనేక మంది ఉన్నతాధికారులు, ఉన్నత వ్యక్తులు ఇన్‌వాల్వ్ అయి ఉన్నారు.......నేను సబ్జెక్టులోకి పోవడం లేదు మేడమ్ . ప్రభుత్వ ధనం ఇందులో దుర్వినియోగం అయింది. ప్రజా ధనం దుర్వినియోగం అయింది . కాబట్టి మీ డిస్‌క్రిషన్ పవర్ ఉపయోగించి ఈ సెషన్‌లోనే ఇది డిస్కషన్‌కు వచ్చేటట్లు హామీ ఇవ్వండి.

MADAM SPEAKER: You will definitely get three 304s in this session. ఇవ్వాళ ఒకటి వస్తే, ఇంకా రెండు వస్తాయి. మీరు ఇవ్వండి నేను తప్పకుండా అలో చేస్తాను.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి : మా కోటా ఏమైంది?

మేడమ్ స్పీకర్ : మీ కోటా ఏమిటండీ? . Is he different from you?

. SRI K.R. SURESH REDDY: He is requesting for fourth 304.

MADAM SPEAKER: Now, let us go to Question Hour.

శ్రీ నోముల నరసింహయ్య : మా అడ్జర్న్‌మెంట్ మోషన్ మేడమ్ . కనీసం చదవనన్నా చదవరా?

మేడమ్ స్పీకర్ : నేను చదవానండి. చదవలేదని మీరెట్లా చెపుతారండీ? . I have already read your Adjournment Motion.

శ్రీ నోముల నరసింహయ్య : మేడమ్ నల్గొండ జిల్లాలో దళితులపై జరిగిన దాడుల తీరు చూస్తే ఎంత దుర్మార్గంగా ఉన్నాయో చూడండి.......

MADAM SPEAKER: No, I will not allow.

శ్రీ నోముల నరసింహయ్య : అవమానాలు భరించలేక దళిత మహిళలు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు.

MADAM SPEAKER: If you come in another form, definitely I will allow you to discuss.

శ్రీ నోముల నరసింహయ్య : ఆంధ్రప్రదేశ్‌లో రెండు కోట్ల మంది దళిత స్త్రీల మానాభిమానాలకు సంబంధించి ఇక్కడ డిస్కస్ చేస్తే తప్పేమిటి?

MADAM SPEAKER: You please come in another form. Please resume your seat.

శ్రీ నోముల నరసింహయ్య : జస్టిస్ పున్నయ్య కమీషన్ రిపోర్టు ఇస్తే, దానిని ప్రభుత్వం ఇంతవరకు బయటపెట్టలేదు. కాబట్టి దయచేసి మీరు చర్చకు అలో చేస్తే మంచిగా ఉంటుంది.

మేడమ్ స్పీకర్ : మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి. నౌ క్వశ్చన్ నంబర్ 2479.

ఉ.8.40

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## బొద్దవార నుండి అరకులోయ వరకు గల ఘాట్ రోడ్డును వెడల్పు చేయుట

ప్రశ్న నెం. 21 (2479)

శ్రీమతి హైమావతిదేవి శోభ (శృంగవరపుకోట ) , సర్వశ్రీ జి.నగేష్ (భోథ్) , రాథోడ్ రమేష్ (ఖానాపూర్) , ఎన్.గోపాలరావు (కొత్తూరు) , వంకా శ్రీనివాసరావు (పోలవరం) గౌ.రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ)విశాఖపట్నం జిల్లాలోని బొద్దవర నుండి అరకులోయ వరకు గల 40 కి.మీ. పొడవు గల ఘాట్‌రోడ్డును వెడల్పు చేయడానికి ఏదేని ప్రతిపాదన ఉందా?
(ఆ) అయితే, సదరు రోడ్డును వెడల్పు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?
(ఇ)లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె.విజయరామారావు ):**

(అ)అవునండీ
(ఆ)కేంద్ర రోడ్డు నిధి క్రింద సదరు రోడ్డుకు సంబంధించి 34 కి.మి. ఘాట్‌రోడ్డు భాగానికి అనగా, 71/0 కి.మి. నుండి 105/0 కి.మి. వరకు సాంకేతిక మంజూరునివ్వడమయింది. టెండర్లను పిలువడమయింది. అందిన టెండర్లు పరిశీలనలో ఉన్నాయి.
(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి హైమావతిదేవి శోభ: అధ్యక్షా, ఈ రోడ్డు చాల ప్రాముఖ్యమైన రోడ్డు. ఇది ఒరిస్సాకు కూడ వెళ్లే రోడ్డు . అదే విధంగా అరకు, అనంతగిరి మొదలైన టూరిజం సెంటర్లకు కూడ ఇది చాల ముఖ్యమైన రోడ్డు . సుమారు సంవత్సరం క్రితం ఈ రోడ్డు శాంక్షన్ అయింది. విశాఖపట్టణం నుండి అరకు వెళ్లే రోడ్డులో 71వ కి.మీ . నుండి 119వ కి.మీ . వరకు అంటే 48 కిలో మీటర్ల వరకు రోడ్డు వేయడానికి గాను 14 కోట్ల రూ.ల 80 లక్షలు శాంక్షన్ అయి ఉంది. అయితే ఇప్పుడు మంత్రిగారు 34 కి.మీ. లు మాత్రమే అని చెపుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి గాను ఎన్ని నిధులు శాంక్షన్ అయ్యాయి? సెంట్రల్ రోడ్ ఫండ్ నుండి నిధులేమైనా తీసుకొని వచ్చారా? అదే విధంగా కొత్తవలస నుండి ఎస్.కోట వరకు అంటే సుమారు 71 కి.మీ. వరకు రోడ్డు చాల అధ్వానంగా ఉంది. ఈ రోడ్డు మరమ్మతుల గురించి ఏమైన ప్రపోజల్స్ పంపించారా? అదే విధంగా ఈ రోడ్డును ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? పూర్తి చేయడానికి ఎంత టైమ్ పడుతుందో తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు : వారు అరకు రోడ్డు గురించి అడిగారు. దానికి సంబంధించిన సమాధానం మాత్రమే చెప్పాను. అయితే విశాఖపట్టణం నుండి అరకు వరకు ఉన్న రోడ్డు 112 కి.మీ. లు ఉంది. ఇందులో బొడ్డవరం 59.4 కి.మీ వద్ద ఉంది. ఈ ఘాట్ రోడ్డు బొడ్డవరం తరువాత 71 కి.మీ. నుండి మొదలవుతుంది. అది 105 కి.మీ వరకు వెళ్లుతుంది. మొత్తం ఘాట్‌రోడ్డు పోర్షన్ 34 కి.మీ. మాత్రమే ఉంది. ఈ 34 కి.మీ. ల రోడ్డు కొరకు 870 లక్షల రూ.లు మంజూరు చేయడమయింది. ఆ తరువాత ప్లేయిన్ రోడ్డు 14 కి.మీ. అంటే 105 నుండి 119 కి.మీ. వరకు 550 లక్షల రూ.లు మంజూరు చేయడమయింది. మొదటిసారి, అర్హత ప్రాతిపదిక మీద వాటిని తిరస్కరించడం జరిగింది. మళ్లీ పిలవడం జరిగింది. 27-9-2001 నాటికి టెండర్సు రిసీవ్ చేసుకొని తదుపరి మిగిలిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇదీ కాక,

విశాఖ దగ్గర నుండి 22 కి.మీ. నుండి 38 కి.మీ.. వరకు అంటే 16 కి.మీ.లకు 400 లక్షల రూ.లు , 38/4 కి.మీ నుండి 59/4 కి.మీ. వరకు 455 లక్షల రూ.లు, 54/4 కి.మీ నుండి 71 కి.మీ. వరకు 660 లక్షల రూ.ల తో ఎస్టిమేట్స్ సిద్ధంగా ఉన్నాయి. ఇవన్నీ కూడ కొంత స్టేట్ హైవే ప్రాజెక్టు క్రింద, కొంత సి.ఆర్.ఎఫ్ . క్రింద ఉన్నాయి. సి.ఆర్.ఎఫ్. క్రింద 13 కోట్ల 50 లక్షల రూ.లు, స్టేట్ హైవే ప్రాజెక్టు క్రింద 11కోట్ల రూ.లు మొత్తం కలుపుకుంటే 24 కోట్ల 50 లక్షల రూ.లతో విశాఖ నుండి అరకు వ్యాలీ దాకా 7 మీటర్ల వెడల్పుతో రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుంది. ఎప్పుడో బ్రిటిష్ కాలం లో వేసిన రోడ్డు అది. అయితే ఘాట్ సెక్షన్ 34 కి.మీ. మాత్రమే ఉంది. అక్కడ 5.5 మీటర్ల వెడల్పు మాత్రమే ఉంటుంది. అంతకంటె అక్కడ వెడల్పు చేయడానికి వీలు కాదు. ఈ రోడ్డు పని త్వరలోనే పూర్తవుతుందని తమరి ద్వారా గౌ.సభ్యురాలకు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. నగేష్ : అధ్యక్షా, అరకు ఘాట్ రోడ్డును వెడల్పు చేసే దానికి గాను దాదాపు 24 కోట్ల రూ.లు మంజూరు చేసి పనులను చేపట్టనందుకు, అదే విధంగా అనుకున్న టైమ్ లోపల పనులు పూర్తి చేసేందుకు గాను చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఆ ప్రాంతం టూరిస్ట్ ఇంపార్టెంట్ ప్లేస్ కాబట్టి వెంటనే టెండర్ల పరిశీలన పూర్తి చేసి, పనులు పూర్తి చేయవలసిందిగా తమరి ద్వారా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

## హెచ్.ఎం .డబ్ల్యు.ఎస్. – ఎస్.బి.లో ఖాళీగా వున్న మేనేజర్ (ఇంజనీరింగ్) పదవులను భర్తీ చేయుట

ప్రశ్న నెం . 22 (2792)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) -- గౌ. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) గత ఒక సంవత్సర కాలం నుండి హైదరాబాద్ మహానగర్ నీటి సరఫరా మురుగుపారుదల మండలిలో 80 మేనేజర్ (ఇంజనీరింగ్) పదవులు ఖాళీగా ఉన్న మాట వాస్తవమేనా?
(ఆ) ఈ పదవులను భర్తీ చేయకపోవడం మూలంగా, నీటి సరఫరా, మురుగు పారుదల నిర్వహణ, రెవిన్యూ వసూళ్లకు ఆటంకాలు ఏర్పడటం, అంతేకాకుండా దీని వల్ల రాబోయే 5వ దశ సింగూరు ప్రాజెక్టును పూర్తి చేయడంలో అవరోధాలు ఏర్పడుతాయనే మాట కూడ వాస్తవమేనా?
(ఇ) అయితే, ఈ 80 పదవులను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఏవైన చర్యలను చేపట్టడం జరిగిందా?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎస్.ఎం .డి. ఫరూక్ ):**
(అ) అవునండీ
(ఆ)లేదండీ
(ఇ) ఓ., ఎం . డివిజనుల మేనేజర్,(ఇంజనీరింగ్) పదవికి అదనపు ఛార్జీ ఇచ్చే ఏర్పాట్లను చేయడమవుతున్నది. సింగూరు ప్రాజెక్టు, ప్రస్తుతం వున్న విధానం నుండి అదనపు నీటిని తీసుకోవడానికి మంజూరు చేసిన పనుల కోసం అవసరమయిన సిబ్బందిని ఏర్పాటు చేయడమయింది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, వాటర్ వర్క్స్ బోర్డులో గత సంవత్సరానికి సంబంధించి ఏడెనిమిది నెలల వరకు బిల్స్ ఇవ్వలేదు. టెక్నికల్ ఫాల్ట్ అని మీరు చెపుతున్నారు. తరువాత స్టాఫ్ తక్కువగా ఉందని చెప్పారు. ఈ రోజు ఎవరైన పోయి బిల్స్ అడిగితే ఇచ్చే వాళ్లు లేరు. కొన్ని చోట్ల పెద్ద పెద్ద పైపులకు దొంగతనంగా రంధ్రాలు చేసి కనెక్షన్స్ తీసుకొంటున్నా, దానిని

అరికట్టే సిబ్బంది లేరు. ఎందుకంటే అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. దాంతో కొంత మందికి అడిషనల్ ఛార్జెస్ ఇస్తున్నారు. దాని వల్ల వాళ్లు కేవలం ఈ ఫైల్‌ను ఒక దగ్గరి నుండి మరొక దగ్గరకు పోస్ట్‌మ్యాన్ పనిలాగా పంపిస్తున్నారే తప్ప అసలు పని చేయడం లేదు. కాబట్టి ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ఇంటర్నల్‌గా కొంత మంది ఎలిజిబిలిటీ ఉన్న వాళ్లు ఉన్నారు. వాళ్లను ప్రమోట్ చేయమని కోర్టు ఉత్తర్వులున్నాయి. అది మీ దృష్టికి వచ్చిందా? వస్తే, దానిని ఎప్పటిలోగా అమలు చేస్తారు? ఆ పోస్టులను ఫిల్ అప్ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకొంటారు? అడిషనల్ ఛార్జెస్ ఇవ్వడం కరెక్టు కాదు . మొత్తం 80 పోస్టులు అక్కర్లేదనుకొంటే, వాటిని మొత్తానికే క్యాన్సిల్ చేయవచ్చు కదా!

శ్రీ ఎన్. ఎం.డి. ఫరూక్ : మేడమ్ స్పీకర్, రిక్రూట్‌మెంట్‌పై బ్యాన్ ఉంది. అందువల్ల కొత్తగా ఎవరినీ తీసుకోవడం లేదు. వాస్తవానికి శాంక్షన్డ్ పోస్టులు 300 వరకు ఉన్నాయి. 140 మంది మ్యాన్యువల్‌గా పనిచేసే వాళ్లున్నారు. ప్రాజెక్టు వింగ్‌లో 56 మంది పనిచేస్తున్నారు. కాబట్టి అక్కడి పనులకు ఇబ్బంది లేదు. అదే విధంగా వాటర్ సప్లయ్‌కు కూడ ఎక్కడా ఇబ్బంది లేదు. సింగూరు మూడు, నాలుగు దశల పనుల నిమిత్తం అప్పట్లో ఈ అదనపు పోస్టులను శాంక్షన్ చేసి తీసుకోవడం జరిగింది. అయితే భవిష్యత్‌లో కృష్ణా వాటర్‌ను తీసుకొని వచ్చే ప్రాజెక్టు పనులు మొదలుపెడితే మిగతా వాళ్లను రిక్రూట్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : నేను అడిగిన దానికి సమాధానం రాలేదు. ఉన్నటువంటి పోస్టుల్లో ఎన్ని ఖాళీగా ఉన్నాయి? ఇంటర్నల్‌గా ఎలిజిబిలిటీ ఉన్న వాళ్లలో 15,20 మందికి మాత్రమే ఇచ్చారు. మిగిలిన వాళ్లకు ఇవ్వలేదు. మిగిలిన వాళ్లు ఇంకా 10,12 మంది మాత్రమే ఉన్నారు. వారికి కూడ మీరు ప్రమోషన్ ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి? తరువా త పనులకు ఆటంకం కల్గడం లేదన్నారు. ఈ రోజున బిల్స్ చాల లేటుగా ఇస్తున్నారు. బిల్స్ ఇవ్వండి డబ్బు కడతామన్నా, బిల్స్ ఇవ్వడం లేదు. బిల్స్ సక్రమంగా ఇచ్చే సిస్టమ్ లేదు. అనేక మంది పెద్ద పెద్ద పైపులైన్ల నుండి దొంగతనంగా కనెక్షన్స్ తీసుకుని లారీల కొద్ది నీళ్లు అమ్ముకుంటున్నారు. మీరు మీ స్టాఫ్ లేక దానిని కంట్రోలు చేయలేకపోతున్నారు.
ఉ. 8.50

అన్నీ సవ్యంగా నడుస్తున్నాయని అంటున్నాయంటే ఎట్లా? డైరెక్టుగా అక్కడకు వెడదాం రండి అన్ని ప్లేసెస్‌కు. వన్ మీటర్, 2 మీటర్ డయా మీటర్ ఉన్న పైపులకు రంధ్రాలు చేసి నీళ్లు దొంగిలిస్తున్నారు. మీరు గప్‌చిప్‌గా చూస్తున్నారు. నేను స్పెసిఫిక్‌గా క్వశ్చన్ అడిగాను. దానికి జవాబు రాలేదు.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, వన్ క్లారిఫికేషన్. మంత్రి గారు మాట్లాడుతూ 3,4 పైప్పు పూర్తి అయ్యాక 5వ పైపు వేస్తే దానిలో రిక్రూట్‌మెంట్ చేస్తామంటున్నారు. గత సమావేశంలో ముఖ్యమంత్రి గారు 5వ పైపు వేసే ప్రసక్తి లేదని, వేస్తే నిజామాబాదు రైతాంగానికి ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. ఇప్పుడు మంత్రి గారు 5వ పైపు వేస్తామని చెబుతున్నారు. 5వ పైపు వేస్తున్నారా లేదా స్పష్టంగా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్:- అధ్యక్షా, కృష్ణారివర్ కన్సర్వేషను చేపడితే తీసుకుంటామని చెప్పాను గానీ 5వ పైప్ లైను వేస్తామని చెప్పలేదు. ఇంద్రసేనారెడ్డి గారు చెప్పినట్లు బిల్లు డిలే ఎక్కడా జరగడం లేదు. ఇంజనీరింగ్ విభాగంలో ప్రమోషన్సు గురించి అడిగేరు. పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు, ఇంజనీరింగ్ డిపార్టుమెంటు ఇద్దరూ కూడా కోర్టులకు పోవడం జరిగింది. కోర్టు ఆదేశాలు స్పష్టంగా మాకు రాలేదు. రిక్రూట్‌మెంటు లేకపోవడం వల్ల ...

SRI N. INDRASENA REDDY: I will give a privilege motion. He is misleading the House. కోర్టు ఆర్డరు రాలేదంటున్నారు. సగం మందికిచ్చారు, సగం మందికి ఇవ్వలేదు. If you want, I am ready to show to the House.

శ్రీ ఎన్.ఎండి.ఫరూఖ్ :- నేను క్లియర్‌గా చెప్పాను. రిక్రూట్‌మెంటు లేదు. 10 పోస్టులకు గాను 8 డైరెక్టు రిక్రూట్‌మెంటు ఉంది. రెండు పోస్టులకు పర్మిషన్సు ఇవ్వడం జరిగింది. 14 మందికి ప్రమోషన్సు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ప్రమోషన్సు ఇచ్చారా లేదా?

మేడమ్ స్పీకర్ :- ఇంద్రసేనారెడ్డి గారూ, వారు ఆన్సర్ చెప్పారు. What more you want?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- పైప్‌లైను గురించి నేనడగలేదు. Did I ask for pipeline?

శ్రీ ఎన్.ఎండి. ఫరూఖ్ :- కోర్టు ఆర్డరు ఎగ్జామిన్ చేసి, ఎవరైతే ఎలిజిబుల్ వున్నారో వారికి తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది.

MADAM SPEAKER: Question No. 23 (2305) is postponed at the request of the Member.

## ఇంద్రకీలాద్రి సొరంగం గుండా ఎన్. హెచ్ 5కు గల లింకు రోడ్డును వెడల్పు చేయుట

ప్ర. నెం. 24. (2787-ఎఫ్)

SARVASRI JALEEL KHAN (Vijayawada - West) , M. BUDDHA PRASAD (Avanigadda) , J.C.DIWAKAR REDDY, P.VENUGOPAL REDDY (Rajadurg) , K,R,SURESH REDDY AND A.VITTAL REDDY (Ramayampet) . -- Will the Minister for Roads & Buildings be pleased to state

a) Whether there are any proposals to widen the link road on National Highway No.9 to National Highway No.5 through Indrakeeladri tunnel in Krishna District keeping in ivew of the intensity of the traffic.

b) Whether it is also a fact that the existing B.T. road is in worst condition; and

c) If so, when the works will be taken up and completed?

SRI K.VIJAYARAMA RAO :

a) No, Madam
b) No, Madam
c) Does not arise.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు జవాబులో '' నో మేడమ్ '' అన్నారు. విజయవాడ పట్నం ఊహించనంత వేగంగా అభివృద్ధి చెందుతూ వుంది. వెహిక్యులర్ ట్రాఫిక్ కూడా విపరీతంగా పెరిగిపోతోంది. ప్రధానమంత్రి గారు కూడ ముఖ్యమైన జాతీయ రహదారులన్నీ 4 లేన్స్‌గా చేయాలని ప్రతిపాదనతో చేస్తున్నారు. మరి మంత్రి గారు '' నో మేడమ్ '' అంటే అర్థం ఏమిటి? నిజానికి రద్దీ పెరిగింది. దానికి అనుగుణంగా ప్రభుత్వం కూడా తన పాలసీగా 4 లేన్ చేయాల్సిన అవసరం ఉంది. ఎప్పుడు చేస్తారు? ఎంతకాలం అవుతుంది? ఖర్చు పెట్టాల్సిన డబ్బు ఎంత?

శ్రీ కె. విజయరామారావు :- అధ్యక్షా, ఈ ఎన్‌హెచ్ 9 హైదరాబాదు విజయవాడ రోడ్డుకు ఒక డైవర్షన్ లింకు రోడ్డు లాగా ఎన్‌హెచ్ 9కి పోయేటట్లుగా ఉపయోగపడుతుందని చాలా కాలం క్రితం డాక్టర్ కె.ఎల్.రావు గారు ఉన్నపుడు ఈ రోడ్డు ఎస్టాబ్లిష్ చేశారు. ఇంద్రకీలాద్రి పర్వతంలో సొరంగం చేసి 7 మీటర్సు విడ్త్‌తో ఆ సొరంగం ద్వారా రోడ్డు వేయడం, ఆ తర్వాత విజయవాడ యార్డు గురించి కూడా సభ్యులకు బాగా పరిచయం ఉండే ఉంటుంది. చాలా లేన్సు ఉన్నాయి. అవి కూడా 3 ఆర్‌ఓబిలు కట్టడం జరిగింది. కట్టేక ఆ ఆర్‌ఓబి లను లింకు చేయడానికి పెద్ద పెద్ద కట్టలతో వేసి, ఈ లింకు రోడ్డు నిర్మాణం పూర్తి చేసి చాలా రోజులైంది. ఆ తర్వాత కొంత మునిసిపల్ రోడ్డు ఉంది. తర్వాత మళ్లీ విజయవాడ నుంచి నూజివీడుకు నున్న మీదుగా వెళ్లి అక్కడ కలుస్తుంది. అక్కడ నుంచి ఆర్ అండ్ బి రోడ్డు ఉంది. ఈ రోడ్డు 2 లేన్ రోడ్డుగా ఉందిపుడు. గౌరవ సభ్యులు చెప్పేది, దీన్ని 4 లేన్ చేయమంటున్నారు. దీనిని 7 మీటర్సు వెడల్పు చేయడానికి కొన్ని సమస్యలున్నాయి. అందులో మొదటి సమస్య ఈ కట్టల పక్కనే ఎన్‌క్రోచ్‌మెంట్సు వచ్చాయి. వాటిని తొలగిస్తే 7 మీటర్సు చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ ప్రయత్నంలో మునిసిపల్ కార్పొరేషను వారితో కలిసి కొంత వర్కు జరుగుతూ వుంది. అది సఫలం అయితే 7 మీటర్సు తప్పకుండా చేయడానికి సాధ్యమవుతుంది. అదే విధంగా మునిసిపల్ రోడ్సు కూడా ఆల్‌రెడీ 7మీటర్సు ఉన్నాయి. నున్న వరకూ రోడ్డు 7 మీటర్సు చేశారు. ఒక పథకం ప్రకారం దీనిని మాస్టర్ ప్లానులో చేపట్టడం జరుగుతుంది. కాబట్టి we are well aware of this problem. It releases congestion in the city of Vijayawada. We are at it. ఈలోగా సర్ఫేస్ ఇంప్రూవ్‌మెంట్ చేయడానికి రూ.20 లక్షలు శాంక్షను చేశాము. అది 4-5 నెలల్లో వర్కు టేకప్ చేయడం జరుగుతుంది.

శ్రీ పి. వేణుగోపాలరెడ్డి :- అధ్యక్షా, 'బి' ప్రశ్న గత సమావేశంలో కూడా అడగటం జరిగింది. బిటి రోడ్సు 3-4 సంవత్సరాల కొకసారి సరి చేయాల్సిన పద్ధతి వుంది. కాని 10-12 సంవత్సరా లైనా ఆ బిటి రోడ్సును పట్టించుకునే పరిస్థితి లేదు. అటువంటి వాటిని ఇమీడియెట్‌గా చేయాలని కోరుతున్నాను. గౌ.ముఖ్యమంత్రి గారు నా నియోజకవర్గానికి వచ్చినపుడు దీనిపైన మెమోరాండం ఇవ్వడం జరిగింది. తప్పకుండా పరిశీలించి రోడ్సును టేకప్ చేస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. దయచేసి వెంటనే నా నియోజకవర్గంలో వీటిని టేకప్ చేయాలని కోరుతున్నాను.

SRI K.R.SURESH REDDY: Is it a fact that the World Bank has given a Report stating that the highways in our State are one of the most dangerous? రెండవది ఈ జాతీయ రహదారులపై ప్రతి సంవత్సరం వాహనాల సంఖ్య ఎంత పర్సంటేజిలో పెరుగుతోంది? సర్వే చేశారా? పెరుగుతున్న రవాణా అవసరాలకు, ట్రాఫిక్‌కు ప్రత్యేకంగా రెండు రహదార్ల మధ్య బైపాస్ రోడ్సు ఉన్నచోట్ల వాటిని స్ట్రెంగ్దెన్ చేయడం వల్ల కంజెషన్ రహదార్లపై తగ్గిపోయే అవకాశాలు ఉంటాయి. ఎన్‌హెచ్ 9, ఎన్‌హెచ్ 5 ఉన్నాయి. అలాగే ఎన్‌హెచ్ 7, 16 తెలంగాణా ప్రాంతంలో one of the most busiest roads, అక్కడ కూడా ఒక బైపాస్ రోడ్డు అవసరం ఉంది. దానిని డెవలప్ చేసే ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయా?

ఉ 9 .00

నేషనల్ హైవేస్ గురించి గౌరవసభ్యులు సురేష్‌రెడ్డిగారు కొంత సమాచారం అందించారు . ఇది వేరే ప్రశ్న వేస్తే తప్పకుండా జవాబు చెబుతాను .

మేడమ్ స్పీకర్ : ఈ ప్రశ్నకు సంబంధించి మీదగ్గర ఉన్న సమాచారం చెప్పండి .

శ్రీ కె విజయ రామారావు : ఇది విజయవాడకు సంబంధించిన ప్రశ్న But I have all the information. I am not in receipt of any such report from the World Bank. On the contrary, they are all in praise for the manner in which this project is being carried out in Andhra Pradesh when compared to all other states where they have similar projects. But I do not want to go into the details. I will be very happy to furnish the details.

SRI K.R.SURESH REDDY: You want to talk about the praising aspects. But what about the other aspects?

శ్రీ కె విజయ రామారావు : అధ్యక్షా, ఇంద్రకీలాద్రి నుండి డైవర్షన్ రోడ్ వెడల్పు చేయాలనే ప్రశ్న . దానికి ఇందులో ఉండే ఇబ్బందుల గురించి , తీసుకునే చర్యల గురించి చెప్పాను . ఇదే పనిమీద ఉన్నాము, దీనిని ఇంప్రూవ్ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని చెప్పాను . గౌరవసభ్యులు వరల్డ్‌బ్యాంకు రిపోర్టు గురించి అడిగారు . దానికి కూడా జవాబు చెప్పాను . వరల్డ్ బ్యాంకు కాకుండా మిగతా నేషనల్ హైవేస్ సేఫ్టీ నామ్స్ గురించి అడిగారు . సర్వే చేశాము . ఆ డిటేయిల్స్‌ను బట్టి రోడ్ల వెడల్పు చేయడం జరుగుతుంది . ఇదంతా నిర్దిష్టమైన కార్యక్రమం ప్రకారం, ప్రణాళిక ప్రకారం చేయడం జరుగుతుంది . ఆ వివరాలలోకి వెళితే మిగతా ఎన్నో ప్రశ్నలు ఉదయిస్తాయి . I do not mind giving a comprehensive answer if the Hon'ble Member comes up with another question seeking as to what are the parametres and also as to what are the statistics?

శ్రీ డి నాగేందర్ : మేడమ్ స్పీకర్, ప్రతిదానికి వేరే ఫాంలో రమ్మంటే ఎట్లాగండీ ?

డా పి శంకర రావు (షాద్‌నగర్) : ప్రతిదానికి ఇదొక సాకు నేర్చుకున్నారు .

## గిరిజన ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థినులపై అత్యాచారాలు

ప్రశ్న నెం . 25 (2334 )

సర్వశ్రీ ఎస్ వెంకటేశ్వర రావు (ఎల్లవరం) , కె వెంకట రావు (మల్లేశ్వరం) , ఎస్ చంద్రమోహన రెడ్డి (సర్వేపల్లి) , ఎన్ ఆంజనేయులు (ఎల్లారెడ్డి) , ఎన్ ప్రసన్నకుమార్ రెడ్డి (కొవ్వూరు) , రమేష్‌రాథోడ్, ఎన్ స్వామిదాసు (తిరువూరు) -- గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ . రాష్ట్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని విద్యార్థినులపై అత్యాచారాలు జరుగుతున్న విషయం వాస్తవమేనా ?

ఆ . అయినట్లయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలు ఏమిటి ?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రిణి (శ్రీమతి ఎం మణికుమారి)**

అ .	లేదండీ .

ఆ .	ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ శీతంసెట్టి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఎల్లవరం నియోజకవర్గం అమీనాబాద్ ఆశ్రమ పాఠశాలలో అత్యాచారం జరిగిందా అంటే లేదని అన్నారు . నా కాన్‌స్టిట్యుయెన్సీలోని ఆశ్రమ పాఠశాలలో, వేముల ఆశ్రమ పాఠశాలలో బయటివ్యక్తితో సంబంధం పెట్టుకుని ట్యాంబ్‌లెట్స్ మింగి ఒకమ్మాయి, పాడేరు కాన్‌స్టిట్యుయెన్సీ జాముగూడ ఆశ్రమ పాఠశాలలో ఒకమ్మాయి, సీతంపేట కాన్‌స్టిట్యుయెన్సీ హెడ్డుబంగి ఆశ్రమ పాఠశాలలో ఒకమ్మాయి, పూడిక వలస ఆశ్రమ పాఠశాలలో ఒకమ్మాయి, అత్యాచారానికి గురయ్యారు . అక్కడి ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం జరిగింది . లేదని సమాధానం చెబుతున్నారు . సస్పెండ్ చేశారు . అక్కడ సరైన భద్రత లేక విద్యార్థినులు ఇటువంటి పరిస్థితికి గురవుతున్నారు కాబట్టి రాబోయే రోజులలో ఇటువంటి సంఘటన జరగకుండా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటారు ? ఇటువంటి సంఘటనలు జరిగితే ఆ పాఠశాల ఉపాధ్యాయులను డిస్మిస్ చేస్తారా లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీమతి ఎం మణికుమారి : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినదానికి సమాధానం పాడేరు పరిధిలో జరిగిన సంఘటన స్కూల్‌లో ఉన్నప్పుడు జరిగింది కాదు . సెలవుల్లో వెళ్లినప్పుడు జరిగింది కాబట్టి పాఠశాలలో జరగలేదని చెప్పాము . సీతంపేటలో జరిగిన సంఘటన కూడా స్కూల్‌లో ఉన్నప్పుడు కాకుండా సెలవుల్లో ఉన్నప్పుడు జరిగింది . దానికి బాధ్యులు అక్కడ పనిచేస్తున్న టీచర్ అని తెలిసిన తరువాత ఆయనను సర్వీసు నుండి తీసివేయడమే కాక జుర్మానా, జైలుశిక్ష కూడా విధించడం జరిగింది . సంఘటన సెలవుల్లో జరిగింది కాబట్టి పూర్తి సమాచారం తెప్పించుకుని ఎంక్వయిరీ చేసి బాధ్యులయిన వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీమతి హైమవతీ దేవి శోభ : అధ్యక్షా, ఇటీవలి కాలంలో బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం . బయట జరిగినా, ఎక్కడ జరిగినా రెస్పాన్సిబిలిటీ హాస్టల్ వారికే ఉంటుంది . ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి . 10 రోజుల క్రితం నా కాన్‌స్టిట్యుయెన్సీలోని కొత్తబల్ల గూడ గరల్స్ హాస్టల్‌కు వెళ్లినపుడు అక్కడి అమ్మాయిలు ముఖ్యంగా సెక్యూరిటీ గురించి అడగడం జరిగింది . అటువంటి స్కూల్స్‌లో మహిళా టీచర్లను వేస్తే ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది . పాడేరు కాన్‌స్టిట్యుయెన్సీలోని అరుకులో కూడా ఈ మధ్య ఇటువంటి సంఘటన జరిగింది . మీద్వారా గౌరవ మంత్రివర్యులను అడిగేది మహిళా టీచర్లను వేయడానికి చర్యలు తీసుకుంటారా ? చాలావరకు హాస్టల్స్ కాంపోండ్ వాల్ కూడా లేకుండా వున్నాయి . కాబట్టి వెంటనే కాంపోండ్ వాల్స్ నిర్మించడానికి, సెక్యూరిటీ ఏర్పాటుచేయడానికి, మహిళా టీచర్లను నియమించడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : అధ్యక్షా, అభం, శుభం తెలియన ఆడపిల్లలను తల్లిదండ్రులు గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో , విద్య అభివృద్ధికి ఉపయోగపడుతుందనే అభిప్రాయంతో ఆమడ దూరంలో వున్నా పిల్లలను పాఠశాలలకు పంపితే ఇటువంటి పరిస్థితి జరగడం విచారకరం . గతంలో విశాఖపట్టణం జిల్లాలో కూడా జామిగూడ ఆశ్రమ పాఠశాలలోని హెడ్‌మాస్టరు పైన ఆయన ప్రైవేటు వాహనంలో తన బంధువులను , బయటి వ్యక్తులను తెస్తున్నారనే వచ్చిన ఆరోపణ నిజమా, కాదా తేల్చాలి . అదేవిధంగా 45 సంవత్సరాల లోపు వయస్సు ఉన్నవారిని ఆశ్రమపాఠశాలల్లో నియమించ కూడదని ప్రభుత్వం ఆదేశించినా దానికి భిన్నంగా 30, 40 సంవత్సరాల లోపు వారిని ఉపాధ్యాయులుగా వేయడం వలన ఇటువంటి అనర్థాలు జరుగుతున్నాయి . నా నియోజకవర్గం భద్రాచలం లోని చిరుతపల్లి ఆశ్రమ పాఠశాలలో వరుసగా 30,

40 సంవత్సరాల మధ్యవారిని హెడ్‌మాస్టరుగా వేయడం వలన రోజూ 5, 10 మంది పిల్లలు భద్రాచలం నా దగ్గరకు వచ్చి మాకు రక్షణ లేదు, మా హెడ్ మాస్టరు, వార్డెను చికాకు చేస్తున్నారని చెప్పినా పట్టించుకునే పరిస్థితి లేదు . అన్ని చోట్ల ఇదే పరిస్థితి ఉంది . ఇది ఉత్పన్నం కాకుండా ఉండాలంటే 40 సం . లోపు వారిని టీచర్లుగా అక్కడ వేయకూడదు . చిట్టడవుల్లో, చీకటి ప్రదేశంలో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో అనేకచోట్ల ప్రహరీ గోడలు నిర్మాణం కాలేదు . వీటికి ఏమయినా చేస్తారా లేదా ?

డా జి కుతూహలమ్మ (వెపంజరి) : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ పాఠశాల నడవని సమయంలో అత్యాచారం జరిగిందని చెబుతున్నారు . ఇది చాలా బాధాకరం . బాధ్యతా రహితంగా చెప్పే జవాబులాగా కనిపిస్తున్నది . మీద్వారా ప్రభుత్వాన్ని సూటిగా ఒక ప్రశ్న వేయాలని అనుకున్నాను . స్త్రీలపై జరిగే అత్యాచారాలకు సంబంధించి గతంలో కేంద్రస్థాయిలో కూడా చర్చ జరిగింది . ఇది జాతీయ సమస్యగా తీసుకుని మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుండి , మహిళలపై అత్యాచారాలు చేసేవారిని ఉరితీయవలసిందిగా రిజల్యూషన్ చేసి పంపితే బాగుంటుందని సూచన చేస్తున్నాను .

శ్రీమతి ఎం మణి కుమారి : అధ్యక్షా, గౌరవసభ్యులు హైమవతీ దేవిగారు, రాజయ్యగారు, కుతూహలమ్మగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇప్పటివరకు ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయుల సంఖ్య 538 మాత్రమే ఉంది . 5, 6 హాస్టల్స్ మినహా మిగతాచోట్ల మహిళా టీచర్లు వున్నారు .
ఉ.9.10

అంతే కాకుండా 45 సంవత్సరాలు దాటిన వారిని మాత్రమే ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా వేయడం జరుగుతోంది. అదే విధంగా ముందు జాగ్రత్త చర్యగా ఎటువంటి యాక్షన్ తీసుకుంటున్నారని గౌరవ సభ్యులు అడిగారు. హాస్టల్స్‌కు కాంపౌండ్ వాల్స్, లేవెటరీలు, బాత్ రూమ్‌లు లేకపోవడంవల్ల ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం రు.2.50 కోట్లు ఆ పర్పస్‌కు కేటాయించడం జరిగింది. అంతే కాకుండా ప్రతి హాస్టల్ పరిధిలో వున్న విద్యార్థులు సక్రమంగా విద్యను అభ్యసించే విధంగా అక్కడ పనిచేసే టీచర్లు, హెడ్ మాస్టర్, మ్యాట్రన్ అక్కడే వుండే విధంగా వసతి గృహాలను ఏర్పాటు చేసి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండేలా అన్ని చర్యలూ తీసుకోవడం జరిగింది, భవిష్యత్తులో కూడా తీసుకోవలసిన అన్ని చర్యలూ తీసుకోవడం కూడా జరుగుతుంది.

## ఉర్దూ ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ

ప్రశ్న నెం.26 (2302)

SARVASRI ASADUDDIN OWAISI (Charminar) , AKBARUDDIN OWAISI (Chandrayanagutta) , MUMTAZ AHMED KHAN (Yakutpura) AND SYED SAJJAD (Karwan) -- Will the Minister for SchoolEducation be pleased to state:

(a) Whether it is a fact that the Government has conducted the DSC Exam for appointment of urdu teachers in the year 1997.
(b) If so, the number of posts filled up and number of posts still vacant; and
(c) When the vacant posts will be filled up and policy adopted in filling the vacant posts?

MINISTER FOR SCHOOL EDUCATION (SRI KADIAM SRIHARI)

(a) Yes Sir.

(b) and (c) Sir, during DSC 1997, 1013 candidates were selected under S.G.T. category against notified vacancies of 687. 6 candidates were selected against the 7 notified vacancies of Language Pandits. 170 candidates were selected for the post of School Assistants against the notified vacancies of 179. 1 post of language pandit and 9 posts of School Assistants could not be filled up for want of the qualified candidates.

These unfilled vacancies were taken into consideration while notifying subsequent recruitment. Government have conducted teachers selections for filling up of vacancies through D.S.Cs in 1998 and 2000. The process of selection of teachers through D.S.C. 2001 is going on and will be completed soon.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I would like to know from the Hon'ble Minister for School Education as to whether it is a fact that Sri K.Subramanyam, I.A.S., the then Director of School Education had written a letter dated 17-10-1997 stating that the number of vacancies communicated are provisional and subject to variation, that D.S.C. may fill up the vacancies that are available as on the date of commencement of interviews. Basically, there were 531 Urdu teacher posts. Out of them, only 168 were advertised and 134 vacancies were filled. It was promised to fill up the remaining 229 vacancies after the issuance of the third list and also because of the ensuing Lok Sabha elections, the posts could not be filled up. But the Government did not take any action. As a result, those teachers approached the Administrative Tribunal. The Administrative Tribunal has given an order to the Government to fill up the remaining 229 posts within three months. When the Administrative Tribunal had given an order dated 26-11-1999 asking the Government to fill up the remaining 229 posts within three months, what is the Government doing? Are they sleeping over the issue? Now, they have approached the High Court. Where is the need for them to go to High Court?

Secondly, Mrs.Chaya Ratan, Secretary to Government vide Memo dated 27-3-2000 inviting the attention of the Commissioner of School Education to the reference cited informed that the orders of the Administrative Tribunal are very clear and the same should be complied with and it is felt that there is neither any ground nor any need for..........

MADAM SPEAKER: You ask the question.

SRI ASADUDDIN OWAISI: Why is it that when it comes to Telugu medium teachers, when they had gone to court, the Government has given them postings in 2001? Madam Speaker, there is every need for the same treatment to be extended in the case of Urdu medium teachers also.The DIET centres throughout the State are suffering because of lack of teachers. In Vikarabad, for the last 11 years, not even a single teacher has been posted. I would like the Hon'ble Minister to clarify on these points.

SRI KADIAM SRIHARI:There is no partiality as far as filling up of the posts of Urdu medium teachers are concerned. Rather, the Government is more liberal. We have de-reserved the SC, ST, BC reserved posts and we have filled those posts with Muslim minority boys. In D.S.C. 1997, only 687 posts were notified. But on the request of the the then Director of School Education, we have filled up 1013 posts. We have filled up more than the notified posts which were available up to the date of interview and only 7 posts were not filled up. Those boys went to the Administrative Tribunal. As per the judgement, the respondents should take cognisance of the vacancies as notified by the Head Masters of the various schools and official agencies into consideration and also the vacancies notified in the year March 1998 for issuing appointments to the candidates selected and waiting and also directed the respondents to issue appointment orders in order of merit against the vacancies. This is the judgment. వాళ్లు ఏమన్నారంటే, as notified by the Head Masters of various schools and official agencies అన్నారు. జనరల్‌గా వేకెన్సీలను హెడ్ మాస్టర్లు నోటిఫై చేయరు. డిపార్ట్‌మెంట్ యొక్క ఇంటర్‌ప్రిటేషన్‌లో కొంత పొరపాటు జరిగింది. ఎప్పుడైతే అడ్వొకేట్ జనరల్‌ను అడిగామో, వారు వేకెన్సీలన్నిటినీ డిపార్టుమెంట్ నోటిఫై చేయవలసిందే తప్ప హెడ్‌మాస్టర్లు నోటిఫై చేయడానికి వీలు లేదు కాబట్టి మీరు ఆ విధంగా ఫిలప్ చేయడానికి వీలు లేదు, అపీల్‌కు వెళ్లమని చెప్పారు. డి.ఎస్.సి.లలో మనం ఉర్దూ మీడియం టీచర్ పోస్టులను ఫిలప్ చేసాము.

గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియచేసేది ఏమిటంటే, 1996, 1997, 1998, 2000, 2001 సంవత్సరాలలో డి.ఎస్.సి.ని కండక్ట్ చేసాము. వరుసగా ఎవిరి ఇయర్, డి.ఎస్.సి. కండక్ట్ చేస్తున్నాము. ఎవిరి ఇయర్ డి.ఎస్.సి.లో ఉర్దూ టీచర్ పోస్టులను అన్నీ ఫిలప్ చేస్తున్నాము. ఈ 5 సంవత్సరాలలో ఇప్పటి వరకు ఎస్.జి.టి. పోస్టులు 2051 పోస్టులను ఫిలప్ చేసాము. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 2019, లాంగ్వేజ్ పండిట్ పోస్టులు 55 ఫిలప్ చేసాము. డి.ఎస్.సి.-2000 కు ముందు కొత్తగా క్రియేట్ చేయబడిన 1293 పోస్టులతోబాటు దాదాపు 1633 పోస్టులను ఈ డి.ఎస్.సి.లో ఫిలప్ చేయబోతున్నాము. అంటే, టోటల్‌గా ఈ 5, 6 సంవత్సరాలలో 4000 మంది అభ్యర్థులను ఉర్దూ మీడియం పోస్టులలో ఫిలప్ చేయడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఎక్కడా కూడా ఉర్దూ మీడియంకు, ఉర్దూ భాషకు అన్యాయం చేసే విధానం కాని, ఇంకొక విధానం కాని లేదు. పైపెచ్చు ఎక్కువ న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నాము. గౌరవ సభ్యులు మాట్లాడుతూ తెలుగు మీడియం పట్ల లిబరల్‌గా వున్నారని అన్నారు. తెలుగు మీడియం కంటె రెండింతలు ఎక్కువ లిబరల్‌గా ఉర్దూ మీడియం పట్ల వున్నామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఉర్దూ భాషాభివృద్ధికి మేము కట్టుబడి వున్నామని చెప్పడానికి మేము జరిపిన రిక్రూట్‌మెంట్లే సాక్ష్యమని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I had asked a specific question. In the year 1999, the Administrative Tribunal had given an order stating that this exercise shall be completed within a period of three months from the date of receipt of this order. Based on this order, the then Secretary, Education has written a letter stating that the orders should be complied with. It is felt that there is neither any ground nor any need for filing an appeal in the matter. I would like to know as to why the Government took two long years to decide the merit of the judgment. Moreover, it is a clear cut thing. There is an order of the Tribunal and the Government has to implement the order of the Tribunal. But after a period of two years, the Education Department is going in for an appeal. What is this? They say that they are very liberal. Is this their liberalism?

డా. పి.శంకర రావు : అధ్యక్షా, 1013 క్యాండిడేట్లను సెలక్ట్ చేసామని మంత్రిగారు చెప్పారు. అందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తున్నారా? ఒకవేళ పాటిస్తే, ఎస్.స్/ఎస్.టి. అభ్యర్థులకు ఎన్ని పోస్టులను ఇచ్చారో ఖచ్చితంగా చెప్పాలి. ఉర్దూ టీచర్ పోస్టులలో ఎస్.సి./ఎస్.టి. లకు ఎక్కడా అవకాశాలు ఇవ్వలేదని బయట రూమర్స్ వున్నాయి.
ఉ.9.20

ఇంతేకాకుండా డిస్ట్రిక్ట్ వైజ్ ఫిలప్ చేసిన పోస్ట్స్ ఎన్ని? వేకెంట్ పోస్ట్స్ ఎన్ని? మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్ని వేకెంట్ పోస్ట్స్ ఉన్నాయి? వాటిని ఫిలప్ చేస్తారా? ఈ వివరాలు తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: గౌరవసభ్యులు శంకరరావుగారు అడిగినదానికి సమాధానం ఉర్దూ మీడియం పోస్టులకు కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తిస్తుంది. ఉర్దూ నోయింగ్ ఎస్.సి., ఎస్.టి., బి.సి. కేండిడేట్స్ లేనందువల్ల మైనార్టీ రిప్రజంటేషన్‌ను బేస్ చేసుకుని ఎస్.సి., ఎస్.టి., బి.సి. కేటగిరీలను డీరిజర్వ్‌చేసి ఈక్వివలెంట్ పోస్ట్స్ జనరల్ కేటగిరీలో రిజర్వ్‌చేసి వీటినన్నింటినీ ఉర్దూ నోయింగ్ పర్సన్స్‌తో ఫిలప్‌చేయటం జరుగుతోంది. అసదుద్దీన్‌గారు చెప్పినట్లు నవంబర్ 1999లో ఎ.పి.ఎ.టి. జడ్జిమెంట్ వచ్చింది. దీంట్లో "as notified by the headmasters ' అనే మాట వాడారు. గౌరవసభ్యులు చెప్పినట్లు అప్పుడు సెక్రటరీగారు ఆవిధంగా శాంక్షన్ ఇవ్వాలని అన్నారు. ఈ ఇష్యూ అడ్వకేట్ జనరల్‌గారి నోటీస్‌కు తీసుకుపోయినప్పుడు హెడ్‌మాస్టర్ నోటిఫై చేయటం అనేది ఉండదని, vacancies have to be notified by the Director, School Education

or Commissioner, School Education అని భావించి అప్పీలుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. అప్పుడు ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లటం జరిగింది. సెప్టెంబర్ 2001లో ఎ.పి.ఎ.టి. ఇచ్చిన జడ్జిమెంట్‌పై హైకోర్ట్ స్టే ఆర్డర్ మంజూరుచేయటం జరిగింది. The issue is pending in the High Court. Further discussion on this will be subjudice.

SRI ASADUDDIN OWAISI: In the ongoing DSC, 2001, for example, in Guntur 28 SGT posts are notified. I would like to know from the Hon'ble Minister as to whether they would be following the roster system. In case, they do not follow the roster system, the posts will lie vacant. At the same time, the quality of education will suffer. Let the Minister make a statement on this.

SRI KADIAM SRIHARI: Let the Member come with a request. The Government will examine.

SRI ASADUDDIN OWAISI: What is this? Are you patronising? This is an arrogant attitude of the Minister.

శ్రీ కడియం శ్రీహరి: గతంలో ఉర్దూ నోయింగ్ ఎస్.సి., ఎస్.టి., బి.సి. కేండిడేట్స్ లేనందువల్ల మైనార్టీ రిప్రజంటేషన్‌ను బేస్ చేసుకుని ఎస్.సి., ఎస్.టి., బి.సి. కేటగిరీలను డీరిజర్వ్‌చేసి వారికి ఈక్వివలెంట్ పోస్ట్స్ జనరల్ కేటగిరీలో రిజర్వ్‌చేసి ఖాళీల నన్నింటినీ ఉర్దూ నోయింగ్ పర్సన్స్‌తో ఫిలప్‌చేయటం జరిగింది. That shows our magnanimity.

SRI ASADUDDIN OWAISI: We are not begging from the Government. He is using words like "request, magnanimity". Do they think we are beggars? Madam Speaker, we are asking for our rights.

శ్రీ కడియం శ్రీహరి: ఎవరైనా ఉర్దూ భాషాభివృద్ధికి ప్రయత్నం చేశారంటే వారు ఒక్క తెలుగుదేశం పార్టీవారే తప్ప వేరెవ్వరూ కాదు. ఇ జీట్సు బుద్ధి. డి.ఎస్.సి. 2001లో రిజర్వ్‌డ్ కేటగిరీస్‌లో ఎవరైనా క్వాలిఫై కానప్పుడు గౌరవసభ్యులు అడిగినట్లు వాటిని కూడా డీరిజర్వ్‌చేసి వాటికి ఈక్వివలెంట్ పోస్ట్స్ జనరల్ కేటగిరీలో క్రియేట్‌చేసి ఆ ఖాళీలను ఉర్దూ నోయింగ్ పర్సన్స్‌తో ఫిలప్ చేస్తామని తెలియచేస్తున్నాను.

## గుంటూరు జిల్లాలో భట్టిప్రోలు మెయిన్‌డ్రైన్‌పై వంతెనను పూర్తిచేయుట

ప్ర. నెం.27 (2275)

శ్రీ ఎమ్. వెంకట రమణారావు (కూచినపూడి) -- గౌరవనీయులైన రోడ్లు, భవనాలశాఖామంత్రిగారూ దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) గుంటూరుజిల్లా నిజాంపట్నం మండలం, దిండి గ్రామం, నిజాంపట్నం వద్ద భట్టిప్రోలు మెయిన్ డ్రైన్‌పై ఒక వంతెన నిర్మాణం పనిని రూ.30 లక్షల వ్యయంతో 1982వ సంవత్సరంలో ప్రారంభించటం జరిగిందా?

ఆ) అయితే, ఇప్పటివరకు ఆ పనిని పూర్తిచేయలేకపోవడానికిగల కారణాలు ఏమిటి?

ఇ) దీనిని వెంటనే పూర్తిచేయటానికి తీసుకున్న చర్యలేమిటి?

**శ్రీ కె. విజయరామారావు :**

అ) అవునండీ.

ఆ) వంతెన అన్ని విధాలా పూర్తిచేసి 1995 ఫిబ్రవరిలో రాకపోకలను అనుమతించడమయినది.

ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎమ్. వెంకటరమణారావు: మంత్రిగారు సమాధానంలో వంతెన నిర్మాణం పూర్తిచేసి రాకపోకలను అనుమతించటమైనదని అంటున్నారు. ఇది పూర్తిగా వాస్తవ విరుద్ధమైన విషయం. మంత్రిగారు ఏ బ్రిడ్జ్ గురించి మాట్లాడుతున్నారో మాకు తెలియటంలేదు. ఇక్కడ స్పష్టంగా అడిగింది, దిండి – నిజాంపట్నంలను కలుపుతూ పాలరేవువద్ద ఈ బ్రిడ్జ్‌ను నిర్మించటానికి 1982లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.30 లక్షల అంచనాలతో పని ప్రారంభించటం జరిగింది. ఒక సంవత్సరం వర్క్ జరిగిన తరువాత డిపార్ట్‌మెంట్‌కు, కాంట్రాక్టర్‌కు మధ్య బేదాభిప్రాయాలు, టెక్నికల్ ప్రాబ్లమ్స్ వచ్చినందువల్ల కోర్టుకు వెళ్లటం, సుమారు 5 సంవత్సరాల తరువాత కోర్టునుండి క్లియరెన్స్ రావటం జరిగింది. అదే సమయంలో దానిని నిర్మించటానికి తిరిగి రూ.1.50 కోట్లతో అంచనాలు తయారుచేయటం జరిగింది. తయారుచేసిన అంచనాలను గవర్నమెంట్‌లో పెండింగ్‌లో పెట్టారు. ప్రభుత్వం ఈనాడు ఈ బ్రిడ్జ్‌ను నిర్మించటంలో శ్రద్ధ వహించటంలేదు. కూచినపూడి నియోజకవర్గంలోని తీరప్రాంత గ్రామాలను మరియు నిజాంపట్నం గ్రామాలను కలిపే బ్రిడ్జ్ ఇది. ఇది చాలా ప్రధానమైనది. ఇది నిర్మించే విషయంలో ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి. ప్రభుత్వం ప్లాన్‌లో దీనిని ఇన్‌క్లూడ్ చేశామని అంటున్నారు. ప్లాన్‌లో ఇన్‌క్లూడ్‌చేస్తే జరిగే పని కాదు. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు, సంబంధిత మంత్రిగారిని ఈ సందర్భంగా నేను కోరేదేమంటే ప్రజలయొక్క సమస్యలను దృష్టిలో పెట్టుకుని నాబార్డ్ నిధులతో దీనిని వెంటనే నిర్మించాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయరామారావు: నేను చెప్పే బ్రిడ్జ్, గౌరవసభ్యులు అడిగినటువంటి బ్రిడ్జ్ రెండూ ఒకటేనని అనుకుంటున్నాను. నేను ఆ బ్రిడ్జ్ లొకేషన్ చెబుతాను. గౌరవసభ్యులు వేసిన ప్రశ్న గుంటూరుజిల్లా నిజాంపట్నం మండలం, దిండి గ్రామం, నిజాంపట్నం వద్ద భట్టిప్రోలు మెయిన్ డ్రైన్‌పై ఒక వంతెన నిర్మాణం పనిని రూ.30 లక్షల వ్యయంతో 1982వ సంవత్సరంలో ప్రారంభించటం జరిగిందా అని ప్రశ్నించారు. దానికి నేను అవునని సమాధానం చెప్పాను. ఈ బ్రిడ్జ్ లొకేషన్ 3 / 515 మల్లగుండ – కొత్తపాలెం రోడ్డు. ఈ రోడ్డు మొత్తం 4 కిలోమీటర్ల 625 మీటర్లు ఉన్నది. బ్రిడ్జ్‌గురించి వివాదం లేకపోతే నేను జవాబు చెబుతాను. ఒకవేళ వారి అభిప్రాయంలో వేరే బ్రిడ్జ్ ఉండి ఉంటే నేను చెప్పేది అన్వయించబడదు. If you agree on the identity of the bridge, I will answer.

శ్రీ ఎమ్. వెంకటరమణారావు: ఆ బ్రిడ్జ్ కాదు. మీరు చెప్పే బ్రిడ్జ్ నిర్మాణం అయినది. నేను చెప్పేది అసంపూర్తిగా మిగిలిపోయింది. నిర్మాణం పూర్తిచేయకుండా మధ్యలోనే ఆపేశారు. పాలరేవువద్ద నిర్మించతలపెట్టిన బ్రిడ్జ్ ఇది.

శ్రీ కె. విజయరామారావు: బ్రిడ్జ్ లొకేషన్ 3 / 515 కాకపోయినట్లయితే గౌరవసభ్యులు చెబుతున్న బ్రిడ్జ్ లొకేషన్ చెప్పినట్లయితే తప్పకుండా ఈ సభలోనే జవాబు చెబుతాను.

శ్రీ ఎమ్. వెంకటరమణారావు: నిజాంపట్నం – దిండి గ్రామాలను కలుపుతూ ఉన్న బ్రిడ్జ్ ఇది. స్పెసిఫిక్‌గా క్వశ్చన్‌లో మెన్షన్ చేశాను.

శ్రీ కె. విజయరామారావు: నా వద్ద ఉన్న సమాచారం ప్రకారం రూ.30 లక్షలు శాంక్షన్ అయినది. అది కూడా లిటిగేషన్‌లో ఉంది, సమస్యలలో ఉంది. వారు చెప్పే ప్రాజెక్ట్‌గురించి వారిని అడిగి కరెక్ట్‌గా కనుగొని ఈ సభ అయిపోయే లోపల సమాధానం చెబుతాను. నేను జవాబులో పేర్కొంటున్న బ్రిడ్జ్ పూర్తయినది. దీనికి సంబంధించి వివాదం ఉన్న మాట నిజం. కోర్టులో ఉంది. వారు చెబుతున్నది, ఇది ఒకటి కాకపోతే, వారి వద్దనుండి సమాచారం తీసుకుని వారికి సమాధానం అందచేస్తాను.

శ్రీ ఎమ్. వెంకటరమణారావు: కోర్టునుండి క్లియర్ అయినది. క్లియరై నాలుగు సంవత్సరాలైనది. కాంట్రాక్టర్‌కు, డిపార్ట్‌మెంట్‌కు డిఫరెన్స్ రావటంవలన 1987లో కోర్టు డిపార్ట్‌మెంట్‌కు అనుకూలంగా తీర్పు ఇవ్వటం జరిగింది. కాంట్రాక్ట్

రద్దుచేయటం జరిగింది. క్రొత్తగా అంచనాలు కూడా వేయటం జరిగింది. రూ.1.50 కోట్లతో వేసిన అంచనాలు మీవద్ద పెండింగ్‌లో ఉన్నాయి.

శ్రీ కె. విజయరామారావు: అధ్యక్షా, నేను బ్రిడ్జ్ లొకేషన్ చెప్పాను. వారు చెప్పే బ్రిడ్జ్, ఇది ఒకటి కానట్లుగా కన్పిస్తోంది. దీనిగురించి ఎంత చెప్పినా ఉపయోగంలేదు. వారు చెప్పిన వివరాలు కూడా నోట్‌చేసుకుంటున్నాను. ఆ బ్రిడ్జ్‌గురించి వారికి సమాధానం అందచేస్తాను.
ఉ.9.30

శ్రీ ఎమ్. వెంకటరమణారావు :- ఈ ప్రశ్నని పోస్ట్‌పోన్ చేయండి అధ్యక్షా.

SRI K.VIJAYA RAMA RAO: I have no objection provided you give me the correct location of the bridge once again.

MADAM SPEAKER: The question is postponed at the request of the member.

Question No. 28 (2468) is also Postponed at the request of the member.

## ఎస్. సి. కార్పొరేషన్ వారిచే బోరు బావుల మంజూరు

ప్ర. సెం. 29(2789-కె)

శ్రీమతి జోహార్ మోచర్ల (ఆచంట) -- గౌరవనీయులైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) షెడ్యూల్డు కులాల సంస్థ మంజూరు చేయవలసి ఉన్న సి.ఐ. బావులు, బోరు బావులను ఒక సంవత్సరం నుండి మంజూరు చేయకుండా ఉన్న విషయం వాస్తమేనా ?
(ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి ?

**సాంఘీకం సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీమతి కె. పుష్పలీల)**

(అ) అవునండి.
(అ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీమతి జోహార్ మోచర్ల :- అధ్యక్షా, ఎస్.సి. కార్పోరేషన్ నుండి గతములో ఎన్ని సి.ఐ., బోరు బావులు మంజూరు చేశారు. అందులో ఎన్ని పూర్తి అయ్యాయి ? ఎన్ని పూర్తి కాలేదు ? పూర్తి కానివి ఏ దశలో ఉన్నాయి ? వాటిని పూర్తి చేసే ప్రతిపాదనలేమైనా ఉన్నాయా ? ఉంటే ఎప్పటిలో పూర్తి చేస్తా రో జిల్లాల వారిగా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి కె.పుష్పలీల :- అధ్యక్షా, ఎస్.సి., స్మాల్ అండ్ మార్జినల్ రైతుల భూములకు సాగునీటి వసతిని కల్పించడం కోసం ఎ.పి.ఎస్.సి. ఫైనాన్స్ కార్పోరేషన్ మైనర్ ఇరిగేషన్ పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ పథకం క్రింద బోర్‌వెల్స్, ఓపెన్ వెల్స్ త్రవ్వడం, వాటికి

అవసరమైన పరికరాలు, మోటార్లు ఏర్పాటు చేయడం, ఎనర్జైజేషన్ గావించడం లాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. బోర్ వెల్స్ గురించి మైనర్ ఇరిగేషన్ పథకం క్రింద ఎస్.సి. స్మాల్ అండ్ మార్జినల్ రైతుల భూముల్లో భూగర్భ జలాలకోసం విద్యుచ్ఛక్తి అవకాశం ఉన్న చోట బోరు బావుల త్రవ్వకం జరుగుతున్నది. ఈ పథకం ద్వారా ప్రతి బోర్‌వెల్ పరిధిలో ముగ్గురు ఎస్.సి స్మాల్ అండ్ మార్జినల్ రైతులకు సంబంధించిన కనీసం 5 ఎకరాల భూమిని సాగులోకి తేవడం జరుగుతున్నది. ఈ రకమైన బోర్‌వెల్ ఒక్కొక్కదానికయ్యే వ్యయం 52 వేల 8వందల రూపాయలు. ఇందులో 60 నుండి 80 మీటర్ల లోతులో డ్రిల్లింగ్ కయ్యే కేసింగ్ వ్యయం 20వేల 6వందల రూపాయలు. అన్ని ఆక్సెసరీస్‌తో కలిపి సబ్‌మెర్సిబుల్ 5 హెచ్.పి. పంపుసెట్ వ్యయం 28 వేల 5వందల రూపాయలు. భూ విస్తీర్ణంలో నీటి పంపిణీకి వినియోగించే పైపులకయ్యే వ్యయం 3వేల 7వందల రూపాయలు. ఇవి కాక ఎనర్జైజేషన్ కోసం ఎ.పి.ట్రాన్స్‌కోకు 5 వేల రూపాయలు చెల్లించడం జరుగుతుంది. బోర్ వెల్స్ కోసం ఫండింగ్ ప్యాటర్న్ 10 వేల సబ్సిడీ, 10 వేల 560 మార్జిన్ మనీ , 32వేల240 బ్యాంక్ లోన్ ఇవ్వడం జరుగుతోంది. ఓపెన్ వెల్స్‌కి సంబంధించి నీరు లేక సాగులోకి రాని వ్యవసాయ భూమి కలిగిన ఎస్.సి స్మాల్ అండ్ మార్జినల్ రైతుల భూములకు సాగునీటి సౌకర్యం కల్పించడం కోసం మనర్ ఇరిగేషన్ క్రింద ఎస్.సి కార్పోరేషన్ ఓపెన్‌వెల్స్ కార్యక్రమం ంచేపడుతున్నది ఈ కార్యక్రమంలో బెనిఫిషిరీ రైతులు తామే ఈ బావులు త్రవ్వుకునే పనిని అమలు చేస్తారు. కనీసం ఇద్దరు రైతులు ప్రతి బావి క్రింద 5 ఎకరాల కనీస భూమిని సాగులోకి తేవడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యం. గౌరవ సభ్యులు అడిగినట్లు అన్ని జిల్లాలకు సంబంధించి మైనర్ ఇరిగేషన్ కి సంబంధించిన వివరాలు నా దగ్గర ఉన్నాయి. ఇప్పుడు చదవాలంటే సమయం పడుతుంది. జోహార్ గారి జిల్లాకు సంబంధించిన విషయాలు చెపుతాను. వెస్ట్ గోదావరిలో 1999-2000 సంవత్సరానికి రైతుల సంఖ్య2100 టార్గెట్‌గా పెట్టుకోగా దాని అంచనా వ్యయం రూ.188.73 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. దీనివల్ల 434మంది రైతులకు ప్రయోజనం కలుగుతోంది. 2000-01 సంవత్సరానికి గాను రైతుల సంఖ్య 365 టార్గెట్‌గా పెట్టుకోగా దాని అంచనా వ్యయం రూ.42.50 లక్షలు. దీని ద్వారా ప్రయోజనం పొందిన రెతులు 585 అంటే ఎక్కువగానే టార్గెట్‌ని ఎఛీవ్ చేశాము. దీనికి సంబంధించిన వ్యయం రూ.38.22 లక్షలు. 2001-02 గాను టార్గెట్ నిర్ణయించుకోవడం జరిగింది. దాని ప్రకారముగా అత్యధికంగా జిల్లాకి 825మంది రైతులకు గాను రూ. 97.35 లక్షలు గా అంచనా వ్యయం నిర్ణయించుకోవడం జరిగింది.

## పురపాలక సంఘాలచే ఉద్యోగులకు జీతాల చెల్లింపు

ప్రశ్న నెం.30 (2672)

శ్రీ ఎ. వివేకానందరెడ్డి (నెల్లూరు) , శ్రీ ఎ.రామనారాయణ రెడ్డి (రాపూరు) -- గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(అ) మన రాష్ట్రానికి చెందిన మునిసిపాలిటీలలోని అన్ని తరగతుల ఉద్యోగులకు జీతాలను క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారా ?

(ఆ) లేనట్లయితే, తమ ఉద్యోగులకు జీతాలను క్రమం తప్పకుండా చెల్లించనట్టి మునిసిపాలిటీల సంఖ్య ఎంత ?

(ఇ) అయితే, క్రమం తప్పకుండా జీతాలను చెల్లించనట్టి మునిసిపాలిటీలపై తీసుకున్న చర్య ఏమిటి ?

**శ్రీ ఎస్. మహమ్మద్ ఫరూఖ్ :**

(అ) (ఆ) వివరణను సభా సమక్షములో ఉంచడమయింది. (అనుబంధము –1)

(ఇ) మునిసిపలు పరిపాలన శాఖ ప్రాంతీయ డెరెక్టర్లందరూ, తమ ప్రాంతములోని మునిసిపాలిటీలను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తున్నారు. పన్నులు, పన్నులు కాని వాటి వసూలును నూటికి నూరు శాతం సాధించాలని, జీతాలు, పింఛనులను చెల్లించేందుకు అత్యదిక ప్రాధాన్యతను ఇవ్వాలని మునిసిపలు కమీషనర్లందరినీ ఆదేశించడమయింది. ఈ చర్యలో భాగంగా, బకాయిల డిమాండు రిజిస్టర్లను తాజాపరచి, అంత్యంత ప్రాధాన్యతపై బకాయి మొత్తాలను వసూలుచేయడం జరుగుతున్నది. ఖర్చును ఆదాచేయవలసిందిగా వత్తిడి చేయడమే కాకుండా నీటి టారిఫ్, అడ్వర్‌టెజ్‌మెంటు పన్నుల సవరించడం, ఆస్తులను తక్కువగా మదింపు చేసిన కేసులను కనుగొనడం జరుగుతుద్నది.

శ్రీ ఎ. వివేకానందరెడ్డి :- అధ్యక్షా, నమస్కారములు. ఈ రోజు రాష్ట్రములో ఉన్న 113 మునిసిపాలిటీలో, దాదాపు 85 మునిసిపాలిటీల్లో సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. మంత్రి గారు సమాధానము చెపుతూ ఆర్.జె.డి.లను క్రమబద్ధీకరణ చేయాలని చెప్పామని అన్నారు. హయ్యస్ట్ ప్రయారిటీ జీతాలకు ఇవ్వాలని అన్నారు. జీతాలు చెల్లించలేని పరిస్థతి మునిసిపాలిటీలకు ఎందుకువచ్చిందంటే, బడ్జెటు చూసుకోకుండా ఇతరత్రా పనులు చేయడం, అనాథరైజ్డ్ కన్‌స్ట్రక్షన్స్ చేసిన వారిపై పది శాతం రెగ్యులరైజ్‌అయ్యేవరకు ట్యాక్స్ వేయమన్నారు అది వేయకపోవడం, ప్రభుత్వం వినోదపు పన్నులో రెండుశాతం రాయితీ ఇవ్వడం, అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధి ఫండ్‌ని ఎమ్.ఎల్.ఏ.లకు ఇవ్వకపోవడం వల్ల అక్కడ డెవలప్‌మెంట్ ఆగిపోయింది. విద్యుత్ ఛార్జీల భారం స్థానిక సంస్థలపై అధికంగా పడింది. పే రివిజన్ వల్ల మునిసిపాలిటటీలపై జీత భత్యాల భారం పెరిగింది. శ్యానిటేషన్ విషయంలో కొన్ని స్వచ్ఛంద సంస్థలు, ఈనాడు దినపత్రిక , ప్రజలు, ఎమ్.ఎల్.ఏ.లు లోకల్ బాడీస్ చీఫ్స్ అందరూ, వీధుల్లోకి వచ్చి పారిశుధ్యం చేయాలని అనుకొన్నా, మునిసిపాలిటీ సిబ్బందికి జీతాలు ఇవ్వక పోవడం వల్ల అక్కడ సరైన వాతావరణం లేదు. శ్యానిటేషన్ పనిముట్లు గతంలో లారీల ద్వారా వచ్చేవి. కానీ నేడు రిక్షాల్లో

వస్తున్నాయి. ఆర్.జె.డి. గారి రిపోర్టుమాకిచ్చారు. ఆ రిపోర్టులో 39 మునిసిపాలిటీలు జీతాలు ఇవ్వడంలో అప్‌టుడేట్ ఉన్నాయని అన్నారు. దీంట్లో మొదట నెల్లూరు ఉంది. అక్కడ అప్‌టుడేట్‌గా లేవని తెలియజేస్తున్నాను. నాలుగు మాసాల నుంచి జీతాలు బాకీ ఉన్నాయి. పి.హె చ్. వర్కర్స్‌కి నాలుగు మాసాల నుండి జీతాలు రాలేదు. నిన్న వారు స్ట్రయిక్ చేశారు. కమీషనర్‌ని, ఛైయిర్‌పర్సన్‌ని ఘెరావ్ చేశారు. డి.ఎ. ఏరియర్స్ కుడా నాలుగు మాసాల నుండి రావాలి. వాటర్ వర్క్స్ వారికి, డ్రైవర్స్‌కి, కాంట్రాక్టర్లకి మూడు నెలల జీతాలు ఇవ్వాలి. 'కావలి' గురించి ఆర్.జె.డి. ఇచ్చిన రిపోర్టుతొ నేను ఏకీభవిస్తున్నాను. 'గూడూరు'కి ఆరు నెలల ఇవ్వాలని అన్నారు. దీనికి నేను అగ్రీ అవుతున్నాను. 'కదిరి' లో 6 నెలల నుంచి జీతాలు ఇవ్వకపోతే కేవలం రెండు మాసముల నుండే ఇవ్వడం లేదని రిపోర్టులో ఇచ్చారు. బొబ్బిలి లో దాదాపు 8 మాసాల నుండి జీతాలు ఇవ్వడం లేదు. మెడికల్ ఎయిడ్ అందక నలుగురు మెంబర్స్ చనిపోయారు.

ఉ.9.40.

వాళ్లు కూడా పబ్లిక్ హెల్త్ వర్కర్సే. ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వుంది దానికి మంత్రిగారిని కోరేదేమంటే, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమయిన నిధులు ఏమైనా యిస్తుందా? గతంలో స్పెషల్ గ్రాంట్స్ యిస్తామని ప్రకటించింది. కనుక ప్రత్యేక నిధులను విడుదల చేసే అవకాశం వుందా? ఉంటే ఎప్పటిలోగా చేస్తారు? టెన్త్ ఫైనాన్స్ కమిషన్ యింకా నిధులు యివ్వలేదు. లెవెంత్ ఫైనాన్స్ కమిషన్ నిధులు ఎప్పుడు యిస్తారు?

మరో విషయం పంచాయత్ రాజ్ మాదిరి మునిసిపల్ ఎంప్లాయీస్‌ను ప్రొవిన్షలైజ్ చేయాలని స్టేట్ ఫైనాన్షియల్ కమిషన్ రెకమెండ్ చేసింది. మంత్రిగారు క్యాబినెట్ సబ్‌కమిటీ ఉద్యోగుల జీతాలను ప్రొవిన్షలైజ్ చేస్తారా? ఎప్పుడు చేస్తారు ? ఆ విషయాలను చెప్పాలి. ఆ విధంగానే రాష్ట్ర ప్రభుత్వం జీతభత్యాలకు ప్రత్యేకమయిన గ్రాంట్ యివ్వాల్సిందిగా కోరుతున్నాను. మా నెల్లూరు జిల్లాకు సంబంధించి యిక్కడ తప్పు ఇన్ఫర్మేషను యిచ్చారు. మాకు అప్ డేట్ సమాచారం కావాలి. గతంలో నిధులు యిస్తామన్నారు కానీ యివ్వడంలేదు. కదిరి, బొబ్బిలికి సంబంధించిన విషయాలపై యాక్షన్ తీసుకుంటారా?

శ్రీ ఎన్.ఎమ్.డి .ఫరూక్ ః– అధ్యక్షా, వివేకానంద రెడ్డి గారు గతంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్‌గా చేశారు. వారికి చాలా అనుభవం వుంది . వారు మంచి సలహాలు యిచ్చారు. అసిస్టెన్స్ గురించి గానీ, డిఎన్‌ఓ ట్రేడ్స్ గురించి, వెహికల్ టాక్స్, ప్రాపర్టీ టాక్స్, అడ్వర్టైజ్‌మెంట్ టాక్స్, పర్మినెంట్ టాక్స్ అలాగే మునిసిపాలిటీల ఎన్‌ఫోర్స్‌మెంట్ చేసుకోవలసిందిగా వారు చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే నిధులన్నీ డెవలప్‌మెంట్ కోసమే తప్ప జీతభత్యాల గురించి కాదు. ప్రతి దానికీ ప్రభుత్వమే చేయాలంటే కుదరదు. ప్రభుత్వం ప్లాన్డ్ గ్రాంట్స్ మాత్రమే యిస్తుంది.

ముఖ్యమంత్రి గారు ప్రకటించిన మేరకు రూ. కోటో ,రెండు కోట్లో యివ్వడం జరుగుతూనే వుంది. ప్రతి దానికోసం ప్రభుత్వం మీద ఆధారపడటం మంచిది కాదు. ఈరోజు హడ్కో స్కీమ్స్ కేవలం ముఖ్య మంత్రి గారి దయవల్ల రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 58 మునిసిపాలిటీలలో నిధులు యివ్వడం జరుగుతోంది. వంతెనలకు కూడా టాక్స్ కట్టే పరిస్థితి లేదు. కానీ ముఖ్య మంత్రి గారి దయతో 30 శాతం , 70 శాతం కూడా క్యాబినెట్ కమిటీ గ్యారంటీతో ఈరోజు పనులు జరుగుతున్నాయి. ప్రతి మునిసిపాలిటీకి రూ. 15 కోట్లు, లేక 20 కోట్లు యివ్వడం జరిగిందన్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు. మునిసిపాలిటీల స్థాయి పెంచుకోవాలి. ఆర్థిక పరిస్థితిని పెంచుకోవాలి, అక్కడ రావలసిన టాక్స్‌లు సరిగా వసూలు చేయాలని చెపుతున్నాను. అలా జరగాలంటే మునిసిపాలిటీలలో ఛైర్మనులు, కమీషనరులు, అంతా కలసికట్టుగా పని చేసినట్లయితే ప్రగతి సాధించడం సాధ్యం అవుతుంది. లేకపోతే లేదని తెలియజేస్తున్నాను.

వారు యిచ్చిన సలహాలు మంచివే. వాటిని మేము తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాము. శాంతియుతంగా శాసన సభ్యులు, ఛైర్మన్‌లు, కమిషనర్స్ అంతా కలసికట్టుగా పని చేస్తే ప్రగతిని సాధించగలుగుతామని , అభివృద్ధిని సాధించగలుగుతామని, నెల్లూరులో కూడా అభివృద్ధిని సాధించ గలుగుతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. టెన్త్ ఫైనాన్స్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి గారు కోరితే నిధులను యివ్వడం జరిగింది. ఇక బాకీల వసూలు విషయాలకు వస్తే మీరిచ్చిన సలహాలను తప్పక పాటిస్తాము. ప్రజలకు మెరుగయిన సేవలను చేయాలని ముఖ్య మంత్రి గారు చెప్పారు. అలా తప్పకుండా చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Now Short Notice Question.

## చట్ట విరుద్ధంగా హెపటైటిస్ – బి టీకాల ఉత్పత్తి

స్వల్ప వ్యవధి ప్రశ్న . 30– ఎ.(3551–సి)

డా. ఎమ్.వి.మైసురా రెడ్డి –– గౌరవనీయులయిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా?

అ) వాక్సీన్ తయారీ, మార్కెటింగు లైసెన్సు నిబంధనలను ఉల్లంఘిస్తూ కొంత మంది వ్యక్తులు హెపటైటిస్ – బి వాక్సీన్‌ను అక్రమంగా, అనధికారికంగా తయారు చేస్తున్న మాట నిజమేనా?

ఆ) అక్రమంగా తయారయినట్టి హెపటైటిస్ – బి ప్రజలకు హాని కలిగించి, ప్రమాదకరమైన ప్రభావాలకు దారి తీస్తున్న మాట నిజమేనా?

ఇ) అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**వైద్య ఆరోగ్య శాఖా మంత్రి (డా. ఎస్. అరుణ .)**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు .

ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

డా.ఎమ్.వి.మైసురా రెడ్డి :– మేడమ్ స్పీకర్ , మంత్రి గారి సమాధానం చూస్తే నవ్వు వస్తున్నది. వారికి ఆ శాఖలో ఏమి జరిగిందో తెలియడం లేదు. అది '' పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగుతూ, ప్రపంచం చూడటం లేదు '' అని అనుకున్నట్లుగా వుంది. నిజంగా బాధ్యత వున్నట్లయితే మంత్రి గారు ఈ విధంగా సమాధానం యివ్వరు. ఎందుకంటే ఈ హెపెటైటిస్ – బి, జాండిస్, ఎయిడ్స్ మాదిరి చాలా సీరియస్ వ్యాధి. దీనికి మందు లేదు. కాకపోతే ప్రివెంటివ్ వాక్సిన్ వుంది . వాక్సిన్ తయారు చేయబడింది . అది ఉపయోగిస్తున్నారు. తలనొప్పి వచ్చినట్లయితే ఏదైనా మందు వాడి, నొప్పి తగ్గక పోతే మరో మందు వాడ వచ్చు. కానీ దీనికి అలా కాదు. వాక్సిన్ వాడిన తరువాత అది పనిచేయకపోతే లాభం లేదు. జాండిస్ వచ్చిన తరువాత ఏమీ చేయలేము. జబ్బు నాశనాన్నే చూపుతుంది. అలాంటి సందర్భంలో ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ డి.ఐ.జి.అధికారి ఒకరు ఈ వాక్సిన్ తీసుకుని, దాని మూలంగా రియాక్షను వచ్చింది అని , అది భారత్ బయో టెక్నాలజీ వారు తయారు చేసిన వాక్సిన్ అని వారిపై దావా వేశారు. దీని మీద చాలా కాంట్రవర్సీగా వుంది. మరి మంత్రి గారు అలా సమాధానం ఎందుకు చెప్పారో నాకు తెలియదు. బిజినెస్ వరల్డ్ అనే మేగజైన్ లో యిలా యిచ్చారు. '' ఇది భారత్ బయో టెక్నాలజీ లిమిటెడ్‌కు ి సంబంధించిన ఎమ్.డి., కృష్ణ ఎమ్. ఎల్లా .. ఇవి ఏమి పేర్లో, అమెరికానుంచి వచ్చిన తర్వాత, ప్రపంచ బ్యాంకు వచ్చిన తరువాత పేర్లన్నీ మారుతున్నాయో ఏమో మాకు అర్థం కావడం లేదు. ఈ మేగజైన్ వారు ఒక ప్రశ్న అడిగారు. "It is alleged that you have been making Hepatitis vaccine with the vector pichia pastoris while you hold the licence to use saccharomyces cerevisiae." అంటే ఆయన సమాధానం యిలా యిచ్చారు. "Yes, for one manufacturing the vaccine with pichia pastoris it is cheaper and secondly it is more effective." అంటే పిసియా పాస్టరిస్ వాక్సిన్ _కాబట్టి ఆయనకు వున్న లైసెన్స్ ఏ విధంగా యిచ్చారు. వాక్సిన్ తయారు చేస్తున్నా, దానిని వాడిన ఐ.జి గారికి రియాక్షన్ రావడంతో ఫిర్యాదు చేసి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ న్యూ ఢిల్లీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రాశారు. వాక్సిన్ తయారు చేస్తున్నవారు భారత్ బయో టెక్నాలజీ వారు అని, పి.ఎమ్. భరద్వాజ్, ఆయన పద్మ భూషణ్ అవార్డ్ గ్రహీత. ఆయన మెడికల్ ఫర్మ్‌లో అడ్వైజర్, ఆయన బయో టెక్నాలజీ ఇల్లీగల్‌గా, అన్ లాఫుల్‌గా హెపిటైటిస్ – బి . వాక్సిన్ పిసియా పాస్టరి ఉపయోగించి తయారు చేస్తున్నారని అందువల్ల డైరెక్టర్ జనరల్ హెల్త్‌కు ముఖ్య మంత్రి గారు రాశారు. వీళ్ల లైసెన్స్ విత్‌హెల్డ్ కొరకు డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్ ఆఫ్ ఇండియాకు రాశారు. వారికి రాసిన తరువాత సిస్టెమ్స్ కంట్రోల్ అడిగారు. విచారణ చేయమని అడిగారు. వాక్సిన్ ఇన్వెస్టిగేట్ చేయమన్నారు. డైరెక్టర్ గా భార్గవ వున్నారు. రిటైర్ అయ్యారు. కాబట్టి సి.సి.ఎమ్.బి.కి పంపించ వద్దని అన్నారు. తరువాత దీనిని సి.ఆర్.ఐ .,కసోలీకి పంపించారు. మంత్రి గారు సి .ఆర్.ఐ. రిపోర్ట్ కు రాసారు. ఆ రిపోర్ట్ వచ్చింది . నాకు తెలిసినంత వరకు అది సబ్ స్టాండర్డ్

అని వచ్చింది. కానీ వారు తయారు చేసినది అవునా కాదా అన్నది ఇన్వెస్టిగేట్ చేయడానికి, పరీక్షించడానికి మా వద్ద ప్రొవిజను లేదు అని రాశారు. అది వాస్తవమా కాదా అని అడుగుతున్నాను.
ఉ.9-50

బార్గవ నోటీస్‌కు వచ్చాయి అది డైరక్టర్ ఆఫ్ జనరల్ హెల్తు సర్వీస్‌కి , డ్రగ్ కంట్రోలర్ రాసిన లెటర్ ఇర్రెస్పాన్సుబుల్‌గా, వెస్టెడ్ ఇంటరెస్టుతో లెటరు వ్రాశారు. వీళ్ల అందరికి ప్రొఫెషనల్ రైవలరీస్ ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు భారత్ బయో టెక్నాలజీ తరుపున కేంద్ర ప్రభుత్వంలో ని మంత్రిగారికి ఉత్తరం వ్రాసిన మాట వాస్తవమా అని సూటిగా ప్రశ్నిస్తున్నాను. భారత్ బయో టెక్నాలాజీ లిమిటెడ్ మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు. నేను వాడుతున్నానని ఆయనే ఒప్పుకొన్నారు. ఆయన ఒప్పుకున్న తరువాత డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్టు ప్రకారం స్పూరియస్ డ్రగ్ అవుతుంది. ఇట్ ఇన్‌ఫైట్స్ ఇంఫ్రజన్‌మెంట్ . ఇట్ ఈజ్ ఎ సెల్ఫ్ కన్‌ఫెషన్. ఇది ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే ఇతని మీద కేసు పెట్టి చర్యలు తీసుకుంటారా అని అడుగుతున్నాను.

డా.ఎస్. అరుణ: అధ్యక్షా, మైసూరారెడ్డిగారు డాక్టరు అయిన కారణంగా హైపటైటిస్ బి గురించి క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఈ హైపటైటిస్ బి అనేది చాలా ప్రాణాంతకమైన వ్యాధి. దానికి సంబంధించిన వ్యాక్సిన్ ఇవ్వడం మనందరం జాగ్రత్త పడడం చాలా అవసరం . అయితే హైపటైటిస్ బి వ్యాక్సిన్ మ్యాన్యుఫ్యాక్చర్ కోసం పిఛియా పాస్టోరిస్ వెక్టర్‌గా ఉపయోగంచి రెండు కంపెనీలు తయరు చేస్తున్నాయి. ఈ రెండు వె క్టార్స్‌ని కూడా హెపటైటీస్ బి వ్యాక్సిన్ మ్యాన్యుఫ్యాక్చర్‌కి ఉపయోగించవచ్చు . సచారోమైసిస్ సర్విసె వెక్టరగా ఉపయోగించినా పిఛియా పాస్టోరిస్ వెక్టర్‌గా ఉపయోగించినా కూడా ఈ వ్యాక్సిన్ ప్రజలకు ఇవ్వడంలో ఎక్కడా అభ్యంతరం లేదు. కాకపోతే ఇక్కడ వచ్చిన అభియోగం డాక్టర్ పి.ఎం . భార్గవ గారు పిఛియా పాస్టోరిస్ వెక్టర్‌ను ఉపయోగిస్తూ చేశారు . వారికి లైసన్సు ఉన్నది. సచారోమైసిస్ అనె దాని మీద నేను చెప్పడం జరిగింది. దానిని వెంటనే నేషనల్ ఇన్‌స్టూట్యూట్ ఆఫ్ బైయోటెక్నాలజీ సంస్థ, ఢిల్లీలోని ఐసిఎంసిఆర్ ప్రొఫిసర్, సెంట్రల్ డ్రగ్స్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన అసిస్టెంటు డ్రగ్స్ , ఇతర డ్రగ్స్ ఇన్‌స్పెక్టు కూడా ఇన్‌వెస్టుగేషన్ జరుపుతున్నారు. యాక్చ్యువల్‌గా కసౌలికి పంపించినప్పుడు కూడా వారు దీనిని తయారు చేశారు. సచారోమైసిస్ యూజ్ చేశారా లేకపోతే పిఛియాపాస్టోరిస్ యూజ్ చేశారా అనేది మేము నిర్ధారించలేమని చెప్పడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్టుగా వ్యాక్సిన్‌లో కొంతవరకు దానియొక్క పొటెన్సీ తక్కువగా ఉన్న మాట వాస్తవం . దాని వల్ల రియాక్షన్ జరిగే అవకాశం లేదు. పొటెన్సీ కొన్ని బ్యాచెస్‌లో తగ్గే అవకాశం ఉంది . వాటిని విత్‌డ్రా చేస్తావున్నారు. వాటివల్ల ఎటువంటి ఇబ్బంది ఉన్నాసరే విచారణ జరిగిన తరువాత దాని మీద చర్యలు తీసుకోవడం జరుగుతోందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఈ యొక్క వ్యాక్సిన్ ఇవి అన్నీ ముఖ్యంగా కార్పొరేట్ వార్‌లాంటివే కాని దీనివల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందిలేదు. ఈ రెండు వ్యాక్సిన్‌లు ప్రజలకు ఉపయోగపడేవే. ఈ వ్యాక్సిన్ కరక్టుగా యూజ్ చేస్తు న్నారా లేదా అడగడంకోసం ఇది జరిగింది. ఈ యొక్క భారత్ బయోటెక్సు వారు పిఛియా పాస్టోరిస్ వెక్టారును ఉపయోగించడానికి కూడా అవకాశం ఉన్నది.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు వారి సమాధానంలో లేదుఅని చెప్పారు. నేను చెప్పినటువంటివి అన్నీ ఒప్పుకుంటారు కాని సచారోమైసిస్ లైసన్సు తీసుకొని పిఛియా పాస్టోరిస్ తయారు చేయవచ్చా? చేసినప్పుడు ఇల్లీగల్ అని మంత్రిగారు ఒప్పుకున్నారు వారి సమాధానంలో. మనుషులకు ఉపయోగించే మందులు ప్రాణాంతకమైన వ్యాధికి సంబంధించిన వ్యాక్సిన్ మీద ఒక దానికి లైసన్సు పొంది మరొకటి తయారు చేయడం నేరం అవుతుంది. దాని మీద మంత్రిగారు ఒప్పుకున్నారు. చర్య తీసుకుంటారా? ఇంకా కొన్ని కంపెనీలు ఉన్నాయి అనోషియా బయో టెక్నాలజీ,డా. రెడ్డి ల్యాబ్స్ క్యూబా నుంచి మందులు ఇంపోర్టు చేసుకొని మందులు అమ్ముతున్నారు. ఇది ప్రాణాంతకమైన వ్యాధి . ఆంధ్రప్రదేశ్ బయోటెక్ హబ్ అంటున్నారు అంటే వారు రీసెర్చి చేయాలి కాని ఒక కంపెనీని ఇంకొక కంపెనీ వాడుకుంటూ ప్రజలను దోచుకుతింటూవుంటే ప్రజల ప్రాణాలతో

చెలగాటమాడుతూవుంటే ఇది చేయవచ్చా? ఎట్లా? మంత్రిగారు డాక్టరు, నేను డాక్టరు అన్నారు కాబట్టి ఒక ప్రొడక్టుకు లైసెన్స్ పొందిన కంపెనీ ఇంకొక ప్రొడెక్టు చేస్తే ఇల్లీగల్, అన్‌లాపుల్ కాబట్టి చట్ట ప్రకారం యాక్షన్ తీసుకోవలసిన ప్రభుత్వం సమర్థించితే ఎట్లా? అందులో ముఖ్యమంత్రిగారు ఉత్తరం రాయడం మాకు అర్థం లేదు, ప్రభుత్వం వ్యాపార సంస్థా ? అని నేను అడుగుతున్నాను.

డా.ఎస్. అరుణ: అధ్యక్షా, పిఛియా పాస్టోరిస్ వెక్టార్ వీళ్లు ఉపయోగిస్తున్నారా? లేదా ? ఇంకా ప్రూవ్ కాలేదు. ప్రూవ్ అయినట్లయితే చట్ట ప్రకారం ఖచ్చితంగా we will take action against them.సరైనటువంటి చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం వెనుకాడదు. ముఖ్యమంత్రిగారు ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. మిగతా విషయాలలో అయితే మాత్రం ఖచ్చితంగా మేము చర్యలు తీసుకొంటామని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

డా.ఎం వి.మైసూరారెడ్డి: అధ్యక్షా, ఒక లైసన్సు తీసుకొని ఇంకొకటి చేయడం చాలా నేరం, చట్ట ప్రకారం శిక్షించబడతారు. ఏ చర్య తీసుకుంటారో దాని గురించి మాకు చెప్పరు. ప్రాణాలతో చెలగాడటం ఆడుతూవుంటే, చెప్పకుండా వుంటే ఎట్లా? నేను చేసి వాడుతున్నాను అని ఆయన ఒప్పుకున్నారు. ప్రభుత్వం కళ్లు మూసుకొంటే ఎట్లా ? బిజినెస్ వరల్డు అనేది రెప్యూటెడ్ మ్యాగజైన్.

DR. S. ARUNA : Respected Madam Speaker, an Expert Committee was already constituted by the Government of India. Its report is expected. Then we will definitely take action.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం హైటెక్ టెక్నాలజీ అంటున్నారు. ప్రాణాంతమైన జబ్బు, ప్రజల మీద ఈ మందు వాడుతున్నారు. ఆగమేఘాల మీద 5 గంటల్లో పరిక్ష చేయవచ్చు అంత కంటే ఎక్కువ సమయం పట్టదు. విమానంలో అయినా పంపించి ఎక్కడైనా విదేశాలలో కాని ఇది తయారు చేసిన మాట వాస్తవామా కాదా చెప్పి ఇన్‌వెస్టిగేషన్ చేయడానికి, ఒక రోజు టైము పడుతుంది. పరిక్ష చేయడానికి ఒక రోజు టైము పడుతుంది. వెంటనే చర్యలు తీసుకోవలసింది పోయి దేశం మీద విడిచి పెట్టి వ్యాపార సంస్థ డబ్బులు చేసుకొనేందుకు, దానికి కొమ్ము కాస్తే ఎట్లా? కేంద్ర మంత్రిగారికి ముఖ్యమంత్రిగారు లెటరు వ్రాశారు.భారత బయోటెక్స్ మీద రాష్ట్ర ముఖ్యమంత్రిగారు లెటరు వ్రాయవలసిన అవసరం ఏమిటి? ఆ సంస్థ అన్నా ముఖ్యమంత్రిగారు కొమ్ముకాస్తున్నారు ఎందుకు? ఆ సంస్థకు ఆయనకు సంబంధం ఏమిటి?

డా.ఎస్. అరుణ: అధ్యక్షా, ఇది డ్రగ్స్‌కు సంబంధించిన విషయం ఒక్క నిముషములో తేలే విషయం కాదు ఎక్స్‌పర్మెంటు జరగవలసిన విషయం . ఆ కంపెనీని మనం స్టాప్ చేయవలసిన అవసరం లేదు. ఇది ఎటువంటి ప్రాణాంతకం కాదు . రియాక్షన్ అనేది సర్వసామాన్యంగా ప్రతి వ్యాక్సిన్‌కు వచ్చే విషయం . కొన్ని వేల, లక్షల డోస్‌లు చేసిన సంస్థలు వున్నవి.
ఉ.10.00

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: చాలా అన్యాయం ఇది. సర్వసాధారణమైనదని ఎట్లా చెబుతారు? మనుషుల ప్రాణాలతో చెల గాటం ఆడతారా?

డా. ఎస్. అరుణ: ఇటువంటి రియాక్షన్స్ ప్రతి డ్రగ్‌కు ఉంది. పెన్సిలిన్‌నుండి ప్రతి డ్రగ్‌కు ఉంది. లక్షలాది డోసుల్లో కొన్ని డోస్‌లకు రియాక్షన్ వస్తుంది. ఈ రకమైన ఎలిగేషన్స్ చేయటం ప్రమాదకరం. అలా చేయటంవల్ల ప్రజల్లో అపోహలు, భయాందోళనలు కలుగుతాయి. ఒకదానికి బదులు మరొకటి యూజ్‌చేశారనేది ఎక్స్‌పర్ట్ కమిటి నివేదికలో తేలుతుంది. తప్పుచేశారని తేలితే శిక్షకు గురౌతారు. గౌరవసభ్యులు ప్రజలందరనూ కన్‌ఫ్యూజ్ చేసేట్లు మాట్లాడటం చాలా ప్రమాదకరం.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, what is this ? The Minister has to give a clear answer.

(Interruptions)

డా. ఎస్. అరుణ: దీనిని దర్యాప్తు చేస్తున్నాము. 7-9-2001 నాడు ఎక్స్‌పర్ట్ కమిటి వారు శాంపిల్స్ తీసుకోవటం జరిగింది. రిపోర్ట్ ఇంకా రాలేదు. రిపోర్ట్ రాగానే తప్పులు ఉంటే ఖచ్చితంగా తప్పుచేసినవారిని శిక్షిస్తామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ఇది ఒక సంవత్సరంనుండి ఉంది. సంవత్సరంనుండి మీరేమి చేస్తున్నారు?

మేడమ్ స్పీకర్: ఎక్స్‌పర్ట్ కమిటి రిపోర్ట్ వచ్చిన తరువాత యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నారు కదా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: వారు రిపోర్ట్ కావాలనుకుంటే 5 గంటల్లో రెప్యూటెడ్ ల్యాబరేటరీస్‌నుండి రిపోర్ట్ తెప్పించుకోవచ్చు. ఇప్పటికి సంవత్సరం అయినది. సంవత్సరంనుండి మీ డ్రగ్ కంట్రోలర్ ఏమిచేస్తున్నట్లు?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: మంత్రిగారు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. డ్రగ్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్‌కు వ్రాసిన ఉత్తరం ఉన్నది. జులై నెలలో టెస్ట్ చేపించమని ఈ ఉత్తరం మంత్రిగారికి వచ్చింది. మావద్ద వసతులు లేవు కాబట్టి పిచియా పాస్టోరిస్, సబారోమైసెస్ టెస్టింగ్ కొరకు కసౌలియాకి పంపించామని చెప్పారు. చేపించాలనుకుంటే ఒక్క రోజులో, 5 గంటల్లో టెస్టింగ్ చేపించవచ్చు. ఆవిధంగా మీరెందుకు చేయరు? ఇటువంటి సమస్య రగులుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు కేంద్రమంత్రిగారికి ఇవన్నీ పట్టించుకోవద్దని లెటర్ వ్రాశారు? డ్రగ్ కంట్రోలర్ ఎప్పుడు యాక్షన్ తీసుకుంటారు? ప్రజల ప్రాణాలు పోతుంటే డ్రగ్ కంట్రోలర్ నిద్రపోతున్నాడా? ఇది మంత్రిగారి బాధ్యత కాదా? డ్రగ్ కంట్రోలర్ బాధ్యత కాదా? కేంద్రమంత్రికి లెటర్ వ్రాయటానికి ముఖ్యమంత్రిగారికి ఏమి సంబంధం? ముఖ్యమంత్రిగారు ఈవిధంగా లెటర్ వ్రాస్తే డ్రగ్ కంట్రోలర్ ఏవిధంగా యాక్షన్ తీసుకోగలరు?

డా. ఎస్. అరుణ: రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, ఈ హెపటైటిస్-బి వ్యాక్సిన్ 97,00,944 డోసులు మనం ఇవ్వటం జరిగింది. రియాక్షన్ వచ్చిందని తెలియగానే ఇమ్మీడియెట్‌గా కసౌలియాకు పంపించటం జరిగింది. ఆ రిపోర్ట్స్ వచ్చిన తరువాత ఎక్స్‌పర్ట్ కమిటి నియమించటం జరిగింది. ఎక్స్‌పర్ట్ కమిటి 7-9-2001 నాడు శాంపిల్స్ తీసుకోవటం జరిగింది. కమిటి రిపోర్ట్ వచ్చిన తరువాత ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ఎప్పుడు చర్య తీసుకుంటారో మాకు అర్థంకావటంలేదు. ముఖ్యమంత్రిగారు లెటర్ ఎందుకు వ్రాయాల్సి వచ్చింది? ముఖ్యమంత్రిగారి ఇంట్రెస్ట్ ఏమిటి?

శ్రీ డి. నాగేందర్: డ్రగ్ కంట్రోలర్ పనిచేయటంలేదా?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఇది ప్రజల ప్రాణాలకు సంబంధించిన సమస్య. దీనిపై కమిటీలు వేసి విచారణ చేస్తానంటే కుదరదు కదా? ముఖ్యమంత్రిగారు కేంద్ర ఆరోగ్యమంత్రికి లెటర్ వ్రాసిన తరువాత ఎవరైనా వారిపై చర్య తీసుకునే ధైర్యం చేస్తారా? చేయరు కదా. డ్రగ్ కంట్రోలర్ రిపోర్ట్ వచ్చింది. ఈ విషయంలో సెల్ఫ్-కన్‌ఫెషన్ జరిగింది. ఈ బుక్‌లో అతని

ఫోటోతో సహా ఉన్నది (ఈ సందర్భంగా గౌరవసభ్యులు " బిజినెస్ వరల్డ్ " పుస్తకం సభకు చూపించారు ). ఈ పుస్తకంలో తాను చేసినట్లు ఒప్పుకున్నాడు. ఒప్పుకున్న తరువాత ప్రభుత్వం మరలా కమిటీలు వేసి కాలయాపన చేయటం అనేది ప్రజల ప్రాణాలతో ఆడుకోవటమే. కమిటీ ఎందుకు? అతనే ఒప్పుకున్నాడు కదా? ముఖ్యమంత్రిగారు కూర్చుని కంపెనీలవారితో పంచాయితీలు చేస్తే ఎట్లా?

Dr. S. ARUNA: Drug Controller of A.P. has issued a show-cause notice to the Bharat Biotech International Ltd., Action will be taken against Bharat Biotech after the report was received. 15 రోజుల్లో వారిపైన యాక్షన్ తీసుకుంటామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

SRI J.C DIWAKARA REDDY: This is more than Yeleru Scam. ఆ కంపెనీతో ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి ఉన్న సంబంధం ఏమిటి? మేడమ్, 8 కోట్లు కాదు 80 కోట్ల ప్రజలకు సంబంధించిన విషయం ఇది.

MADAM SPEAKER: Question hour is over. Now, Zero Hour, Hanumantha Rao garu, would you kindly speak.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: ఇంత ఎబ్‌రప్ట్‌గా క్వశ్చన్ అవర్ ఎట్లా క్లోజ్ చేస్తారు మేడమ్? ముఖ్యమంత్రిగారు లెటర్ వ్రాయవలసిన అవసరం ఏమిటి?

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: కమిటి వేశామని అంటున్నారు. ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు? కమిటి వేయటంవల్ల ఏమి జరుగుతుంది? ప్రజలకు మేలుజరుగుతుందా? ప్రజలకు హాని జరుగుతున్నప్పుడు ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. కాని ఆవిధంగా చేయకుండా ప్రభుత్వం జాప్యంచేస్తుంది.

డా. ఎస్. అరుణ: రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, దానికి స్పెషల్ కమిటి వేశాము. డ్రగ్ శాంపిల్స్ తీసుకోవటం జరిగింది. 15 రోజుల్లో వారిపైన చర్య తీసుకుంటామని క్లియర్‌గా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. వారికి ప్రత్యేకంగా రిపోర్ట్ కూడా పంపిస్తాను.

MADAM SPEAKER: Question Hour is over.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –2)

## ప్రకటన

## శ్రీ బి. సారయ్య అరెస్టు మరియు విడుదల గురించి

MADAM SPEAKER:- I am to announce to the House that I had received a communication from the Indian Railway Police , Kazipet, informing that Sri B, Saraiah, MLA , was arrested at 8-55 AM, on 16th September, 2001, staging a protest for shifting of Electric Loco Shed, from Kazipet to Rajahmundry, under Section 161 CrPC.

MADAM SPEAKER:- All Papers are deemed to have been laid on the Table.

## సభాసమక్షంలో ఉంచిన పత్రము

A copy of the notification in which an amendment to APSRTC Service Regulation Rules issued through G.O.Ms.No. 236. General Administration (Ser.A) Department, dt. 4-6-2001, as required under Clause-5 of Article 320 of the Constitution of India.

## 1. 2001, హైదరాబాదు నగర పాలక సంస్థల (రెండవ సవరణ) బిల్లు

SRI K.E. PRABHAKAR (Deputising the Minister for Municipal Administration) : Madam Speaker, with your kind permission, I beg to move

> "That leave be granted to Introduce The Hyderabad Municipal Corporations ( Second Amendment) Bill, 2001."

MADAM SPEAKER : Motion moved.
The Question is :

> " That leave be granted to Introduce the Hyderabad Municipal Corporations ( Second Amendment) Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was Introduced.

ఉ.10.10

## 2. 2001, ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనాల (మూడవ సవరణ) బిల్లు

SRI K.E.PRABHAKAR : (DEPUTISING THE HON'BLE MINISTER FOR M.A. & U.D.): Madam Speaker, I beg to move that :

> " That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2001. "

MADAM SPEAKER: Motion moved. The question is :

> " That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2001. "

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

MADAM SPEAKER: Now, zero hour.

## జీరో అవర్

శ్రీ కె.హనుమంత రావు (నూజివీడు) :అధ్యక్షా, ఇది చేనేత పారిశ్రామికులకు సంబంధిచిన ఇష్యూ. రాష్ట్రంలో చేనేత పారిశ్రామికులందరూ ఆకలిచావులకు గురవుతూ కుటుంబాలు కుటుంబాలు చనిపోయిన పరిస్థితి చూశాము. అయితే పత్రికాముఖంగా ప్రకటించడమే తప్ప ఈనాటికీ ఆ చేనేత పారిశ్రామికుల కుటుంబాలకు పని కల్పించలేదు. నిన్న కూడా భట్టిప్రోలులో ఒక చేనేత కార్మికుడు చనిపోవడం జరిగింది. ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంది? అలాగే ఆకలిచావుకు గురైన చేనేత పారిశ్రామిక కుటుంబానికి 25 వేల రూపాయలుఎక్స్ గ్రేషియా చెల్లిస్తామని చెప్పి కేవలం ఒక్కసారి మాత్రమే చెల్లించి మళ్లీ చెల్లించలేదు. దాని గురించి కూడా మంత్రి గారు తెలియచెయ్యాలని కోరుతున్నాను. చనిపోయిన చేనేత పారిశ్రామికుల కుటుంబాలన్నింటికి ఎక్స్‌గ్రేషియా ఈనాటికీ చెల్లించలేని పరిస్థితి ఉంది. కాబట్టి మంత్రి గారు ఈ విషయంలో ఏ చర్య తీసుకుంటారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.భూమన్న (ఆదిలాబాద్) : అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తీసుకున్న చర్యల గురించి వారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ ఎమ్.ధర్మారావు (హన్మకొండ) : అధ్యక్షా, ఇది పవర్ మినిస్టర్ గారికి సంబటంధించిన విషయం.రాష్ట్రంలో ఇప్పటివరకు కరువు పరిస్థితులు కొనసాగడం వల్ల రైతులు వేసిన పంటలు ఎండిపోయాయి. మరో ప్రక్క ప్రధానంగా తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో వేలాదిగా ఉన్న బావులు, బోరు బావులలో కేవలం రెండు నెలలు తప్ప మిగతా పది నెలల కాలంలో నీరు లేని పరిస్థితులున్నాయి. కాబట్టి బావులకు, బోరు బావులకు పవర్ బిల్స్‌పై ఎగ్జెంప్షన్ ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అదేవిధంగా మార్చి,2001 వరకు పవర్ కనెక్షన్ ఇస్తామని చెప్పి రైతుల దగ్గర నుండి పోల్స్ కోసం, మెటీరియల్స్ కోసం డబ్బు కలెక్ట్ చేయడం జరిగింది. కాని ఇంతవరకు పవర్ కనెక్షన్స్ ఇవ్వలేదు. కాబట్టి రైతులకు తక్షణమే పవర్ కనెక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

డా.ఎన్.జనార్ధన రెడ్డి: అధ్యక్షా,గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. విషయాన్ని సంబంధిత మంత్రి గారిదృష్టికి తీసుకు వెళ్లి తగు చర్య తీసుకోమని చెప్పడం జరుగుతుంది.

جناب سید سجاد - میڈیم اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت کو توجہ دلانا چاہتا ہوں کہ میرے اسمبلی حلقہ میں قلی قطب شاہ کے زمانے کا بنایا ہوا ایک عیدگاہ ساتھ گنبدوں کے پاس ہے - وہاں پر قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کے اڈمنسٹریٹر نے عیدگاہ کے اندر ٹریلس اور دوسرے چیزیں بنا رہے ہیں - اس کی وجہہ سے وہاں کے اقلیتی لوگوں میں ایک بے چینی پھیلی ہوئی ہے - قلی قطب شاہ کے آفیسر نے جو وہاں پر حرکت کر رہے ہیں اس کی وجہہ سے حکومت کی بدنامی ہو رہی ہے - میڈیم اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت کو توجہ دلانا چاہتا ہوں کہ وہاں پر جو غیر مجاز طور پر تعمیر کا کام چل رہا ہے - اس کی وجہہ سے اقلیتی لوگوں کی دل آزاری ہو رہی ہے - میں حکومت سے یہ خواہش کرتا ہوں کہ اس غیر مجاز تعمیرات کو فوری روک دیں ورنہ مجلس اتحادالمسلمین پارٹی اس کے لئے خود احتجاج کریگی - حکومت اس کام کو اپنے طور پر بند نہیں کریگی تو میں خود بحیثیت رکن اسمبلی اس کام کو رکوا دونگا اس کی تمام ذمہ داری ہم پر نہیں ہوگی بلکہ تمام تر ذمہ داری حکومت پر ہوگی-

శ్రీ కె.విజయరామా రావు: మేడమ్ స్పీకర్, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. ఆ విషయాన్ని మునిసిపల్ శాఖ మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నేను ప్రస్తావించబోయే అంశం ఏమిటంటే ఆంధ్రప్రదేశ్ మహిళా సంక్షేమ మండలికి సంబంధించిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. కనీస పద్ధతులుకూడా పాటించని పరిస్థితి ఉంది. ఈ సంస్థను 1954లో స్థాపించినప్పటి నుండి ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుండి ఎంతో కొంత డబ్బులు వస్తున్నాయి. ఆ డబ్బుతో అణగారిన వర్గాలకు చెందిన మహిళకు ఆర్థిక సహాయం జరుగుతున్నది. 14.10.1994న శ్రీమతి టి.వెంకటరత్నం గారు ఛైర్మెన్‌గా వచ్చిన తరువాత ప్రతి ఏటా కోటి రూపాయల చొప్పున వారికి సంబంధించినబినామీ పేర్లతో డబ్బు డ్రా చేశారు. ప్రత్యేకించి ఈ విషయంలో నిధులు విడుదలకు సహకరించలేదనే నెపంతో ఆ సంస్థ కార్యదర్శి సూర్యావతిని సస్పెండ్ చేయడం జరిగింది. ఆ విషయంలో హైకోర్టు స్టే ఉత్తర్వులను కూడా ఖాతరు చేయలేదు. అదేవిధంగా నాచారంలోని లక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకులో కోటి రూపాయలు వేస్తే 30 లక్షల రూపాయలు కూడా రాలేదు. ఆమె టర్మ్ 1999 నాటికే పూర్తయిపోయినా ఇంకా కొనసాగిస్తున్నారు. కంచే చేను మేసినట్లుగా ఉంటే ఇక రాష్ట్రంలోని మహిళలకు ఏవిధంగా న్యాయం జరుగుతుంది? ఈ విషయంలో వాస్తవాలు పరిశీలించి తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి జె.లక్ష్మి పద్మావతి:అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. కన్సర్న్డ్ మినిస్టర్ గారికి చెప్పడం జరుగుతుంది.

డా.డిశివరామ్ (కందుకూరు) : మేడమ్ స్పీకర్ హోం శాఖ మంత్రి గారికి సంబంధించింది. ఇది చాలా హృదయ విదారకమైన సంఘటన తమ దృష్టికి తీసుకువస్తున్నాను. హోం మినిస్టర్ గారు ఇప్పుడు లేరు వారు దీనిని సునిశితంగా పరిశీలించి చర్య తీసుకోవలసిన అవసరముంది. క్లారా చౌదరి అనే అమ్మాయి నా నియోజకవర్గంలోని శాకవరం నుండి ఒంగోలుకు వచ్చి అక్కడ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూలులో చదువుతోంది. all of a sudden she is missing. ఆ అమ్మాయి ఒంగోలుకు కొత్త. అక్కడ లోకల్ పరిచయాలు కూడా లేవు. ఒక సంవత్సరమయింది. మొదట పోలీసులు కేసు టేకప్ చేశారు. తరువాత సీబీసీఐడికి ఇచ్చారు కాని ఆ అమ్మాయి ఏమైందో సంవత్సరం దాటి పోయినా తెలియలేదు. కనీసం ఆ అమ్మాయి శవాన్నైనా తీసుకువచ్చి అప్పగించివుంటే ఆ తల్లిదండ్రులు ఒక ఏడుపు ఏడ్చి ఊర్కుండేవారు. సంవత్సరం దాటిపోయినా ఆ అమ్మాయి ఆచూకి గురించి అతీగతీ లేదు.అప్పట్లో ఆ కేసుకు సంబంధించి ఒక పోలీసు అధికారి కొడుకుపై కేసు పెట్టి వెంటనే అరెస్ట్ కూడా చేయడం జరిగింది. అయితే అతడిని బెయిల్ దొరికేంతవరకు కస్టడీలో వుంచి తరువాత వదిలేశారు. ఆ తరువాత ఆ కేసుకు సంబంధించి లోకల్ పోలీసులకు ఎన్నో పిటిషన్లు కూడా ఇవ్వడం జరిగింది. కాని ఇంతవరకు ఏ విధమైన చర్యా తీసుకోలేదు. కనీసం మీ ద్వారానైనా ఈ కేసుకు సంబంధించిన పరిష్కారం దొరుకుతుందేమోనని ఆశిస్తున్నాను. ఆ అమ్మాయి తండ్రి ఒక మిడిల్ క్లాస్ రైతు. వారి పరిస్థితి హృదయవిదారకంగా ఉంది. కాబట్టి దీని మీద వెంటనే తగు చర్య తీసుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.విజయరామా రావు: అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. హోంశాఖ మంత్రి గారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ల తగిన చర్య తీసుకోవలసిందిగా కోరడం జరుగుతుంది.

శ్రీ బి.దుర్గాప్రసాద రావు (గూడూరు) : అధ్యక్షా, గూడూరు రైల్వే స్టేషన్ అటు మద్రాసు ఇటు తిరుపతి వెళ్లే రైళ్లకు ముఖ్యమైన జంక్షన్. అక్కడ డబుల్ లైన్లతో కూడిన ఫ్లై-ఓవర్ కావాలని ప్రజలు కోరడంతో రైల్వే వారు ఒక కోటి ఇరవై లక్షల రూపాయలతో ఆ ఫ్లై-ఓవర్‌ను శాంక్షన్ చేసి ఆ డబ్బును బడ్జెట్‌లో కూడా అలొకేట్ చేయడం జరిగింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం యొక్క షేర్‌ను విడుదల చేయవలసివున్నది. ఆ ఫ్లై-ఓవర్ నిర్మాణం పూర్తికాకపోవడం వల్ల అక్కడి ప్రజలు ఆందోళన

చెందుతున్నారు. అందుచేత రాష్ట్రప్రభుత్వం యొక్క వాటా మొత్తం వెంటనే మంజూరు చేయవలసిందిగా సంబంధిత మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.విజయ రామా రావుః అధ్యక్షా, గౌ.సభ్యులు చెప్పిన విషయాన్ని పరిశీలించి తగు చర్య తీసుకోవడం జరుగుతుంది.
ఉ 10.20

SRI K.R.SURESH REDDY: Madam Speaker, I am on a point of clarification. During the last session ఈ జీరో అవర్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్ గురించి చెబుతూ, you have also given a direction to the Government that మంత్రివర్యులు నోట్ చేసుకోవడమే కాకుండా పదిహేను రోజుల్లో ఆ సంబంధిత సభ్యునికి జవాబు పంపించాలని చెప్పారు. కాని దురదృష్టవశాత్తు మీ డైరెక్షన్స్‌ను ఇంప్లిమెంటు చేయడంలో జాప్యం జరుగుతోంది. ఈ హౌస్‌లో కొంతమంది మినిస్టర్స్ ఎస్యూరెన్స్ ఇస్తూ ఈ సెషన్ లోపల సమాధానం చెబుతాం, సమాచారం ఇస్తామని పోయిన సెషన్‌లో చెప్పారు. అది కూడా ఇంప్లిమెంట్ కాలేదు. ఈ విషయాన్ని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాం . So we request you to reiterate the direction once again to the cabinet. ఈ జీరో అవర్ యొక్క శాంక్టిటీ ని కాపాడడానికి మళ్లీ ఒకసారి కేబినెట్ మినిస్టర్‌కు పదిహేను రోజుల్లో సంబంధిత సభ్యులకు కావలసిన సమాచారాన్ని పంపించవలసిందిగా డైరెక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. I request you to kindly issue one more direction to the Government.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్) ః ఈ మంత్రులకు స్పీకర్‌గారన్నా, ఛైరన్నా రిగార్డ్, రెస్పెక్ట్ ఏమీ లేవు, దురదృష్టం, ఏమి చేస్తాం .

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డిః అధ్యక్షా, ఇంత చెప్పినా అక్కడ ఎవ్వరూ లేరు, స్పందించడం లేదు.

SRI K.VIDHYADHARA RAO: It is a fact that a direction has been given. In one incident, my own department committed a delay. I have taken action against the department officials for not immediately sending answer to Sri D.Nagender, Hon'ble Member. I will draw the attention of my colleague Ministers and see that in future such delays will not take place.

## అర్జీల సమర్పణ

శ్రీ సున్నం రాజయ్యః అధ్యక్షా, ఉస్మానియా యూనివర్సిటీలో ఎస్‌సి, ఎస్‌టి లకు చెందిన బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయడంలో జాప్యం జరుగుతోంది. దీని వల్ల దళితులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. కావున దయచేసి ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఈ పిటిషన్‌ను మీకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు.)

SRI YOUNUS SULTAN (Khammam) : Madam Speaker, there has been a written answer for my question for sanctioning of house .....

MADAM SPEAKER: Please take your seat. The House is adjourned for ten minutes for tea break .

(Then the House adjourned at 10.22 a.m., for tea break)

----

( సభ తిరిగి ఉ.10.40కి సమావేశమైంది.)

(శ్రీ ఎమ్.వి.కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

CHAIRMAN: Now let us take up first 304 - Implementation of Family planning Programme in the State.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

## 1. రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం అమలు గురించి

శ్రీ కె. కోటేశ్వరరావు (మధిర) : అధ్యక్షా, స్వతంత్ర భారత దేశంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము. ఆ అభివృ ద్ధి కార్యక్రమాలన్నింటికి రాష్ట్రంలోనూ,దేశంలోనూ జనాభా పెరుగుదల అవరోధంగా నిలుస్తున్న సంగతి మనందరికీ తెలిసిన సత్యమే. ఈ యాభై సంవత్సరాలలో అన్ని రంగాలలో సాధించిన అభివృద్ధికంటే జనాభా పెరుగుదలే ఎక్కువని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అభివృద్ధి ఆశించిన స్థాయిలో రావాలంటే జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టాలి. జనాభా పెరుగుతూ ఉంటే ఆశించిన సత్ఫలితాలను,అనుకున్న లక్ష్యాలను చేరుకోలేని పరిస్థితులు వస్తాయి. సంక్షేమ కార్యక్రమాలలో అనుకున్న ఫలితాలు రావు. అభివృద్ధి రంగంలో ఫలితాలు రావాలనుకున్నా రావు. భారతదేశంలోని 30కోట్లప్రజానీకంలో ముక్కోటి ఆంధ్రులమని అందరికీ తెలుసు. రాను రాను చైనాతోపాటు మన జనాభా పందకోట్ల జనాభా కలిగిన దేశంగా ప్రపంచదేశాల లెక్కలలో ఉందని మనకు తెలుసు. ముక్కోటి ఆంధ్రులుగా ఉన్న ఆంధ్రులు ఈనాడు ఏడుకోట్ల అరవై లక్షల మందికి చేరుకున్న సంగతిని మనం చూశాము. అందుకని జనాభా రేటుని తగ్గించవలసిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉన్నది. ఈ కార్యక్రమాన్ని సామాజిక కార్యక్రమాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రతి పౌరుడు ఆలోచన చేసినప్పుడే మనం కావలసిన ఫలితాలను చేరుకోగలుగుతామనడంలో సందేహంలేదు. ఈ యాభై సంవత్సరాలలోప్రభుత్వ కార్యక్రమంగా భావించే పరిస్థితిలో ఉన్నామని గుర్తు చేస్తున్నాను. దీనిని సామాజిక కార్యక్రమంగా, సామాజిక ఉద్యమంగా తీసుకున్నట్లయితే సత్ఫలితాలు ఏనాడో వచ్చేవి. రాజకీయ పార్టీల కార్యక్రమాలలో ఈ కార్యక్రమాన్ని ఒక అంశంగా తీసుకోగలిగినట్లయితే మంచి ఫలితాలు సాధించడానికి కృషి చేయగలిగినట్లయితే , ఫలితాలు భిన్నంగా ఉండేవి. కాని ఈ నాడు మనతోపాటు అనేక స్వచ్ఛంద సంస్థలు, ఆర్గనైజేషన్సు సక్రమంగా నిర్వర్తించకపోవడం దురదృష్టకరం . ముఖ్యమంత్రిగారు జనాభా విధానం గురించి ఆలోచన చేయవలసిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో జనాభా నియంత్రణ గురించి చేసిన కార్యక్రమాలను ఒకసారి చూస్తే అనేక కార్యక్రమాలను చేయవలసిన అవసరం ఉన్నది. ఇన్‌ఫాంట్ మోర్టాలిటీని తగ్గించవలసిన అవసరం ఉన్నది. తల్లుల ఆరోగ్యాన్ని

కాపాడవలసిన అవసరం ఉన్నది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వసతి సౌకర్యాలను పెంపొందించవలసిన అవసరం ఉన్నది. అలాగే అన్ని సౌకర్యాలను వారి దగ్గరకు తీసుకురావలసిన అవసరం ఉన్నది. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరంగా అందరిని జాగ్రు తపరిచే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టపడుతుందనడంలో సందేహం లేదు. నిత్యం 285 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తెరిచి ఉండే వాటిని 400స్థాయికి తీసుకువెళ్లడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఆ విధంగా కార్యక్రమాలు చేస్తూ ఉంది. వైద్యం ఎప్పుడూ అందుబాటులో ఉంచడానికి చూస్తూ ఉంది. భారతదేశంలో ఆంధ్రరాష్ట్రం ఎక్కువగా ఈ కార్యక్రమాలలో కృషి చేస్తుందని, జూలై నాలుగవ తేదిన జరిగిన వైద్య శాఖామంత్రుల సమావేశంలో భారత ప్రభుత్వం ప్రశంసించిన సంగతి గుర్తు చేస్తున్నాను. దానికి కావలసిన మెడికల్ ఎడ్యుకేషన్ ,సంక్షేమ కార్యకలాపాల పరంగా మనం ఎక్కువ స్థాయిలో చేయవలసిన అవసరం ఉన్నది. దీని గురించిప్రచారం చేస్తున్నాము. ఈ ప్రభుత్వానికి దీని గురించి ఒక నిర్దిష్ట లక్ష్యం ఉంది. విజన్ 2020లో ఏమిచెబుతున్నామో, ఆ విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టడం వల్ల కొన్ని సత్ఫలితాలు సాధించడానికి వీలు పడిందని మనవి చేసుకుంటున్నాను.

ఈ సంవత్సరం ఏడు లక్షల తొంబై అయిదు మందికి కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేశారు. ఈనాడు ప్రభుత్వ పరంగా మెడికల్ ఎడ్యుకేషన్‌లో ఎక్కువ స్థాయిలో చర్యలు తీసుకుంటున్నాము. ఆసుపత్రులలో కాన్పులు చేయించుకున్న వారికి రు. 300లు ఇస్తున్నామనే విషయం అందరికీ తెలియ చెప్పడానికి ప్రభుత్వపరంగా అనేక చర్యలు తీసుకుంటున్నాము. వైద్యసౌకర్యాలను పెంచడానికి ఏర్పాట్లుచేస్తున్నాము. ఇంకా నలభై శాతం మంది మహిళలు, అభివృద్ధి చెందిన వైద్యసౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని గమనించలేని స్థితిలో ఉన్నారు. ఈ ఉద్యమంలో వారిని కూడా భాగస్వామ్యులుగా చేయడానికి అనేక కార్యక్రమాలను చేస్తున్నాము. ఆంధ్రరాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా పయనింపచేయడానికి కుటుంబ నియంత్రణ కార్యక్రమం సరిగా అమలు చేయవలసిన అవసరం ఉన్నది. ఈ మధ్య రాజకీయంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. ముగ్గురు పిల్లల కంటే ఎక్కువ పిల్లలున్నవారు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేదనే నిర్ణయం చేశాము. అలాగే పొరుగు రాష్ట్రాలు సైతం చేస్తున్నాయి. రాజస్థాన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలలో , సహకార సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేదని అన్నది. మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వాలు ఈ సంధర్భంగా ఇంకొన్ని కార్యక్రమాలు తీసుకొన్నటువంటి పరిస్థితి ఉంది. యుక్తవయస్సు రానిదే వివాహాలు చేసుకున్న వారు ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులని అనే నియమ నిబంధనల దిశగా ఈనాడు ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయన్న సంగతి మనం చూస్తున్నాము. వీటిని నిర్థిష్టంగా అమలుచేయవలసిన పరిస్థితి వచ్చింది.

వేసెక్టమీ, ట్యూబెక్టమీ అనే ఆపరేషన్లు చేస్తున్నారు. వాటి మీద కొంతమందికి కొన్ని అపోహలున్నాయి . కొన్ని ఆపరేషన్ల వల్ల మగవారికి ఇబ్బంది ఉందని, కొన్ని ఆపరేషన్లు ఆడవారికి మేలని అనేక విధాలుగా ఆలోచన చేస్తున్న పరిస్థితులున్నాయి. దాని మీద సవివరమైన కార్యక్రమాలు చేపట్టి , తేడాలు లేవని, మగవారికి కూడా ఎక్కువ స్థాయిలో ప్రచారం చేయవలసిన అవసరం ఉన్నది. కేరళలో జననాల రేటు 18.2శాతం ఉంది. ఆంధ్రరాష్ట్రం రెండు సంవత్సరాలుగా చేస్తున్న కృషి ఫలితంగా మన రాష్ట్రం లో జననాల రేటు 22.2 శాతానికి వచ్చింది. మన రాష్ట్రం కేరళ రాష్ట్రానికి దగ్గరగా వచ్చింది. మనం ఇంకా అనేక కార్యమ్రాలు చేయవలసిన అవసరం ఉన్నది.

ఉ.10.50

ఇది ఒక సామాజిక ఉధ్యమంగా ఆలోచించి, చేయగలిగినప్పుడు ప్రభుత్వం లక్ష్యం చేరుకోవడాటనికి అవకాశం వుంటుంది . మనవంతు కార్యక్రమంగా అందరూ సహకరించి, రాజకీయాలకు అతీథంగా కార్యక్రమం చేపట్టవలసిన అవసరం వుంది . రాజకీయ పార్టీల కార్యక్రమాలలో ఏదో ఒక కార్యక్రమంగా వుండాల్సిన అవసరం వు ందని ఆలోచన చేసినప్పుడు సత్ఫలితాలు తప్పకుండా మనం ఆశించిన రీతికంటె ఎక్కువగా వుంటాయి . దీనిని సామాజిక ఉధ్యమంగా తీసుకోవలసిన అవసరం వుంది అని మరొక్కసారి నొక్కి చెప్పాలి .ఇది అందరి బాధ్యత – సమిష్టి బాధ్యత – సామాజిక బాధ్యత . అక్షరాస్యత కార్యక్రమంకూడా ఒక పెద్ద సామాజిక బాద్యత . సమిష్టి బాధ్యత . అందరు చేయగలిగినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి

. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు చెప్పిన కార్యక్రమాల వల్ల ఈ స్వయం సహాయక గ్రూపులు ద్వారా అక్షరాస్యత పెంపొంధించడానికి తీసుకున్న అనేక కార్యక్రమాలలో ఈనాడు చూస్తే మంచి ఫలితాలు కాకుండా వృద్ధిరేటు అక్షరాస్యతలో సాధించాము . అక్షరాస్యత ఎప్పుడు అయితే పెంపొంధించగలుగుతామో, తప్పకుండా ఆశించిన ఫలితాలు కుటుంబ నియంత్రణ లో వుంటుంది . ఇందులో సందేహం లేదు . అందుకని ఈ కార్యక్రమాలను ఈ విధంగా తీసుకపోయి అంధ్ర రాష్ట్రం భారతదేశంలో ఈనాడు మిగతా రాష్ట్రాలకు , పెద్ద రాష్ట్రాలకు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అన్నిటిని ఆదర్శవంతంగా వుంటుంది . ప్రాథమిక స్థాయిలో ఆరోగ్య వైద్య సౌకర్యాలు కల్పించినప్పుడు జనాభాను తిగ్గించడానికి కొస్త వసతులు ఏర్పాటు చేయడం , ఒక వైద్య విధానాన్ని వారికి తెలియచేయాలి . అక్షరాస్యతను పెంపొంధించాలి . ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టాలి . 2020కి అనుగుణగా ఇట్లా కార్యక్రమాలు చేస్తే జనాబా 8 కోట్లు పెరుగకుండా నివారించవచ్చు . ఆంధ్రరాష్ట్రంలో అన్ని నిర్దుష్ట లక్ష్యాలు , ఈ కార్యక్రమాలు చేసినట్లయితే, అర్థం అవుతుంది . ఆ నిర్దుష్ట లక్ష్యాలు 2020 లో తప్పకుండా సాధించగలుగుతామని ఈనాడు అర్థం అవుతున్నది . ఈ కార్యక్రమాన్ని తీసుకోవాలి . జనాభా 8 కోట్లకు మించకుండా ఈ నిర్దుష్ట కార్యక్రమాలు అమలుచేయడంలో కృతకృత్యులం అవుతామని మరొక్కసారి మనవి చేస్తున్నాను . ఈ కార్యక్రమాలను మనమందరం ముందుకు తీసుకుపోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను – జై హింద్ .

**శ్రీ పి . జగన్‌మోహనరావు (బొబ్బిలి) : అధ్యక్షా, ఫ్యామిలి ప్లానింగు ప్రోగ్రామ్ అనేది చాలా ముఖ్యమైనది . ఇది భారతదేశంలో ఎంతో అవసరం అయిన కార్యక్రమం . నేను వైద్య విద్యార్థిగా వుండగానే ఆరోజులో , పాపులేషన్ ఎక్సప్లోషన్ బాంబుగా ఆరోజు చిత్రీకరించడం జరిగింది . అంటె ఈనాడు మనం సాధిస్తున్న అభివృద్ధి అంతా లక్ష్యాలను పెట్టుకుని , అభివృద్ధి సాధించడానికి జనాభాను నివారించవలసిన అవసరం చాలా వుంది . దీనికోసం భారత ప్రభుత్వం ఎనో విధాలుగా కృషి చేస్తూ, అన్ని రాష్ట్రాలయొక్క సహకారంఅంధించి , అన్ని రాష్ట్రాలలో ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాలని, ఎనో విధాలుగా కోరడం జరిగింది . మన రాష్ట్రంలో కుడా అనుకున్నదానికంటె ఎక్కువ సాధిస్తున్నాము . ఇంకా సాధించవలసి వుంది . ఇంకా నివారించవలసిన అవసరం చాలా వుంది . 1989– 94 సంవత్సర కాలంలో, శ్రీ జనార్దనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా, శ్రీమతి కుతూహలమ్మ Medical & Health మంత్రిగా వున్నప్పుడు, కుటుంబ సంక్షేమ కార్యక్రమాన్ని ఒక ఆర్థిక కార్యక్రమాన్ని మొదలు పెట్టింది . దానిని ఈనాడు కేంద్రప్రభుత్వమే తీసుకుని దేశంలోని అన్ని రాష్ట్రాలలో శ్రీ రోశయ్యగారు Medical & Health Minister గా ఉన్నప్పుడు అమలు చేస్తున్నది . ఆరోజుల్లో 300 కోట్లతో ప్రపంచబ్యాంకు నుంచి అప్పు తీసుకుని అన్ని హాస్పిట ల్స్‌ను కూడా అప్‌గ్రేడ్ చేసి, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కూడా అదనపు భవనాలను నిర్మించడం జరిగింది . ఈరోజున కొన్ని హాస్పిటల్స్‌లో కనీస సదుపాయాలు లేవు . భవనాలు లేవు . 300 పడకలు ఆసుపత్రి చేశారు . అందులో గాజు, కాటన్‌కూడా లేదు . స్వచ్చంధ సంస్థలు అక్కడికి వచ్చి ఈ గాజు కాటన్ ఇవ్వడం జరిగింది . ఇది చాలా దురదృష్టకరమైన విషయం . పిహెచ్‌సిలుగాని, హాస్పిటల్స్‌గాని, Commissionrate హాస్పిటల్స్‌గాని, మందులు Equipment
గురించి శ్రద్ధ తీసుకోండి? లేనిచో చాలా ప్రమాదకరంగా వుంటుంది . చాలామంది డాక్టర్సు కూడా ఇవన్ని చెప్పారు . గుంటూరులో ఒక డాక్టరును జైలులో పెట్టారు . ఫ్యామిలి ప్లానింగు ఆపరేషన్ చేస్తే అక్కడ ఒకరు చనిపోయారు . అతని మీద చాలా తీవ్రమైన చర్య తీసుకోవడం జరిగింది . కోర్టులో వారిని శిక్షించడం జరిగింది . ఒక వైద్య వృత్తిలో వున్న వారిగా డాక్టరుగా, నాకుతెలిసి ఆపరేషన్ చేయడంలో తప్పు వుండవచ్చు . ఆవ్యక్తి చనిపోవడానికి కారణాలు ఏమిటి, ఆ వ్యక్తి పరిస్థితి ఏమిటి, క్షుణ్ణంగా తెలుసుకొని ఇంకా దాని మీద మనం తగిన చర్య తీసుకోవాలి . చాలా మంది డాక్టర్సు మోరల్‌గా చాలా దెబ్బ తిన్నారు . ఈ కార్యక్రమం నూటికి నూరుపాళ్లు అమలు చేస్తుంటె, మా మీద ఇటువంటి చర్య తీసుకోవడం జరిగిందని చాలా వరకు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది . ఇప్పుడు వున్న పిహెచ్‌సిలో ఫిమేల్ వర్కర్స్ నూటికి నూరు శాతం ఉన్నారు . కాని మేల్ వర్కర్స్ లేరు . దీని మీద ప్రభుత్వం సరైన చర్య తీసుకోకుంటె, ఈ కార్యక్రమం దెబ్బతినే అవకాశం

** An asterisk mark before the name indicates confirmation by the Member

వుంది . గర్భిణి స్త్రీలకు కేంద్రం ఇచ్చే ఆర్థిక సహాయం రాష్ట్రప్రభుత్వం సకాలంలో ఇవ్వడం లేదు . 1000 మంది దరఖాస్తు చేసుకుంటున్నారు . 150 మందికి లభిస్తుంది ఇది చాలా ఇబ్బందిగా వుంది . పోస్టుమార్టిమ్ చేయడానికి డాక్టర్సు లేరు . దీని మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలి . ఈనాడు చాలా మంది పట్టణ ప్రాంతాలలో వున్నవారు వేసక్టమీ ఆపరేషన్ చేసుకోవడం జరిగింది . తమకు తెలుసు. గ్రామీణ ప్రాంతాలలో వేసక్టమీ కుడా ఆపరేషన్ చేసుకోవాలంటె, వైద్య సౌకర్యాలు లేవు . వారికి వైద్య సహాయం కావాలంటె, ప్రజలు వంద, రెండువందల మైళ్ల దూరం నుంచి వచ్చే పరిస్థితి వుంది . ఈనాడు సమర్థవంతముగా ఈ కుటుంబనియంత్రణ కార్యక్రమం అమలు చేయాలంటె కనీసం డివిజన్ స్థాయిలో పాత తాలూకా హాస్పిటల్‌లో చిల్డ్రన్ స్పెషలిస్టును వేయాలి . కనీసం ఒక్కొక్క PHC లో ఒక గంట చిల్డ్రన్ స్పెషలిస్టు ఉంటే ఏర్పాటు చేయాలి . ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రాయితీలను సేవలను కల్పించినట్లయితే ఈ కార్యక్రమం చేయగలుగుతాము . ఈనాడు స్టాటిస్టికల్ డేటా ముఖ్యమంత్రిగారు ఇస్తున్నారు . 18 గంటలు పని చేస్తున్నాను అన్నారు . లక్ష్యాన్ని సాధిస్తాను అంటున్నారు . కాని నా ఉద్దేశ్యం వారి బడ్జెట్ కేటాయింపులో ఈ Family Welfare Programme కు తగిన వంతు బడ్జెట్ ను కేటాయించకపోతే అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోలేకపోవడానికి కారణం ఈయొక్క విపరీతమైన జనాభా పెరుగుదల అవుతుందని మనవిచేస్తున్నాను .

ఉ. 11.00

కాబట్టి ఈ విభాగానికి ఇవ్వవలసిన ప్రాధాన్యత తప్పకుండా ఇవ్వవలసిందే. చాలా చోట్ల పి.హెచ్.సిల నిర్మాణం సరిగ్గా జరగడం లేదు. బోధన్‌లో ఇప్పుడు గల స్థానంలో30 బెడెడ్ హాస్పటల్ కట్టాలంటే, ప్రజలు ముందుకు వచ్చి ప్రక్కనే 5 ఎకరాల స్థలం ఇచ్చారు. ఆ స్థలంలో ఆ నిర్మాణం జరగాలి. బోధన్ నియోజక వర్గం, నబీపేట మండలం. ఇటువంటి నిర్మాణం ఊరికి దూరంగా జరగడం వల్ల ప్రజలకు అసౌకర్యంగా ఉంది. హాస్పటల్ అనేది ప్రజలకు అనుకూలమైన స్థలంలో ఉండాలి. ప్రజలు స్థలం డొనేషన్ ఇస్తారనో, ఏ కారణం చేతనయినా ఊరికి దూరంగా కడితే ప్రజలు దాని వల్ల లాభం పొందలేరు. అది కూడా మీ దృష్టికి తెస్తున్నాను. డాక్టర్లు కష్టపడి టార్గెట్ పెంచాలంటే, 120 శాతం, 130 శాతం, 160 శాతం వరకూ సాధంచి ఫ్యామిలీ ప్లానింగ్ లక్ష్యాన్ని అధిగమించి, పని చేస్తున్నారు. అటువంటి వారికి ఇన్సెంటివ్స్ ఇవ్వాలి. గతంలో మా ప్రభుత్వం ఉండగా ఇచ్చాము. కానీ ఇప్పుడు పట్టించుకోవడం లేదు. అవార్డ్స్ జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, కేంద్ర స్థాయిలో ఉంటేనే డాక్టర్లు మరింత కష్టపడి పని చేసే అవకాశం ఉంటుంది. మా బొబ్బిలి నియోజక వర్గం గురించి చెప్పాలంటే, 160 శాతం వరకూ కూడా 2000-01లో సాధించాము. ఆ టీమ్ ఆఫ్ డాక్టర్స్‌ను అభినందించాలి. కానీ దాని విషయం అతీగతీ లేదు. విజయనగరం జిల్లాలో 165 శాతం సాధించాము. దానిపై కూడా ఏ చర్చా లేదు. తప్పకుండా ఆ రకంగాప్రోత్సాహకాలు అమలు చేయాలి కార్యక్రమాలను అమలు చెయ్యాలి. ఉన్న పి.హెచ్.సిలను అప్‌గ్రేడ్ చేసి అన్నిటిలో సక్రమంగా మందులు ఇవ్వాలి. గర్భిణీ స్త్రీలకు చేసే ఆర్థిక సహాయం, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారు ఆపరేషన్ చేయించుకుంటే ఇచ్చే ఆర్థిక సహాయం ఇంకా బాగా పెంచాలి. ఇందుకు గాను కేటాయింపులు జరగాలి. డాక్టర్స్‌కు ఇన్సెటివ్స్ ఇవ్వాలి. చిన్న పిల్లల డాక్టర్లను పోస్ట్ చెయ్యాలి. తగిన శ్రద్ధ తీసుకుంటే ఇంకా ఎఫెక్టివ్‌గా మన రాష్ట్రంలో కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు అమలు చెయ్యడం జరుగుతుంది. వేసక్టమీ ఆపరేషన్స్ మీద ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. ట్యూబెక్టమీ ఆపరేషన్స్ కంటే వేసక్టమీ ఆపరేషన్స్ చాలా సులభము. కాంప్లికేషన్స్ తక్కువగా ఉంటాయి. దురదృష్టం ఏమంటే ఈ రాష్ట్రంలో, ట్యూబెక్టమీలు ఎక్కువ అవుతున్నాయి. వేసక్టమీలు తక్కువ అవుతున్నాయి. ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాలి. ప్రభుత్వం ఈ శాఖకు పూర్తి మద్దతునిస్తూ, కేటాయింపులు కూడా ఎక్కువ చేసి సంక్షేమ కార్యక్రమాలకు బాగా చేస్తే, తప్పకుండా ఈ విషయంలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించవచ్చు. నా కంటే ముందు మాట్లాడిన వారు రాజకీయాలకు అతీతంగా ఈ విషయంలో శ్రద్ధ చూపాలని అన్నారు. నిజమే. ప్రతి ఒక్కరు బాధ్యత వహించి కార్యక్రమాలు చెయ్యాలి. బొబ్బిలి హాస్పిటల్‌లోఅడ్వయిజరీ కమిటీ ఛైర్మన్‌గా ఈ కార్యక్రమం 100% అమలు పరుచుటలో నేను దృఢ నిశ్చయంతో ఉన్నానని మనవి చేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ, నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, కుటుంబ నియత్రణకు సంబంధించిన విషయంలో పాప్యులేషన్ కంట్రోల్ అనేది ఒక టార్గెట్‌గా నిర్ణయం చేసి, దానిని అచీవ్ కావాలని కొన్ని నిబంధనలు పెట్టడం వల్ల, జరిగే పరిస్థితి లేదని ఆలోచించాలి. కొంత వరకూ టార్గెట్ అనేది ఉపయోగించినా, దాని వల్ల అనేక అనర్థాలు వస్తాయి. రెండు సార్లు ఆపరేషన్స్ చేయించుకున్న వారు, వయసు పైబడి అవసరం లేకపోయినా చేయించుకునే వారిని చూస్తున్నాము. దాని వల్ల కొంత నష్టం వస్తుంది. కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్‌కు సంబంధించి గ్రామ పంచాయతీలకు కొన్ని నిధులు ఇవ్వడానికి, దానిని నిర్వహించడం కోసం, దానికి సంబంధించిన విధగా ఉపయోగపడే పరిస్థితి ఉండాలి. ప్రత్యేకంగా జనాభా పెరుగుదలకు కారణం గ్రామాలలో మూఢవిశ్వాసం. నారు పోసిన వాడు నీరు పొయ్యడా అనేది ఉంది. భగవంతుని ద్వారా వచ్చిన నారు అనీ,కనుక భగవంతుడే నీరు పోస్తాడని అంటారు. ప్రత్యేకంగా ఈ విధమైన మూఢ నమ్మకాన్ని తొలగించవలసిన అవసరం ఉంది. దానికి తోడు కొన్ని విషయాలు గమనిస్తే, మరొకటి పేదరికం. గ్రామాలలో పిల్లలే ఆస్థి అనుకుంటారు. వారు అక్కడా, ఇక్కడా పని చేస్తే కడుపు నిండుతుందని, జీవనం గడుస్తుందని అనుకునే పరిస్థితి ఉంది. దారిద్ర్యమే ఇందుకు కారణం. కనుక దీనిని నిర్మూలించవలసిన అవసరం ఉంది కదా? దానికి తోడు చిన్నపిల్లల మరణాలు తగ్గించలేకపోతున్నాము. గణాంకాల ద్వారా తగ్గి ఉండవచ్చును. ఎక్కడ చిన్న పిల్లల మరణాలు తగ్గాలో అక్కడ తగ్గడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో పుట్టిన పిల్లలకు వైద్యం దొరకడం లేదు. అది కూడా కొంత కారణం. ఈ విషయాలు ఆలోచించవలసిన అవసరం ఉంది. మెరుగుపరచాలి. సి.ఎం.ఇ.వై, డ్వాక్రా వంటి కార్యక్రమాలలో రివాల్వింగ్ ఫండ్ కోసం, స్కాలర్‌షిప్స్ విషయంలో, ఉద్యోగ అవకాశాల విషయంలో, భూములు పంచి ఇచ్చేటప్పుడు, ఇళ్ల స్థలాల పట్టాల విషయంలో ఇద్దరు పిల్లల నిబంధన పెట్టడం అది రాజ్యాంగానికి వ్యతిరేకం అవుతుంది. మనం ఇచ్చేది ఇవ్వకుండా, ప్రజలలో అపోహలు తొలగించకుండా, ఇటు వైపు నుంచి ప్రయాణం చేసే కార్యక్రమం ఉంటే, ఏ రకంగా ఉంటుందంటే – చాంతాడు అమ్మడం లేదని బావి మూసివేసినట్లుగా ఉంటుంది కదా? ప్రభుత్వం చెయ్యవలసింది ఏమిటి, ఏ విధంగా నిధులు కేటాయించాలి, ఏ విధంగా ప్రజలను చైతన్యం చెయ్యాలి అనేది చెయ్యాలి. అది ఆలోచించాలి. ఈ ' కైరో 'డాక్యుమెంట్‌కు సంబంధించి ప్రక్కకు పెట్టడం సరైనది కాదు. దానిని ప్రక్కకు పెట్టడం వల్ల నష్టం జరుగుతుందని ఆలోచించాలి. అనేక రకాల చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం తమ రిప్లయ్‌లో చెప్పింది. ఎ.ఎన్.ఎం లు రాత్రి పగలు కష్టపడుతున్నారని అంటారు. ఎన్ని వేకెన్సీలు ఉన్నాయి ఇంకా అనేది చూసుకుంటే, ఎందరు డెప్యుటేషన్ మీద పోతున్నారనేది చూసుకుంటే తెలుస్తుంది. దీని వల్ల గర్భిణీ స్త్రీలకు,శిశువులకు తగిన సౌకర్యాలు దొరకడం లేదు. ఆ విధంగా ఆలోచించాలి. చిన్న ఉదహరణ. నా నియోజక వర్గంలో రెండు హాస్పటల్స్ పాములపాడు, నక్రికల్‌లలో తప్ప, మిగతావి పి.హెచ్.సిలు. క్రొత్త భవనాలు చాలా బాగా ఉన్నాయి, వసతి సౌకర్యం ఉంది. కానీ లేనిది డాక్టర్స్ మాత్రమే. పేషెంట్స్‌ను చూడడానికి డాక్టర్స్‌కావాలి. కేతుపల్లి డాక్టరు నక్రికల్‌కు వస్తారు. అటూ, ఇటూ చూడాలి. గతంలో కూడా చెప్పాను. ఇదే సభలో నేను విజ్ఞప్తి చేశాను. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎన్ని ఉండాలి, వాటన్నిటిలో పేషెంట్స్‌ను చూసుకోడానికి సక్రమంగా ఏర్పాటు చేయాలి అనేది ప్రభుత్వ తక్షణ బాధ్యత.

ఉ. 11.10

దాని వల్ల నష్టం జరుగుతున్నది. వారు నకిరికల్ వైపు కేంద్రీకరింపబడతారు. ట్రాన్స్‌పోర్టేషన్ ఇబ్బంది. అకామడేషన్ ఇబ్బంది. పరిశుభ్రం లేని పరిస్థితులలో ఎంతోమందికి ఆపరేషన్‌కు సంబంధించి పెద్ద ఎత్తున ఇన్‌ఫెక్షన్స్ వచ్చి ఇబ్బంది పడుతున్నారు. ఇద్దరు అమ్మాయిలు అనేక రకాల ఇబ్బందులు వచ్చి చనిపోయారు. ప్రభుత్వానికి కలక్టరు గారికి తెలియజేశాము. ఈ విషయం ఆలోచన చేయాలి. కొంత ఉపయోగం జరుగుతుంది. ఈనాడు ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌కు సుందరవంతమైన బిల్డింగ్స్ కట్టాము. కానీ వాటిని ఉపయోగం లేకుండా ఖాళీగా ఉంచాము. వాటిని ఉపయోగం లోకి తీసుకు రమ్మని కోరుతున్నాను. అదే విధంగా ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ క్రింది స్థాయి డాక్టర్లు నిర్వహించడం వల్ల నిర్లక్ష్యం జరుగుతున్నది. స్టాఫ్ కాని, డాక్టర్లు కానీ గ్రామీణ ప్రాంతం నుంచీ వచ్చిన నిరక్షరాస్యులను, దళితులను అట్టడుగు వర్గాల మహిళలను కొంత నిర్లక్ష్యం వహించడం వల్ల వారికి సరయిన చికిత్స జరగడం లేదు. అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దానిని కరస్పాండెన్స్ చేసి చికిత్స ఇస్తున్నారా అంటే

లేని పరిస్థితి ఉంది. దానికి అనేక ఎక్జాంపుల్స్ ఉన్నాయి. ఇంతకు ముందు నల్గొండకు సంబంధించి అనేక విషయాలు తెలియజేయడం జరిగింది. మనం ఇస్తున్న కార్యక్రమాలు ఎంతవరకు అమలు చేస్తున్నాము? సుఖీభవ పెట్టారు. ఎక్కడుంది? ఇప్పుడే చెప్పుకున్నాము. పిహెచ్ సి లలో ప్రభుత్వ ఆసుపత్రులలో పేషెంట్స్‌ను విసురుకుని, కసురుకుంటున్నందు వల్ల, నెగ్లెక్ట్ చేస్తున్నందు వల్ల తప్పని పరిస్థితులలో ప్రైవేట్ హాస్పిటల్స్‌ను అప్రోచ్ అవుతున్నారు. వారికి తెల్ల కార్డులు ఉంటే అర్హులైతే ఎందుకు ఇవ్వరు? అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్నట్లు మన ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సౌకర్యం ఉండదు. వారు బయట చేయించుకోవడానికి మీ సుఖీభవ లేదు. దీవించేది లేదు. ఎట్లా? అన్ని పిహెచ్‌సిలలో సౌకర్యం లేదు. మంత్రి గారు ప్రభుత్వం నుంచీ చెప్పవచ్చు. సౌకర్యం ఉందీ అని. కానీ వాస్తవంగా జరగడం లేదు. అందుకని అర్హత ఉన్న వారికి సుఖీభవ ఇవ్వడానికి చూడాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ప్రైవేటు వైద్య సౌకర్యాలకు సంబంధించిన విషయాలు కానీ ఇతర ఇతర కుటుంబ నియంత్రణకు సంబంధించిన విషయాలలో కాని మనం కొంత చొరవ తీసుకోవలసిన సందర్భాలు ఉత్పన్నం అవుతాయి. మేము అసలు పని చేయడం లేదా అంటే చేస్తున్నారు. మీ అచీవ్‌మెంట్ కర్రక్టే. 22 శాతం పోవాలి. పోయిన దాని కోసం సంతృప్తి పడితే జనాభా పెరుగుదల ఆగదు. మొట్టమొదట ప్రజలను, అట్టడుగు వర్గాలను, దళితులను, గిరిజనులను ప్రత్యేకించి చైతన్యవంతం చేస్తేనే ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ ఎక్కువ చేసుకోవడానికి వీలుంటుంది. అటువైపు ట్రై చేయకుండా, ఆలోచించకుండా జనాభా పెరిగిపోతోంది అని శ్లోకాలు వల్లిస్తే సరిపోదు. ఖచ్చితంగా అట్టడుగు ప్రజలను చైతన్యవంతం చేయడంలో ఏ కార్యక్రమాలు జరిగినా గ్రామీణ స్థాయిలో జరగాలి. ఇప్పుడు ఇచ్చిన నోట్‌లో మీరు చూపించారు. పిల్లలకు సంబంధించిన టీకాలు విషయంలో సర్పంచులకు సంబంధించి కొన్ని కార్యక్రమాలు పెట్టాము అని. సర్పంచులతోబాటు ఎంపిటిసి లు ఉన్నారు. వారిని కూడా సర్పంచులతోబాటు మండల స్థాయిలో ఇన్వాల్వ్ చేయండి. గ్రామ స్థాయిలో వస్తున్న మంచి చెడులు చర్చించి తప్పక దానికి కొంత ప్రయత్నం చేస్తే ఉపయోగం జరుగుతుంది తప్ప మరొక విధంగా కాదు. సరయిన పద్ధతిలో ఫ్యామిలీ ప్లానింగ్ జరగాలంటే ఈ విషయం కూడా ఆలోచించాలి. తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ మానేపల్లి (నగరం) :- అధ్యక్షా, ఈ రోజు జరుగుతున్నవిషయం కుటుంబ నియంత్రణ. ఈ కుటుంబ నియంత్రణ గురించి ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుని ఈ చర్చకు అనుమతించడం చాలా గొప్ప విషయం అని తెలియజేస్తున్నాను. అయితే ఈ కుటుంబ నియంత్రణను ప్రోత్సహించేటప్పుడు ఆలనా, పాలనా అన్న విషయాలలో ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసింది కాని ప్రభుత్వ ఆసుపత్రులలో, పిహెచ్‌సిలలో ఎంత మేరకు డాక్టర్లను నియామకం చేసిందీ అన్న విషయం గమనించాలి. కొన్ని చోట్ల పిహెచ్‌సి లు ఉన్నచోట మహిళా డాక్టర్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో ఈ కుటుంబ నియంత్రణ పాటించడం లేదు. గ్రామలలో దీని విషయమై ప్రచారం కూడా జరగడం లేదు. డాక్టర్లు ఉన్నా ఆర్థిక పరమైన పరిస్థితులు లేక కూడా ముందుకు రావడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు లేవు. అందువల్ల ఫ్యామిలీ ప్లానింగ్ సక్రమంగా అమలు జరగడం లేదు. అదే రకంగా చాలా ప్రాంతాలలో పిహెచ్‌సిలలో మేల్ డాక్టర్లు కొనసాగుతున్నారు. గైనకాలజీ స్పెషలిస్టులను సిటీలలో అపాయింట్ చేస్తున్నారు. పిహెచ్‌సిలలో అర్హత లేని డాక్టర్లు పురుటికి సంబంధించిన విషయాలలో సరయిన ట్రీట్‌మెంట్ ఇవ్వనందు వల్ల వీరికి నమ్మకం పోతున్నది. గ్రామీణ ప్రజలకు దీని మీది సరయిన అవగాహన లేకపోవడం, డాక్టర్లకు సరయిన అవగాహన లేకపోవడం, సక్రమమైన వైద్య సౌకర్యాలు లేకపోవడం కూడా ఈ ఫ్యామిలీ ప్లానింగ్ స్కీమ్స్ సక్రమంగా అమలు జరగడం లేదు.

బాలికల సంరక్షణా పథకం అని ప్రభుత్వం ఒక ప్రోత్సాహక పథకం పెట్టింది. ఇది పేరుకే ఉంది. పసిబిడ్డలను ఎత్తుకుని చాలా మంది మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ దీని కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికి 5 సంవత్సరాల నుంచి అప్లయ్ చేసుకున్న వారు కూడా ఇప్పటికి రిప్లయ్ లేని పరిస్థితిలో ఉన్నారు. ఎక్కడ ఈ బాలికల సంరక్షణా పథకం అమలు జరుగుతున్నది? ఎవరికి చెల్లిస్తున్నారు? ఎక్కడ చెల్లిస్తున్నారు? ఏ గైడ్‌లైన్స్ ఆధారం చేసుకుని దీనిని ఇంప్లిమెంట్ చేయడం జరుగుతున్నదో తెలియజేయాలి. ఇది చాలా సందేహాస్పదంగా ఉంది. ప్రభుత్వం ఫ్యామిలీ ప్లానింగ్ స్కీమ్ అమలు చేయాలని

లక్ష్యం పెట్టుకున్నప్పుడు దాని ప్రోత్సాహక విధానాలు కూడా చిత్తశుద్ధితో అమలు చేయాలి. పిహెచ్‌సి లు ఉన్నాయి కానీ వాటికి కావలసిన మెటీరియల్ లేక హాస్పిటల్స్‌లో వైద్య సదుపాయాలు లేక గర్భిణీ స్త్రీలకు కావలసిన డాక్టర్లు లేక, దానికి కావలసిన మెటీరియల్ లేక డాక్టర్లు వారికి సంబంధించిన ప్రైవేట్ హాస్పిటల్స్‌కు తీసుకువెళ్లి ఎక్కువ బిల్లులు వసూలు చేయడం జరుగుతున్నది. కొంత మంది గ్రామాలలో వారికి ఉన్న పురాతన సంప్రదాయాలలో పురుడు పోసుకుని ఆపరేషన్ చేయించుకోవడానికి ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వెళ్లడం జరుగుతున్నది. దీనిని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచన చేసి ప్రతి పిహెచ్‌సిలో లేడీ డాక్టర్‌ను ఖచ్చితంగా నియామకం చేయాలని తెలియజేసుకుంటున్నాను.

ప్రభుత్వం ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నది. అదే రకంగా ఒక బిడ్డను కన్న తల్లిదండ్రులకు ఉద్యోగ వసతి కల్పించాలి. ప్రజలు దానిని ఆదర్శంగా తీసుకుని ఈ విధానాన్ని ప్రజలే ఎక్కువ ప్రచారం చేయడంతోబాటు ఫ్యామిలీ ప్లానింగ్ స్కీమ్ అమలు కావడానికి దోహద పడతారు. అందుచేత ప్రభుత్వం ఒక్క బిడ్డను కన్న వారికి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఈ కొత్త విధానాన్ని అమలు చేయాలని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. అదే రకంగా స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఈ ప్రోత్సాహక బహుమతులు ఇస్తాము అంటున్నారు. అన్ని స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రోత్సాహక బహుమతి ఇవ్వడానికి అవకాశం ఉండదు. స్వచ్ఛంద సేవా సంస్థలు గ్రామీణ ప్రాంతాలలో ప్రచారం చేయడానికి ప్రభుత్వం ఎక్కువ మందిని మొబిలైజ్ చేసి వారిని గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు తీసుకు వచ్చే రీతిగా ప్రభుత్వం వీరిని ప్రోత్సహించాలి. వితంతువులకు, ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వారికి ఐఎవై హౌసింగ్ గైడ్‌లైన్స్ ఏ విధంగా వర్తిస్తున్నాయో అదే విధంగా ఒక్క సంతానం కలిగిన వారికి కూడా ఫ్రీ హౌస్ ఇవ్వాలి. ఒక్క సెంటు భూమి, ఫ్రీ హౌస్ ఇచ్చే అలవాటు చేస్తే గ్రామీణ ప్రాంతంలో ఇది కొనసాగుతుంది అని మీ ద్వారా తెలియజేస్తున్నాను. నా నియోజక వర్గంలో జన్మభూమి స్ఫూర్తితో నాగుల లంక గ్రామంలో ఒక పిహెచ్‌సిని కట్టించి ఇవ్వడం జరిగింది. అమెరికాలో ఉన్నటువంటి ప్రవాస భారతీయులు, స్థానికంగా ఉన్న గ్రామ ప్రజలు డాక్టర్‌కి ఒక క్వార్టర్, నర్స్‌కి ఒక క్వార్టర్ హాస్పిటల్ బిల్డింగ్ కట్టించి ఇచ్చి మూడు సంవత్సరాలు అయింది. గౌరవ లోక్‌సభ స్పీకర్ గారు దానికి ప్రారంభోత్సవం చేశారు. కాని మూడు సంవంత్సరాల నుంచీ ఒక్క డాక్టర్‌ని కూడా నియామకం చేయలేదు. ప్రభుత్వం నిర్లక్ష్య విధానాన్ని అవలంభిస్తున్నది. ఈ రకంగా అయితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని ఏ విధంగా అధిగమిస్తుంది? ఇక్కడ డాక్టర్లను అపాయింట్ చేయకుండా హైలీ క్వాలిఫైడ్ ఉన్న వారిని వారు కోరుకున్న చోటుకు సిటీలలో అపాయింట్ చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులో లేకుండా పోతున్నాయి. ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా పోతున్నది. ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేయాలంటే డాక్టర్లను గ్రామీణ ప్రాంతాలలో అపాయింట్ చేయాలి. ఈఫ్యామిలీ ప్లానింగ్ స్కీమ్‌ను నిర్దుష్టంగా అమలు చేసే విధంగా చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతు సెలవు తీసుకుంటున్నాను.

ఉ. 11.20

డాక్టర్ యస్. అరుణ :అధ్యక్షా, క్రిస్టియన్ ఏరా బిగినింగ్‌లో ఈ భూవలయం మీద 250 మిలియన్ పాపులేషన్ వున్నట్లుగా అంచనా వేశారు. 1800 సంవత్సరం మొదలుకొని 1930 సంవత్సరం వరకు అంటే 130 సంవత్సరాల కాలంలో ఒక బిలియన్ పాపులేషన్ పెరగడం జరిగింది. తరువాత 44 సంవత్సరాల కాలంలో అంటే 1974 నాటికి అది 3 బిలియన్స్ పెరిగింది. తరువాత 12 సంవత్సరాలకు ఒక బిలియన్ చొప్పున పాపులేషన్ యాడ్ అవుతూ వస్తూ వుంది. ఒకప్పుడు ఒక బిలియన్ పాపులేషన్ యాడ్ కావడానికి 130 సంవత్సరాలు పడితే , ఆ తరువాత అది తగ్గుతూ 12 సంవత్సరాలకు ఒక బిలియన్ చొప్పున పాపులేషన్ ఎక్స్‌ప్లోజన్ జరుగుతోందని తమ ద్వారా గౌరవసభకు తెలియజేస్తున్నాను. మన భారతదేశం విషయం చూసినట్లయితే , ప్రపంచంలోనే అతి పెద్ద జనాభా వున్న దేశాల్లో రెండవ దేశంగా మన దేశం నమోదైంది. భూవిస్తీర్ణం విషయంలో చూసినట్లయితే ప్రపంచంలో ఏడవ పెద్ద దేశంగా నమోదయింది. ప్రపంచ జనాభాలో 16 శాతం భారతదేశంలో వున్న విషయం తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. పాపులేషన్ కంట్రోల్ అనేది చూసినట్ల యితే, అది ఐదు స్టేజెస్‌లో జరుగుతూ వుంది. ఫస్ట్ స్టేజ్‌లో బర్త్ రేట్స్, డెత్ రేట్స్ ఒకే విధంగా వుండడంవల్ల పాపులేషన్ స్టడీగా వుంది. 1920 సంవత్సరంలో బర్త్ రేట్స్, డెత్ రేట్స్

ఒకే రకంగా వుండడం వల్ల మనం మొదటి స్టేజ్‌లో వున్నాము. సెకండ్ స్టేజ్ ఎర్లీ ఎక్స్‌ప్లోజన్ స్టేజ్ . అంటే హెల్త్ గురించి తీసుకున్న వివిధ చర్యల వల్ల డెత్ రేట్స్ తగ్గి , బర్త్ రేట్ తగ్గించడం సులభం కాకపోవడం వల్ల , జననాలు యధావిధంగా వుండి ఎర్లీ ఎక్స్‌ప్లోజన్ స్టేజ్ వస్తుంది. లేట్ ఎక్స్‌పాన్షన్ స్టేజ్ అనేది థర్డ్ స్టేజ్. ఫర్‌దర్‌గా డెత్ రేట్స్ తగ్గడం, బర్త్ రేట్స్ కూడా నెమ్మదిగా డిక్లయిన్ కావడం జరుగుతుంది. చైనా కానీయండి, సింగపూర్ కానీయండి, ఇటువంటి స్టెప్స్ తీసుకోవడం జరిగింది. భారతదేశంలో ఇటువంటి స్టెప్స్ తీసుకున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పడానికి గర్వపడుతున్నాను. 4వ స్టేజ్‌లో యింకా జాగ్రత్త చర్యలు తీసుకుంటే లో బర్త్ రేట్స్, లో డెత్ రేట్స్ వుంటాయి. జీరో పాపులేషన్ గ్రోత్ రేట్ వుంటుంది. మనం విజన్ 2020లో యిది పెట్టుకున్నాము. ఈరోజు ఆసియాలో, యుకె, డెన్‌మార్క్‌లలో జరుగుతున్న పరిస్థితి యిది. ఇంకా కొంచెం ముందుకుపోతే ఫిఫ్త్ స్టేజ్ వస్తుంది. బర్త్ రేట్స్ చాలా తగ్గిపోయి, డెత్ రేట్స్ అలాగే కంటిన్యూ అయి పాపులేషన్ కంట్రోల్ అయ్యే పరిస్థితి వస్తుంది. జర్మనీ, హంగేరీ మొదలగు ముందుకు పోతున్న దేశాల్లో ఈ పరిస్థితి వుంది. డెవలప్డ్ కంట్రీస్‌లో జనాభాను కంట్రోల్ చేసిన విధానంలో భారత దేశంలో కూడా జనాభా కంట్రోల్ చేయవలసిన అవసరం వుంది. ముఖ్యంగా ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. 2001 జనాభా లెక్కల ప్రకారం 75. 7 మిలియన్స్ ఆంధ్రప్రదేశ్ జనాభా వుంది. 1951లో 31.1 మిలియన్స్ జనాభా వుండేది. అంటే జనాభా రెండితలుగా, అంతకంటే ఎక్కువగా పెరగడం జరుగుతోంది. జనాభా పెరుగుదల రేటును అరికట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాపులేషన్ పాలసీని తయారు చేయడం జరిగింది. జనసంఖ్య విషయంలోను, విస్తీర్ణత విషయం లోను మన రాష్ట్రం దేశంలో ఐదవ స్థానంలో వుంది. మన రాష్ట్రంలో జననాల రేటు 1981లో ప్రతి వెయ్యిమందికి 31గా వుంది. 1991లో 26 కి తగ్గగా, 1998లో 22.3 కి అంటే మరింతగా తగ్గింది. శిశు మరణాల రేటు 1981లో ప్రతి వెయ్యిమందికి 81 వుండగా 1991లో 73కి, 1997లో 66కి తగ్గింది. విజన్ 2020 ప్రకారం 2020 నాటికి డవలప్డ్ కంట్రీస్‌తో సమానంగా దీన్ని 15 శాతానికి తగ్గించాలనే వుద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా స్థిరీకరణ విధానాన్ని 1997-98లో రూపొందించడం జరిగింది. కుటుంబ సంక్షేమకార్యక్రమం లక్ష్యాలను నిర్ణయించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి రాష్ట్రం అధ్యక్షా. ఈ లక్ష్యాలు, కుటుంబ సంక్షేమ కార్యక్రమానికి అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు యిచ్చిన రాజకీయ నిబద్ధతకు ప్రతిబింబంగా వుంది. పునరుత్పాదక, శిశు ఆరోగ్య కార్యకలాలపాలలో మెరుగుదల సాధించడం ద్వారా జనాభా పెరుగుదలను అరికట్టాలన్నది ఈ విధానం వుద్దేశం . మన ముఖ్యలక్ష్యం 1998లో వున్న క్రూడ్ బర్త్ రేట్‌ను 2.23 నుండి 1.3 శాతానికి, క్రూడ్ డెత్ రేట్‌ను 0.88 నుండి 0.6 శాతానికి, సహజ పెరుగుదల రేటును 1.35 నుండి 0.7 శాతానికి తగ్గించాలనేది. ప్రధాన సూచికల లక్ష్యాలు ప్రసూతి మరణాల రేటును ప్రతి వెయ్యిమంది జీవిత శిశు జననాలకు 1.54 నుండి 0.5కు తగ్గించాలనేది, శిశు మరణాల రేటును ప్రతి వెయ్యిమంది జీవిత శిశు జననాలకు 66 నుండి 15కు తగ్గించాలనేది, సంపూర్ణ గర్భధారణ రేటును మహిళ ఒక్కింటికి 2. 25 నుండి 1.5కు తగ్గించాలనేది, దంపతుల సంరక్షణ రేటును 60 శాతం నుండి 75 శాతానికి పెంచాలనేదిగా వుంది. ఇందుకుగాను ఈ రాష్ట్రప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటోంది. గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ అద్భుత విజయం సాధించింది. బాల కార్మికులు ఎక్కువగా వున్నప్పటికీ , మహిళల నిరక్షరాశ్యత ఎక్కువగా వున్నప్పటికీ, 18 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు వివాహాలు జరుగుతున్న సామాజిక సూచికలు

వున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో సంపూర్ణ గర్భ ధారణ రేటు 1992- 93 నుండి 1998-99 సంవత్సరం నాటికి 2.6 నుండి 2 .25కి తగ్గించడం జరిగింది. మహిళలు పొందుతున్న ప్రసవ పూర్వక భద్రత 86.6 శాతం నుండి 92.7 శాతానికి పెరిగింది. సురక్షిత ప్రసవాలు 49.3 శాతం నుండి 65.2 శాతానికి పెరిగాయి. ఇమ్యునైజేషన్ చేసిన పిల్లల సంఖ్య 45 శాతం నుండి 58.7 శాతానికి పెరిగింది. గర్భనిరోధక అమలు రేటు 45.3 శాతం నుండి 59.6 శాతానికి పెరిగింది. 2000-2001 సంవత్సరంలో , 2001-2002 సంవత్సరంలో పల్స్ పోలియో కేసు ఒక్కటి కూడా ఇప్పటివరకు నమోదు కాలేదు. ఇల్లిటరసీ ఎక్కువగా వున్నా, బాల కార్మికులు వున్నా, వివాహ వయసు 18 సంవత్సరాలకంటే తక్కువగా వున్నా ఫ్యామిలీ ప్లానింగ్ అమలులో మన రాష్ట్రం మొదటి స్థానంలో వుందని చెప్పడానికి గర్వపడుతున్నాను. ఆంధ్రప్రదేశ్ నిర్వహణ తీరు 2001 జనాభా లెక్కల కార్యక్రమంలో ప్రతిబింబించింది. 1991 నుండి 2001 వరకు అఖిల భారత జనాభా పెరుగుదల రేటు 21.34 శాతం కాగా, ఆంధ్రప్రదేశ్‌లో

13.86 శాతం మాత్రమే నమోదయింది. ఇలా చూసినట్లయితే 1981-91 మధ్య జనాభా పెరుగుదల రేటు భారతదేశంలో 23.9 శాతం కాగా ఆంధ్రప్రదేశ్‌లో 24.2 శాతంగా వుంది. ఈ రకంగా పెరుగుదలను కంట్రోల్ చేయడం జరిగింది. కుటుంబ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి స్టెరిలైజేషన్ ఆంధ్ర రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందింది. 1991లో జరిగిన సర్వే ప్రకారం 59 శాతం దంపతులు కుటుంబ సంక్షేమ పద్ధతులు పాటించారు. 2000-2001 సంవత్సరం నాటికి (ఇయల్‌ఏ) స్టెరిలైజేషన్ లక్ష్యం 8 లక్షలు కాగా, 8 లక్షల 14 వేల335 ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. అంటే 101.79 శాతం లక్ష్యాన్ని చేరుకోవడం జరిగింది.

ఉ. 11.30

నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ టార్గెట్ ఫిక్స్ చేసి బలవంతంగా ఆపరేషన్స్ చేయిస్తున్నట్లుగా చెప్పారు. అది వాస్తవం కాదు. టార్గెట్ నిర్ణయించి బలవంతంగా చేసే పద్ధతి ఎక్కడా లేదు. గత నాలుగు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టెరిలైజేషన్ కార్యక్రమం అమలులో జాతీయస్థాయిలో మొదటి స్థానంలో వుంది అని చెప్పడానికి గర్వపడుతున్నాను.

రాష్ట్రంలోని అర్హులైన దంపతులకు పెద్ద ఎత్తున కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించడానికి నిరంతరం కృషి చేయడం జరుగుతోంది. అందుకు కావలసిన సదుపాయాలు అందించడం జరుగుతోంది. బాయిల్స్ ఆపరేటస్, లెప్రోటమీ కిట్లు, ఆపరేషన్ టేబుళ్లు, రింగ్ అప్లికేటర్స్, మంచాలు లాంటి కనీస అవసర సామాగ్రిని సమకూర్చడమయింది. ఒక్కొక్క జిల్లాకు 40 సేవా కేంద్రాలు ఏర్పరచడం జరుగుతుంది. గౌరవసభ్యులు జగన్మోహనరావు కొన్ని విషయాలు చెప్పారు. ఆపరేషన్ థియేటర్స్‌కు ప్రతి ఒక్క ఆపరేషన్‌కు రు. 60 యివ్వడం జరుగుతోంది. వారికి కావలసిన సదుపాయాలు, మందులు, గాజు మొదలైనవి యిందులో నుండి కొనుక్కోవచ్చు. ఎక్కడయినా ఎవరయినా, నిబంధనలకు వ్యతిరేకంగా చేస్తే నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాను. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్‌కు సంబంధించి రివ్యూ కూడా చేస్తున్నాము. లాప్రోస్కోపిక్ ఆపరేషన్స్ విషయంలోనే చాలావరకు ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. పోస్ట్ ఆపరేటివ్ ప్రాబ్లమ్స్ ఎందుకు వస్తున్నాయనేది, ఏ జాగ్రత్తలు తీసుకోవాలనేది, ఎట్లా రెడ్యూస్ చేయాలనేది, వీటికి సంబంధించి ప్రతి నెల రెవ్యూ చేసి, జాగ్రత్తగా స్టెప్స్ తీసుకొని ముందుకు పోతున్నాము. రెడ్యూస్ చేయడానికి పథకాలు వేసుకొని ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను.

ఇదే ప్రయోజనం నిమిత్తం 190 మంది సర్జన్స్‌కు డబుల్ పంక్చర్ లాప్రోస్కోపీలో శిక్షణ యివ్వడం జరిగింది. 211 మంది సర్జన్స్‌కు నో-స్కాల్‌పెల్ వాసెక్టమీలో ట్రైనింగ్ యివ్వడం జరిగింది. 207మంది కొత్త డాక్టర్స్ సాంప్రదాయిక ట్యూబెక్టమీ ఆపరేషన్‌లో శిక్షణ పొందుతున్నారు. స్టెరిలైజేషన్ చేయించుకున్న వారికి వేతననష్టం క్రింద యిచ్చే నష్టపరిహారం రు. 200 నుండి రు.500 కి పెంచడం జరిగింది. దీనితోబాటు సర్వీసులు సమకూర్చిన వారికి, స్టెరిలైజేషన్ చేయించుకున్న వారికి ప్రతి సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవార్డులు బహూకరించే పథకం కూడా వుంది. నోముల నర్సింహయ్యగారు బాగా పని చేసిన వారికి ఎటువంటి ఇన్‌సెంటివ్స్ యిస్తారని అడిగారు. ప్రతి జిల్లా నుండి పాపులేషన్ డే రోజున 9 మంది దంపతులకు , ప్రతి ఒక్కరికి రు. 10,000 వంతున , చంద్రబాబునాయుడు గారి చేతి మీదుగా యిన్‌సెంటివ్ యివ్వడం జరుగుతుంది. లాస్ట్ యియర్ ఈ పథకం అమలు జరిగింది. ఈ సంవత్సరం యిబ్బందుల వల్ల పోస్ట్‌పోన్ అయింది. శాసనసభ సమావేశాల తరువాత ఈ ప్రోగ్రామ్ చేపడతామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఫ్యామిలీ ప్లానింగ్‌ను చక్కగా అమలు చేసిన జిల్లాలలోని సెంటర్స్‌కు అవార్డ్స్ యిచ్చే విషయం నోముల నర్సింహయ్య గారు ప్రస్తావించారు. అటువంటి సెంటర్స్‌ను, అక్కడి డాక్టర్లను, జిల్లా కలెక్టర్‌ను మెడల్స్‌తో సత్కరించడం జరుగుతుంది. అదే విధంగా అన్ని పార్టీల వారిని కలుపుకొని ముందుకు పోతున్నాము. ఫ్యామిలీ ప్లానింగ్‌కు సంబంధించి అసెంబ్లీలో కూడా ఒక్క త్రాటిమీద నిలబడడం జరిగింది. జిల్లా యంత్రాగం, జిల్లా కలెక్టర్స్ దీనికి చేయూతనివ్వడం, యన్‌జీవోస్ కానివ్వండి, ప్రైవేట్ సెక్టార్ కానివ్వండి, యిన్సెంటివ్స్ యిచ్చి తగు చేయూతనిస్తున్నారు. గ్రామీణ లోతట్టు ప్రాంతాలలోను, వెనుకబడిన ప్రాంతాలలోను గల 285 పిహెచ్‌సిలను రాత్రింబవళ్లు పనిచేసే మహిళా ఆరోగ్య కేంద్రాలుగా

మార్చడం జరిగింది. గైనకాలజిస్ట్స్ పీడియాట్రిషియన్స్ కావాలని కొందరు సభ్యులు సూచించారు. అందుకోసం కూడా ప్రయత్నం మొదలయింది. గైనకాలజిస్టులను, పీడియాట్రిషియన్స్‌ను పోస్ట్ చేసి , పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. ఎమర్జన్సీ కేసులకోసం, సమాచారం, రిఫరల్ సిస్టం నిమిత్తం ఫోను, జీపు వంటి అదనపు సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది. అటువంటి పిహెచ్‌సిల సంఖ్యను 400కి పెంచడం జరుగుతుంది.

అదే విధంగా సుఖీభవ అనే కార్యక్రమాన్ని తీసుకున్నాము. అక్కడికి వచ్చే ప్రతి ఒక్కరికి రు. 300 చొప్పున పారితోషికం యిస్తూ ముందుకుపోతున్నాము. కొన్ని యిబ్బందులు మేము ప్రాక్టికల్‌గా చూస్తున్నాము. వైట్ కార్డ్ వున్న వారికే ఈ సౌకర్యం అని అంటున్నారు. ఈ విషయం చంద్రబాబునాయుడు గారి దృష్టికి తీసుకుపోవాలని అనుకుంటున్నాము. ప్రతి పిహెచ్‌సికి కొన్ని టార్గెట్స్ యిస్తున్నాము. ఇన్ని డెలివరీస్ జరుగుతే యిన్‌సెంటివ్స్ యివ్వడం జరుగుతుందని పిహెచ్‌సిల వారికి చెబుతున్నాము.

''జనని '' అనే క్రొత్త కార్యక్రమం తీసుకున్నాము. ఎడ్యుకేటెడ్ వుమెన్ కుటుంబ సభ్యుల సహాయంతో ఒకరు లేక యిద్దరు పిల్లలు పుట్టిన తరువాత ఆపరేషన్ చేయించుకుంటున్నారు. పల్లెలలోని కూలీ నాలీ చేసుకునే స్త్రీలు నారు పోసిన వాడే నీరు పోస్తాడని చెప్పి, చిన్న కుటుంబం గురించి చెప్పే వారు లేక , జాగ్రత్తలు తీసుకునే సౌకర్యాలు లేక , వారు ముందుకు రాలేని పరిస్థితుల్లో , చంద్రబాబునాయుడు గారు ఆలోచన చేసి జనని కార్యక్రమం ప్రవేశపెట్టారు. ఒక టీమ్ ఏర్పాటు చేశారు. ఒక ఎయన్‌యం, ఒక డ్వాక్రా మహిళ, వీలైతే ఒక యన్‌జీవో, ఐదునుండి ఆరుమంది సభ్యులు కూర్చొని గర్భిణీ స్త్రీ బాగోగులు, ఆపరేషన్స్, పిల్లల బాగోగులు, వేక్సినేషన్ గురించి చర్చించి, ముందుకు వెళ్లే విధంగా రీసెంట్‌గా జనని కార్యక్రమం తీసుకోవడం జరిగింది. తగిన నిర్ణయాలు తీసుకోవడం కోసం జనని సభ్యులకు కొన్ని ఎంపవర్‌మెంట్స్ యివ్వాలని ఆలోచిస్తున్నాము. వేక్సినేషన్ మొదలైన చర్యలు తీసుకోవడం వల్ల శిశుమరణాలను పూర్తిగా ఎరాడికేట్ చేస్తున్నాము. 2003 నాటికి పోలియో రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎనౌన్స్ చేయబోతున్నాము. 'పాథ్ ' అనే ప్రైవేట్ సంస్థ ద్వారా బిల్ అండ్ మిలిండా గేట్స్ ఫౌండేషన్ రు. 50 కోట్లు యిస్తోంది. టీకాల కార్యక్రమం పటిష్టం చేయడం దీని లక్ష్యం . హెపటైటిస్ బి యింజెక్షన్స్‌ను జీరో నుండి 5 సంవత్సరాల వయసువరకు గల పిల్లలకు యివ్వడానికి ఏర్పాట్లు చేసి ముందుకు పోతున్నాము. ఎక్కడా ఏ రాష్ట్రంలో కూడా ఈ రకంగా చర్యలు తీసుకోలేదు. మన రాష్ట్రంలో యిమ్యునైజేషన్ కూడా చేపట్టాము. మన రాష్ట్రంలో ''ఆరోగ్య రక్ష ''అనే కార్యక్రమాన్ని కూడా తీసుకున్నాము. పేద ప్రజానీకం యిద్దరు బిడ్డల తరువాత ఆపరేషన్ చేయించుకుంటే 5 సంవత్సరాల వరకు రు. 25,000 తో ఆరోగ్యరక్ష అనే యిన్సూరెన్స్ పథకం ప్రారంభించాము. పిల్లల మధ్య ఎడం వుంచడానికి, వివాహ వయస్సు విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నాము. దీనికి గాను ప్రతి జిల్లాకు 1000 స్వయం సహాయక బృందాలకు శిక్షణ యివ్వడం జరిగింది. మిగతా బృ ందాలు శిక్షణలో వున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో గర్భ నిరోధకాలను అమ్మే డిపోల సంఖ్య పెరిగింది.

ఆంధ్రప్రదేశ్ పట్టణ మురికివాడల ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టుకు సంబంధించి ఏర్పడిన సెంటర్స్‌లో పట్టణ పేదలకు , ముఖ్యంగా తల్లీబిడ్డలకు తగు సేవలు అందజేస్తున్నాము. 72 మునిసిపాలిటీలలో 192 అర్బన్ హెల్త్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మీడియా ద్వారా కూడా కవరేజ్ చేస్తున్నాము. ''ఈనాడు'' '' వార్త'' పేపర్లలో అడ్వర్‌టైజ్ చేస్తున్నాము. ప్రాంతీయ, అన్య భాషల్లో కూడా అడ్వర్‌టైజ్ చేస్తున్నాము. టెలివిజన్ ద్వారా కూడా కొన్ని కార్యక్రమాలను చేపడుతూ ప్రభుత్వం ముందుకు వెడుతోంది .

ఉ. 11.40

ఇటువంటి కార్యక్రమాలతో ముఖ్యంగా 'జన్మభూమి' ద్వారా ఈ ఫ్యామిలీ ప్లానింగ్‌తో ముందుకు పోతున్నాము. బాలికా సంరక్షణ పథకం ద్వారా ఏం చేస్తున్నారని అడిగేరు. కూడా జన్మభూమి కార్యక్రమాలలో పాల్గొంటే వేమ గారి వంటి సభ్యులు కూడా ఖచ్చితంగా చూసి వుండేవారు. మీరు క్లియర్‌గా చూడవచ్చు. ఏ పక్షపాతం లేకుండా ప్రజలందరికీ ఇద్దరు పిల్లలుండి ఆపరేషను

చేయించుకున్నవారికి ఇవ్వడం జరుగుతోంది. ఈ విధంగా ఆంధ్రరాష్ట్రం అక్షరక్రమంలోనే కాకుండా ఫ్యామిలీ ప్లానింగ్ కంట్రోల్ విషయంలో కూడా భారతదేశంలో మొదటి స్థానంలో ఉందని సగర్వంగా చెబుతున్నాను.

శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి) :- అధ్యక్షా, మంత్రి గారు చెప్పినదానిలో కొన్ని క్లారిఫికేషన్సు కావాలి. ఈ ఫ్యామిలీ ప్లానింగులో డాక్టర్లుగాని, నర్సులు గాని ఎవరైతే అంకితభావంతో పని చేస్తున్నారో వారికి తోడ్పాటునిచ్చే నిమిత్తం టీచర్సుకు ఏ విధంగా ముఖ్యమంత్రి పతకం, రాష్ట్రపతి పతకం వంటివి ఇస్తున్నారో ఆ విధంగా జిల్లాలో వరసగా 3వ, మొదటి స్థానాలలోనూ రెండవ, మూడవ ఉన్న వారికి ఎవార్డ్సు పెడితే చాలా బాగుంటుంది. ఎంకరేజ్‌మెంటు ఉంటుంది. టీచర్సుకిచ్చినట్లే అంకితభావంతో పనిచేసే డాక్టర్లకు కూడా ఇటువంటి ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరుతున్నాను.

రెండవది, మంత్రి గారు చెప్పిన దానిలో వైట్ కార్డ్సు ఉన్నవారికి బెనిఫిట్సు ఇస్తున్నామని, మిగిలిన పేదవారి విషయం పరిశీలిస్తున్నామన్నారు. వైట్ కార్డ్సు ఉన్న వారిలో చాలా మంది పేదవారున్నారు కాదనడం లేదు. మిగిలిన పేదవారికి కూడా రూ.60, మెడిసిన్సు వంటి సౌకర్యాలు ఇవ్వడానికి అవసరమైతే ఈ 22వ తేదీలోగా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి ఈ బెనిఫిట్సు వారికి కూడా ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని కోరుతున్నాను.

కమ్యూనిటీ హాస్పటల్స్ 30 బెడెడ్ ఉన్నవాటికి ఎమ్మెల్యే ఛైర్మన్‌షిప్‌లో ఉన్నవాటికి కనీసం పీడియాట్రిక్ డాక్టర్సును నియమించాలి. ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

అలాగే పిహెచ్‌సి లకు కొత్త బిల్డింగ్సు కట్టినచోట, మండల కేంద్రాలలో జనరల్‌గా ఆపరేషన్సు ఉదయం చేస్తారు. అక్కడ అన్ని హంగులూ ఉన్నా, వాచ్‌మెన్ లేకపోవడం అనేది స్టేట్‌వైడ్‌గా ఉంది. అందువల్ల ఆపరేషన్సు కొరకు పేషెంట్సు వస్తే, వారి వస్తువులు పోతున్నాయి. దొంగతనాలు జరుగుతున్నాయి. అందువల్ల అక్కడున్న స్టాఫ్‌లో తోటి వంటి వారిని గాని మరెవరినైనా గాని వాచ్‌మెన్‌గా నియమిస్తారా?

శ్రీ ఎం. తిప్పేస్వామి (పలమనేరు) :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెబుతూ ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాం చాలా అద్భుతంగా ఉందని, దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఉందని అన్నారు. అధ్యక్షా, రెండు మూడు క్లారిఫికేషన్సు. ఫ్యామిలీ ప్లానింగ్ ఇంప్లిమెంటేషను ప్రోగ్రాము మన దేశంలో తీసుకుంటే, మనం రాష్ట్రం యొక్క స్థానం ఎంత?

రెండవది, పోయిన సంవత్సరం ఇచ్చిన టార్గెట్ ఎంత? ఎచీవ్ చేసింది ఎంత? టార్గెట్ పూర్తి కాలేదు, దానికి గల కారణాలేమిటి? మన రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వం హెల్త్‌కు ఎంత పర్సంటేజి నిధులు కేటాయించింది? దేశంలో మిగతా రాష్ట్రాలతో కంపేర్ చేస్తే మనకు చాలా తక్కువ. దీనికి గల కారణాలేమిటి? ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్సు సరిగ్గా చేయడం లేదని, కేర్ తీసుకోవడం లేదని ప్రజలంటున్నారు. డాక్టర్సు ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్సు చేయడానికి ముందుకు రావడం లేదు. దానికి కారణాలేమిటి? ఎందుకంటే ఈ ఆపరేషన్లు హైజీనిక్ కండిషన్సులో చేయడం లేదు. స్కూల్సులోను, చౌల్ట్రీస్‌లోనూ చేయమని చెబుతున్నారు. అటువంటి చోట చేయకూడదు. చేస్తే ఇన్‌ఫెక్షను రావడం జరుగుతుంది. ఆటువంటి చోట చేయమని మీరు చెప్పడం వల్ల, చేశాక చిన్న చిన్న కాంప్లికేషన్సు వస్తే, డాక్టర్సును బాధ్యులను చేస్తున్నారు. వారిని కోర్టులకు తిప్పి, సస్పెండు చేసి, కనీసం వారికి కేసుల నిమిత్తం ఆర్థిక సహాయం కూడా చేయకపోవడం ఎంతవరకూ సమంజసం? కాబట్టి మీరు డాక్టర్సు రెస్క్యూకి వస్తారా? ఆపరేషన్సు చేస్తే 0.02 శాతం ఫెయిల్యూరు కావచ్చు. దానికి డాక్టర్సే కారణమని చెప్పవచ్చు. ప్రభుత్వం సరిగా సౌకర్యాలు కల్పించకుండా డాక్టర్సును బాధ్యులుగా చేయడం తప్పు అంటున్నాను. దీనికి మంత్రి గారు సమాధానం చెప్పాలి.

మన రాష్ట్రంలో చాలా మండలాల్లో సర్వీసు సెంటర్సు లేవు. వాటిని ఎప్పుడు ఎస్టాబ్లిష్ చేస్తారు? హాస్పిటల్సు, సర్వీసు సెంటర్సు, డాక్టర్సు లేకుండా పోవడం వల్ల ప్రజలు చాలా దూరం నుంచి వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. సర్వీసు సెంటర్సు లేని చోట్ల వాటిని ఎప్పుడు ఎస్టాబ్లిష్ చేస్తారు? మన రాష్ట్రంలో అవి ఎన్ని ఉన్నాయి?

అలాగే చాలామంది సిబ్బంది ఎఎన్ఎంలు హెడ్ క్వార్టర్సులో ఉండటం లేదు. హెడ్‌క్వార్టర్సులో ఉండాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు ఇంప్లిమెంటు కావడం లేదు. ఫీల్డు స్టాఫ్ గాని, ఎఎన్ఎంలు గాని లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలు, ఆపరేషన్సు చేసుకున్న వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ స్టాఫ్ అందరూ హెడ్‌క్వార్టర్సులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటారా?

ఆపరేషన్సు చేయించుకున్నవారికి డబ్బు ఇస్తున్నారు. అది చాలదు. అందులో కూడా కటింగ్ జరుగుతోంది. కటింగ్ కాకుండా పూర్తిగా ఇస్తారా? ఈ మొత్తాన్ని పెంచుతారా? ఇన్‌సెంటివ్సు పెంచే అవకాశం ఉందా? పక్క రాష్ట్రాలలో ఆపరేషన్సు చేస్తే డాక్టర్సుకు డబ్బు ఇస్తారు. కర్ణాటకలో ఆపరేషనుకు వెయ్యి రూపాయలు చొప్పున డాక్టరుకు ఇస్తారు. అటువంటి ప్రోగ్రామ్సు మన రాష్ట్రంలో ఇంప్లిమెంటు చేస్తారా? చేస్తే ఫ్యామిలీ ప్లానింగు ప్రోగ్రాము సక్సెస్ అవుతుంది. ఇప్పటికీ మనం వెనుకబడి ఉన్నాం. ఇటువంటివి డిస్కస్ చేయకుండా బడ్జెట్ సరిగా ఇవ్వకుండా మొత్తం బాగుంది అంటే మంచిదా?

శ్రీ అయ్యాజీ వేము మానేపల్లి :- అధ్యక్షా, కొత్త పిహెచ్‌సిలు 70 ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉన్నట్లు చెబుతున్నారు. వాటిని ఎక్కడెక్కడ చేస్తున్నారు? వాటికి కొత్తగా బిల్డింగ్సు కట్టి డాక్టర్సును ఎపాయింటు చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. జగన్మోహనరావు :- అధ్యక్షా, మంత్రి గారు నేను చెప్పిన సలహాలకు కొన్నింటికి ప్రత్యుత్తరం ఇచ్చారు, అందుకు ధన్యవాదాలు. కొన్ని స్పెసిఫిక్‌గా అడిగాను. బోధన్‌లో 100 పడకల ఆసుపత్రిని రూ.3 కోట్లతో నిర్మించారు. అయితే అక్కడ మెడిసిన్సు లేవు. దానికి రిప్లయి రాలేదు. నబీపేటలో 30బెడెడ్ హాస్పిటల్ కట్టడానికి ప్రపోజల్సు పెట్టారు. పక్కనే 5 ఎకరాలు కూడా కేటాయించారు. కాని దానిలో కట్టలేదు. మంత్రి గారు బొబ్బిలి గురించి చెబుతున్నారు. బొబ్బిలిలో డిస్ట్రబెన్సెస్ లేవు. పేమెంటు విషయంలో గాని, మందుల విషయంలో గాని. నేను అడిగింది నిజామాబాదు డిస్ట్రిక్టులో ఉన్న బోధన్ గురించి, అక్కడ పేమెంట్సు, మందుల గురించి. సభ్యులు కూడా తమ దృష్టికి తెచ్చారు. అలాగే చాలా ఆసుపత్రులలో ఎక్విప్‌మెంటు ఉంది గాని వాచ్‌మెన్ లేకపోవడం వల్ల ఇబ్బందిగా ఉంది. కొన్ని ఆసుపత్రులకు ఎక్విప్‌మెంటు కూడా సప్లయి కాలేదు. మీ వద్ద వీటికి సంబంధించిన లిస్టు వుంటే ఏం చర్యలు తీసుకుంటారో చెప్పండి.

ఉ. 11 . 50

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, నేను ఒకటే అడుగుతున్నాను . మంత్రిగారు అనేక విషయాలు చెప్పారు . నేను అట్లాగే అడుగుతున్నాను . ఫ్యామిలీప్లానింగ్ ఆపరేషన్స్ ఎక్కువ కావాలంటే పి హెచ్ సిలు నిర్మించి ఎప్పటిలో ఆపరేషన్స్ మొదలుపెడతారు ? నకిరేకల్ కానిస్టిట్యుయెన్సీ పాములపాడు పిహెచ్‌సి నిర్మానుష్యంగా ఉంది . డాక్టర్లు ఆపరేషన్ చేయడానికి తగినవిధంగా అక్కడ అవకాశం లేదు . సౌకర్యాలు లేవు . ఇలాంటి వాటిని ఎప్పటిలోగా రెక్టిఫై చేస్తారు ? వీటి పనులు ప్రారంభించితే ఎక్కువ ఆపరేషన్స్ జరగడానికి అవకాశం ఉంటుంది . వీటిని ప్రారంభించుతారా లేదా ? పెడితే ఎప్పటిలోగా పెడతారు ?

డా ఎస్ అరుణ : అధ్యక్షా, ఈ రోజు ఫ్యామిలీ ప్లానింగ్ గురించి చర్చ చేసుకున్నాము . దీనిపై అనేక ప్రశ్నలు రావడం జరిగింది . ఇతర రాష్ట్రాలలో ఎక్కువ ఇన్సెంటివ్ ఇస్తున్నారని చెప్పడం జరిగింది . నిజానికి కర్ణాటకలో రు 120 ఇస్తుండగా మన రాష్ట్రంలో రు 500 ఇవ్వడం జరుగుతోంది . దేశం మొత్తం మీద అందరికంటే ఎక్కువగా స్టేట్ బడ్జెట్ నుండి, సెంట్రల్‌ఫండ్స్ నుండి సంవత్సరానికి 52 నుండి 60 కోట్ల వరకు దీనిపైనే ఖర్చు చేస్తున్నాము . డా తిప్పేస్వామిగారు చాలా ప్రశ్నలు అడుగుతూ, డాక్టర్లకు ఇన్సెంటివ్స్ ఇస్తున్నారా లేదా అన్నారు . ఇది ప్రభుత్వ ఆలోచనలో ఉంది . బాబూ రావుగారు మంచి సూచన చేశారు . మూడు సంవత్సరాలు ఎవరయితే ఎక్కువగా, బాగా చేస్తున్నారో, వారికి టీచర్లకు ఇచ్చినవిధంగా ఇన్సెంటివ్స్ ఇచ్చే అవకాశం ఉందా అని అడిగారు . దీనిని పరిశీలన చేస్తే ఖచ్చితంగా ప్రోత్సాహకరంగా ఉంటుందని భావిస్తున్నాను . పిహెచ్‌సిలు ఉన్నచోట డాక్టర్లు లేరని చెప్పిన అంశం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది . 30 బెడెడ్ హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చేశాము . ఇంకా హాస్పిటల్స్ అప్‌గ్రేడ్ చేసే విషయంలో డిఎఫ్ ఐ డికి పంపడం జరిగింది . రాబోయే రోజులలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజిని ఏర్పాటు చేసే నేపథ్యంలో ముండలానికి ఒక్క పీడియాట్రీషియన్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటాము . నర్సింహయ్యగారు నకిరేకల్, పాములపాడు పిహెచ్‌సి విషయం ప్రస్తావించారు . ఇది చాలా ఎక్స్‌ప్యాన్షన్ జరిగింది . కొన్ని హాస్పిటల్స్‌ను ఎ పి వి వి పి కి మార్చడం వలన సిబ్బందికి కొరత ఏర్పడిన పరిస్థితి ఉంది . వీటిని త్వరలో పరిశీలించి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుంది . ఏఎన్‌ఎం లు, డాక్టర్లు హెడ్‌క్వార్టర్సులో ఉండడంలేదని చెప్పడం జరుగుతోంది . ప్రతి హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీకి ఎంఎల్‌ఏ ఛైర్‌పర్సన్‌గా వుంటారు . అది వారికే అప్పగించడం జరిగింది . అటువంటి స్థితిలో డాక్టర్లు, సిబ్బందిపై వారు హెడ్‌క్వార్టర్సులో లేరని శాసనసభ్యుల నుండి ఫిర్యాదు వచ్చినప్పుడు వారిపై తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది . ఏఎన్‌ఎం లను 5 వేల మందికి ఒక్కరి చొప్పున ఇవ్వడం జరిగింది వీరిలో ఎక్కువ మంది మహిళలే అయినందున వీరు ఒకచోట నుండి మరొకచోటకు త్వరగా వెళ్లడానికి వీలుగా రు 22 వేలు రుణం వారు మోపెడ్ కొనుగోలు చేసుకునేందుకు గాను వడ్డీ లేకుండా ఇవ్వడం జరుగుతోంది . ఇటువంటి చర్యలు వలన రాబోయే రోజులలో ఆంధ్రదేశం ఫ్యామిలీ ప్లానింగ్‌లో ముందుంటుంది . సభ్యులు ప్రస్తావించిన అసౌకర్యాలను పరిశీలించి వాటిని అధిగమించేందుకు ప్రయత్నం చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, బిఏసి లో ఈరోజు కృష్ణా వాటర్ గురించి చర్చ చేపట్టాలని చెప్పారు . 304 ను రేపటికి వాయిదా వేసి ఆ అంశాన్ని తీసుకోండి . అది చాలా ముఖ్యమైనది . హైదరాబాద్ సిటీ మంచినీరు లేక ఇబ్బంది పడుతున్నారు . వర్కింగ్ లంచ్ రేపు పెట్టుకుని చర్చించుకోండి గానీ ఈరోజు మాత్రం కృష్ణాజలాల అంశం తీసుకోండి .

శ్రీ డి నాగేందర్ : సర్, సిటీ డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి ప్రతిసారి 304 గానీ షార్ట్ డిస్కషన్ గానీ చేస్తున్నాము .

CHAIRMAN: List of business is given to you. 304 is there.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : స్పీకర్‌తో మాట్లాడాము . ఇది హైదరాబాద్ సిటీలో చాలా సివియర్ సమస్య . అది తీసుకోండి . అందరూ చెబుతున్నారు కాబట్టి లిస్ట్ ఆఫ్ బిజినెస్‌లో రేపటికి పోస్ట్‌పోన్ చేసి తీసుకోండి . నేను మేడమ్‌తో మాట్లాడాను . మీరు ఛైర్‌లో వున్నారు కాబట్టి రెయిజ్ చేస్తున్నాము .

ఛైర్మన్ : హౌస్ ఎజెండాలో వున్నదానిని రేపటికి ఎలా పోస్ట్‌పోన్ చేస్తారు ? You speak to the Hon'ble Speaker.

SRI N.INDRASENA REDDY: I have already spoken to her. It is your discretion to postpone.

శ్రీ డి నాగేందర్ : ఈరోజు ఎజెండాలో ఉంది సార్.

ఛైర్మన్ : లిస్ట్ ఆఫ్ బిజినెస్‌లో ఉంటే తీసుకుంటాము. లేకపోతే లేదు. If it can be done it can be done only by the Hon'ble Speaker. I cannot postpone anything.

SRI N. INDRASENA REDDY: If you go to 304, you take up Hyderabad drinking water problem first. త్రాగడానికి నీళ్లు లేక చచ్చిపోతుంటే మళ్లీ ఏదో తీసుకుంటామంటారా ?

శ్రీ టి జీవన్ రెడ్డి (జగిత్యాల) : అధ్యక్షా, కుటుంబ నియంత్రణ కార్యక్రమం జాతీయ కార్యక్రమం. కొన్ని జిల్లాలో కొంతమంది అధికారులు ఈ జాతీయ కార్యక్రమాన్ని కేవలం వ్యక్తిగత కార్యక్రమంగా తీసుకుని తమ పరిధిలో అత్యధికంగా కుటుంబ నియంత్ర ఆపరేషన్లు చేస్తున్నామనే పేరు తెచ్చుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. మీకు తెలియంది కాదు దీనికి టార్గెట్ ఉంటుంది. కరీంనగర్ జిల్లాలో గానీ ప్రతి జిల్లాలో గానీ డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీసులో అర్హుల లిస్ట్ ఉంటుంది. దీనిని ఖాతరు చేయకుండా, ఏ శాఖకు సంబంధం లేకుండా సంఖ్యా పరంగా అత్యధిక ఆపరేషన్లు చేస్తున్నామని పేరు తెచ్చుకునేందుకు భర్తకు ఆపరేషన్ జరిగితే మళ్లీ భార్యకు, గతంలో భార్యకు ఆపరేషన్ జరిగితే మళ్లీ భర్తకు, దీనికి కూడా పరిమితం కాకుండా మా జిల్లాకు పక్కన ఉన్న మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర నుండి జంటలను పట్టుకుని వచ్చి ఆపరేషన్లు చేసి ఈ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేస్తున్నారు.
మ.12.00

ఈ కార్యక్రమం యొక్క గుర్తింపు అంతా పక్కదారి పట్టడంతో కరీంనగర్ జిల్లాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం అంటే ఒక బోగస్ కార్యక్రమంగా ప్రజల దృష్టిలోకి వెళ్లింది. ఈ విషయంలో గౌరవ మంత్రిగారి యొక్క ప్రకటనను కూడా నేను చూసాను. కరీంనగర్ జిల్లాలో బోగస్ ఆపరేషన్స్ జరిగాయని ప్రభుత్వం దృష్టికి రావడం జరిగింది. దానిపై విచారణను జరిపిస్తామని మంత్రిగారు ప్రకటన చేసినట్లుగా పత్రికలలో చూసాను. ఈ విచారణ ఎంతవరకు వచ్చింది? బోగస్ ఆపరేషన్స్‌కు ఎవరు బాధ్యులు, వారిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? గ్రామాలలో సంగతి మీకు తెలియంది కాదు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు కాని, గతంలో వున్న ప్రజా ప్రతినిధులు కాని, కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ చేయిస్తే బాలికా సంరక్షణ పథకం క్రింద వారికి లబ్ది కలిగించే అవకాశం వుంది, మీరు ఆపరేషన్లు చేయించండని ప్రభుత్వం ప్రోత్సహించడం జరిగింది.

కరీంనగర్ జిల్లాలో ఈ విధంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకున్న వారికి అందించవలసిన బాలికా సంరక్షణ పథకం కాని, ప్రభుత్వ పరంగా అందించవలసిన ఇతర పథకాలు కాని అందజేయకపోవడంవల్ల 2000-01 సంవత్సరంలో కొత్తగా ఆపరేషన్స్ చేయించుకోమంటే మాకు దెబ్బలు పడే పరిస్థితి వుంది. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆ విధంగా ఆపరేషన్లను చేయడంవల్ల కొంతమంది చనిపోవడం జరిగింది. గతంలో, కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన వారిపై ఎటువంటి చర్య తీసుకోబోతున్నారో, నిర్దిష్టంగా చెప్పండి. గతంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన వారే దీనికి బాధ్యులు. రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల వారూ దీనిని గుర్తించడం జరిగింది, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. గౌరవ మంత్రిగారు ప్రకటన చేసారు కాని, ఇంతవరకు విచారణ చేస్తున్నట్లుగా ఎక్కడా దాఖలాలు కనిపించడం లేదు. మీరు టైమ్ లిమిట్ పెట్టి, సెప్టెంబరు మాసాంతం లోపల అందుకు బాధ్యులైన అధికారిపై చర్యలు

తీసుంటామని నిర్దుష్టంగా ప్రకటించండి. అలాగే ప్రభుత్వ పరంగా ఇవ్వవలసిన 'గర్ల్ ఛైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్' వంటి పథకాలను అర్హులైన వారికి అందరికీ అందేలా చర్యలు చేపట్టాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎస్.అరుణ : అధ్యక్షా , జీవన్ రెడ్డిగారు చెప్పిన విషయాన్ని నేను కరీంనగర్ జిల్లాకు వెళ్లినపుడు కూడా పరిశీలన చేయడం జరిగింది. ఇప్పుడు నేను రాష్ట్రం మొత్తమంతా పర్యటిస్తూ వస్తున్నాను. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలో వేసెక్టమీ ఆపరేషన్లను ఎక్కువ సంఖ్యలో చేయడం జరిగింది.

శ్రీ టి.జీవన్ రెడ్డి : బోగస్, బోగస్ ఆపరేషన్లు చేసారు.

DR. S. ARUNA: Please don't say that. I have verified it. I have toured Karimnagar district. నేను రాష్ట్రం మొత్తం పర్యటించాను. ఎక్కడా ఆపరేషన్ చేయించుకున్న మగ మనిషిని చూడ లేదు. నేను వెళుతూ, వెళుతూ మధ్యలో ఆగి ఇక్కడ ఏమి జరుగుతోందని అడిగాను. I made a surprise visit to the P.H.C. One male person was lying down. He was along with a woman. ఇక్కడ వేసెక్టమీ ఆపరేషన్ చేయించుకున్నాను, పడుకున్నాను, కాసేపట్లో నేను వెళ్లిపోతానని చెప్పారు. I never heard this type of positive answer from any man throughout Andhra Pradesh as in Karimnagar. అలాగే గౌరవ సభ్యులు కూడా గమనించాలి. ఇది పెద్ద ప్రాజక్ట్. అందులో అక్కడక్కడ కొన్ని కొన్ని మార్పులు జరిగి వుండవచ్చు. మీరు ఇతర రాష్ట్రాల నుంచి మనుషులను తీసుకొచ్చి చేసారని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి 3 నెలలు, 4 నెలలు పని కోసం మైగ్రెంట్ లేబర్ వస్తారు. వారికి ప్రసవం జరుగుతుంది, దానికి ఆపరేషన్ చేయక తప్పదు. అటువంటి వారిని ఇతర రాష్ట్రాల నుంచి తీసుకురావలసిన అవసరం లేదు. ఇక ఇన్సెంటివ్స్ విషయానికి వస్తే .....

SRI T. JEEVAN REDDY: Let the Hon'ble Minister enquire into it. We will prove it. మీరు ఎందుకు సభను తప్పుదోవ పట్టిస్తారు?

డా. ఎస్.అరుణ : నేను చెప్పిన తరువాత మీరు మాట్లాడండి. ఇన్సెంటివ్స్ ఇతర రాష్ట్రాలలో రు.125/- ఇస్తున్నారు కాని మన రాష్ట్రంలో రు.500/- ఇస్తున్నాము. ఆ విధంగా చాలా మంది మన రాష్ట్రానికి వచ్చి చేయించుకుంటున్నారు. అలాగే ఎక్కడైనా ఫామిలీ ప్లానింగ్ ఆపరేషన్ వల్ల చనిపోయి వుంటే, వారికి రు.1.00 లక్ష ఇన్సెంటివ్ ఇస్తున్నాము. మీరు ముసలి వాళ్లకు ఆపరేషన్లు చేసారని అన్నారు. మగవారిలో 60 సంవత్సరాల వరకు పునరుత్పత్తి ధారణ శక్తి వుంటుంది. ఏజ్డ్ పీపుల్‌కు కూడా ఆపరేషన్స్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. 60 సంవత్సరాలకు కూడా వారికి సంతానం కలిగే అవకాశం వుంటుంది. If any male person of 60 years comes to a doctor, he is bound to perform the vasectomy operation.

అలాగే గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను. మాకు ఒక టీమ్ వుంది, ఆ టీమ్ వారు వెరిఫై చేస్తారు, ఏమైనా ఇబ్బందులు వున్నట్లయితే, అందులో ఏమైనా ప్రాబ్లమ్ వుంటే మీరు వారికి ఇన్‌ఫామ్ చేసినట్లయితే ఖచ్చితంగా చర్యలు తీసుకోవడానికి వెనుకాడరు. ఒక మంచి పాజిటివ్ యాటిట్యూడ్‌తో వేసెక్టమీ ఆపరేషన్ కార్యక్రమం జరిగింది కరీంనగర్ జిల్లాలో. గుంటూరులో కాని, లేక కోస్టల్‌లోని ఇతర ఏరియాలలోకాని, రాయలసీమలో కాని, ఎక్కడా మగవారు ముందుకు రావడానికి కరీంనగర్ జిల్లా ఇన్‌స్పిరేషన్ అయిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎటువంటి మార్పులు జరిగినా దానిని సరిచేసుకోవాలి కాని మగవారు ముందుకు వచ్చిన ఒక చక్కటి కార్యక్రమాన్ని ఆ జిల్లా వారే తప్పు పట్టడం చాలా బాధాకరమైన విషయమని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్ : సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఒక చిన్న క్లారిఫికేషన్.

ఛైర్మన్ ః నో క్లారిఫికేషన్

శ్రీ టి.జీవన్ రెడ్డి ః స్పీకర్ సర్, కరీంనగర్ జిల్లాలో బోగస్ ఆపరేషన్లు జరిగాయని నేను గౌరవ మంత్రిగారికి ఖచ్చితంగా చెబుతున్నాను. మంథని, మహదేవపూర్, కాటారం, జగిత్యాల, – ఇలా కరీంనగర్ జిల్లాలోని మండలాలలోనే కాకుండా, పొరుగు రాష్ట్రాలైన చతీష్‌గడ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలనుంచి మహిళలను పురుషులను తీసుకొచ్చి ఎక్కువ సంఖ్యను బూస్ట్ అప్ చేయడం కోసం ఆపరేషన్లను చేయడం జరిగింది, ఇది ప్రభుత్వ దృష్టికి రావడం జరిగింది, నేను నిర్దిష్టంగా చెబుతున్నాను. Please order an enquiry. We will prove it.

అందుచేత మీరు ఒక హౌజ్ కమిటీని వేయండి. ఒకవేళ నా ఆరోపణలు ప్రూవ్ కాకపోతే నేను నా శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తానని చెబుతున్నాను. Let the Hon'ble Minister order an enquiry. Let her take the challenge. కరీంనగర్ జిల్లాలో బోగస్ ఆపరేషన్లు జరిగినట్లు రుజువు కాకపోతే, నేను నా సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. మీరు ఎంక్వైరీ చేయించండి. ఇది ఒక చక్కటి జాతీయ కార్యక్రమం. ఈ జాతీయ కార్యక్రమం నిర్వీర్యం అవడానికి కారణం అప్పటి కరీంనగర్ జిల్లా కలెక్టర్ దేబ్రత కంఠ. కేవలం ముఖ్యమంత్రి గారి మెప్పు పొందడానికి, భార్యకు ఆపరేషన్ అయితే భర్తకు, భర్తకు ఆపరేషన్ జరిగితే భార్యకు ఆపరేషన్స్ చేసారు. అదే విధంగా పొరుగు రాష్ట్రాలనుంచి తీసుకొచ్చి ఆపరేషన్లు చేసిన కేసులు కోకొల్లలు.

మీరు దయచేసి వారు కలెక్టర్‌గా వున్న 3 సంవత్సరాల కాలంలో, 1997 నుంచి 2000 వరకు కరీంనగర్ జిల్లాలో జరిగిన ఎఫ్.పి. ఆపరేషన్లపై ఎంక్వైరీ చేయించండి. బోగస్ ఆపరేషన్లు 25% కంటె తక్కువ వున్నట్లయితే నేను దేనికైనా బాధ్యత తీసుకుంటానని చెబుతున్నాను. Please order an enqujiry. దయచేసి సభను తప్పుదోవ పట్టించకండి. మీరు తెలుగుదేశం సభ్యుల అధ్యక్షతనే ఒక హౌజ్ కమిటీని వేయించండి. రుజువు చేయకపోతే నేను రాజీనామా చేస్తాను.

డా. ఎస్.అరుణ ః అధ్యక్షా, జీవన్ రెడ్డిగారి ఆవేదన నాకు అర్థమైంది, దాని గురించి మేము ఆలోచస్తూనే వున్నాము. వారు కంగారు పడవలసిన అవసరం లేదు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

ఈ సభలో ఎంతో మంది మెన్ వున్నారు, వుమెన్ వున్నారు. ఎంతమంది వేసెక్టమీ చేయించుకున్నారు, ఎంత మంది ట్యూబెక్టమీ చేయించుకున్నారు అనేది ఆలోచించినట్లయితే వేసెక్టమీ చేయించు కోవడం ఎంత కష్టమో మీకు అర్థమవుతుంది. అందులో ఏమైనా ప్రాబ్లమ్ వచ్చివున్నట్లయితే, మీరు లిస్ట్ ఇస్తే, ఏమైనా అవకతవకలు జరిగాయంటే, ఖచ్చితంగా ఎంక్వైరీ చేయడానికి సిద్ధంగా వున్నాను. మాకు ఒక టీమ్ వుంటుంది, ఎక్కడైనా తప్పు జరిగితే, ఆ టీమ్ వెళ్లి చెక్ చేస్తుంది. అందుచేత మీరు ఇబ్బంది పడి వుంటే, ఎక్కడైనా అవకతవకలు జరిగి వున్నాయని అనుకుంటే, మాకు తెలియజేసినట్లయితే, శిక్షించడానికి వెనుకాడబోము, సిద్ధంగా వున్నామని తెలియజేస్తున్నాను.

మ.12.10

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందల) ః ఇప్పుడు మంత్రిగారు జీవన్‌రెడ్డిగారు చేసిన స్పెసిఫిక్ ఎలిగేషన్‌మీద ఎంక్వయిరీ వేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఏ లెవెల్ ఆఫ్ ఎంక్వయిరీ? ఎప్పుడు వేస్తారు ? అనే విషయం కొంచెం క్లారిఫై చేయమనండి. టర్మ్ ఆఫ్ రెఫరెన్స్ ఏమిటి? ఎప్పటిలోపు ఎంక్వయిరీ పూర్తి చేస్తారు.ఏదో ఎంక్వయిరీ వేయడానికి సిద్ధంగా ఉన్నాము అన్నారు. అది వేశారా, లేదా? మళ్లీ అది అష్యూరెన్స్ కమిటికి వెళుతుంది. ఇది ఎక్కడి అన్యాయం? అసలు ఎప్పుడు వేస్తారో చెప్పమనండి.

డా.ఎస్. అరుణః ప్రతిపక్షనాయకులు, గౌరవసభ్యులు, రాజశేఖరరెడ్డిగారు చెప్పిన మాట విన్నాను. ఆ వివరాలు తప్పకుండా నాకు ఇవ్వమనండి. ఇద్దరం కూర్చుని మాట్లాడతాము. క్లియర్‌గా చెప్పమనండి. మేము తప్పక చర్య తీసుకుంటాము.

( అంతరాయం )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, ఈ సభ ఈ సమస్య మీద సీరియస్‌గా ఉంది. ఇది వారిద్దరికి సంబంధించిన వ్యవహారం కాదు. సభ అంతా ఈ మ్యాటర్‌కి సంబంధించి సీరియస్‌గా ఉంది. టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ ఎప్పుడు ఫైనలైజ్ చేస్తారు. ఏ లెవెల్‌లోచేస్తారు. Sir, now the House is seized of the matter. The Member has gone to the extent of informing the House that a number of irregularities were committed while performing the said operations. He categorically stated in case, he would unable to prove the same, he would resign. దయచేసి ఒక్కటే గమనించాలి. ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్‌లో జరిగిన ఇర్రెగ్యులారిటీస్‌వల్ల పెద్ద పెద్ద ప్రభుత్వాలే పోయాయి. కేంద్ర ప్రభుత్వంలో పోయాయి. దయచేసి అటువంటి ఇబ్బందులు రానివ్వవద్దని చెబుతున్నాను. మొత్తం మీద ప్రతి ఒక్కరికి చెడ్డపేరు రాకూడదు. 60 సంవత్సరాలు వయస్సు ఉన్న మగవారికి కూడా రీప్రొడక్టివ్ కెపాసిటీస్ ఉంటాయని మంత్రిగారు చెబుతున్నారు. రైట్ ఒప్పుకుంటాను. ఆ మగవాడికి సంబంధించిన భార్య మోనోపాజ్ రీచ్‌అయి ఉంటే ఎందుకు ఆపరేషన్ చేయాలి? నాకు ఇదేమీ అర్థం కావడం లేదు. మంత్రిగారు డాక్టర్, నాకు తెలుసు. ....

డా.ఎస్. అరుణః 60 సంవత్సరాల వయస్సులో పునర్వివాహం చేసుకున్న మగవారు ఉన్నారు. అటువంటి వారికి అవసరం ఉంటుంది.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఈ సమాధానము ఎంత అన్యాయమో చూడండి. మంత్రిగారి సమాధానం ఎంత భయంకరంగా ఉందో ఆలోచించండి.భార్యా, భర్త ఇద్దరూ ఉన్నారు. మగవాడి వయస్సు 60 సంవత్సరాలు. భార్య వయస్సు 55 లేక 56 ఉంటుంది. భార్య ఆల్‌రెడి మోనొపాస్ రీచ్ అయితే, అటువంటి కుటుంబానికి సంబంధించిన మగవాణ్ణి తీసుకువచ్చి ఆపరేషన్ చేస్తారు. మంత్రిగారు దానికి కారణం ఏమి చెబుతున్నారంటే, 60 సంవత్సరాలు ఉన్న మగవారు బైగమి చేసుకోరాదని చట్టం లేదని అంటున్నారు. బైగమి చట్టంలో ఉందా, లేదా? ఆవిడకు తెలియదా? ఇది ఎక్కడి అన్యాయం?

మంత్రిగారు చెప్పిన సమాధానం ఈ విధంగా ఉంది. 55 సంవత్సరాలు రీచ్ అయిన భార్య ఉన్న భర్త బలవంతంగా ఏదో కారణంవల్ల ఆపరేషన్ చేసుకుంటే, ఇది మొత్తం ఈ ప్రోగ్రామ్‌ని తప్పు పట్టించే ధోరణిలో ఉందా, లేదా? స్టాటిస్టిక్స్ కోసం నంబర్ కోసం ఈ విధంగా తీసుకువచ్చినట్లు అనిపిస్తోందా, లేదా? మంత్రిగారు దీనిని సమర్థిస్తున్నారు. ఎంక్వయిరీ ఎటువంటిది వేయిస్తారు, ఏ లెవెల్ అధికారులతో వేయిస్తారు, ఎప్పుడు వేయిస్తారు, ఈ విషయం చెప్పడానికి ప్రభుత్వాన్ని ముందుకు రమ్మనమనండి. నాకు ఏమీ అర్థం కావడం లేదు. 60 సంవత్సరాల వయస్సు ఉన్న మగవారికి ఆపరేషన్ చేయడం పూర్తిగా జస్టిఫై చేసుకుంటున్నారు. పొరుగు రాష్ట్రాల నుండి మనుషులను పట్టుకు వచ్చారా, లేదా, దయచేసి ఈ విషయంలో ఎంక్వయిరీ చేయించమనండి.

ఛైర్మన్ః మీరు అడిగినదానికి మంత్రిగారు సమాధానం చెప్పారు. ప్రభుత్వ రూల్స్ ప్రకారంగా ఎంక్వయిరీ వేస్తారు. ఏదయినా కంప్లయింట్ స్పెసిఫిక్‌గా ఉంటే మంత్రిగారికి అందచేయండి. ఆవిడ ఈ విషయంలో అన్ని ఎంక్వయిరీ చేయిస్తారు. ఈ మ్యాటర్ అయిపోయింది. హౌజ్ జీవన్‌రెడ్డిగారి రాజీనామాకు సంబంధించి ఇంట్రస్ట్‌గా లేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డిః మా నాయకులు చెప్పినట్లు ఫ్యామిలి ప్లానింగ్ ప్రోగ్రామ్ జాతీయ కార్యక్రమం.రాజ్యాంగానికి అతీతంగా ఈ కార్యక్రమాన్ని సంపూర్ణం చేయవలసిన భాద్యత మనందరి మీద ఉంది. అటువంటి కార్యక్రమం నిర్వీర్యమయ్యే విధంగా కరీంనగర్ జిల్లాలో గతంలో ఉన్న జిల్లా కలెక్టర్ కేవలం సంఖ్య బూస్టప్ చేయడానికి ఆంధ్ర రాష్ట్రానికే పరిమితం కాకుండా కరీంనగర్ జిల్లా పొరుగున ఉన్న ఛత్తీస్‌గడ్ నుండి కానివ్వండి, మధ్యప్రదేశ్ నుండి కానివ్వండి, మహారాష్ట్ర నుండి కానివ్వండి పురుషులను, మహిళలను తీసుకువచ్చి కరీంనగర్ జిల్లాలో బోగస్ ఆపరేషన్స్ చేసినట్లు ఉంది. ఈ విషయాన్ని గతంలో మేము ప్రభుత్వానికి తెలియచేసాము. మొత్తం పత్రికలు ఘోషించాయి. దయచేసి ఎంక్వయిరీ వేయమనండి. హౌజ్ కమిటిని ఏర్పాటు చేయమనండి. మేము రుజువు చేయకుండా ఉంటే నేను నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేస్తున్నాను. ఇది జాతీయ కార్యక్రమం . ఎంక్వయిరీ వేసినట్లయితే ఇక ముందు ఏ అధికారి కూడా ఇటువంటి బోగస్ ఆపరేషన్స్ చేయకుండా ఉంటారు. కాబట్టి ఎంక్వయిరీ వేయించి చర్య తీసుకోమని తమ ద్వారా కోరుతున్నాను.

CHAIRMAN: Mr . Jeevan Reddy , the House is not interested in your resignation. The Minister had already given an assurance that she would look into the matter. Kindly resume your seat.

శ్రీ వై. రామకృష్ణుడుః ఇది ఫ్యామిలి వెల్ఫేర్ ప్రోగ్రామ్. ఇది జాతీయ ప్రోగ్రామే కాకుండా మన రాష్ట్రంలో దీనిని ప్రత్యేకంగా తీసుకోవడం జరిగింది. ఈనాడు దేశం అంతా మనం తీసుకున్న కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ఈ పాపులేషన్ గ్రోత్ రేట్‌ను తగ్గించడానికి , వివిధ రాష్ట్రాలు మన రాష్ట్రం చేస్తున్న మంచి ఫ్యామిలి వెల్ఫేర్ ప్రోగ్రామ్స్‌ని అవలంభించాలని చూస్తున్నారు. ఈ ప్రోగ్రామ్స్ చేసేటప్పుడు ఒకటి, రెండు తప్పులుంటే ఆ పర్టిక్యులర్ కేసెస్ ఇవ్వమంటున్నాము. ప్రభుత్వం తరపున వెరిఫై చేయిస్తాము. ఈ ఇష్యూని ప్రొలాంగ్ చేయడం మంచిది కాదు. This is a good programme. It is not only implemented in Andhra Pradesh but throughout the country. ఎక్కడయినా ఒకటిరెండు అభ్యంతరాలుంటే వాటి వివరాలు ఇవ్వమనండి. వాటిని ప్రత్యేకంగా వెరిఫై చేయిస్తాము. ఈనాడు ఇంకా షార్ట్ డిస్కషన్స్ ఉన్నాయి. 304 ఉంది. ఈ సబ్జక్ట్ ఇంతటితో ముగిస్తే, తరువాతి సబ్జక్ట్ తీసుకోవచ్చు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఇష్యూ బాగా తీవ్రమయ్యింది. గౌరవసభ్యులు జీవన్‌రెడ్డిగారు చెబుతున్నారు. కరీంనగర్ జిల్లాలో కనీసం 25 శాతం నంబర్ బూస్టప్ అయ్యింది. ఏదో ఒక విధంగా బోగస్ ఆపరేషన్స్ అయినాయి. ఒక హౌజ్ కమిటిని వేయమనండి. రుజువు చేస్తామని వారు స్పెసిఫిక్‌గా చెప్పారు.

CHAIRMAN: I Dont think that a House Committee is required for this purpose. Anyhow, the Minister had assured that she would look into the matter.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః రామకృష్ణుడుగారు ఏమి చెబుతున్నారంటే, ఏది ఏదో ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ఫ్యామిలి ప్లానింగ్ ప్రోగ్రామ్. దేశానికి ఆదర్శవంతమయిందని అన్నారు. నాకు అర్థం కావడం లేదు. దేశానికి దేనిలో ఆదర్శవంతమయింది. బోగస్ ఆపరేషన్స్ చేయడంలోనా? దేనిలో ఆదర్శం . ఊరికే నంబర్ బూస్టప్ చేసే కార్యక్రమం కాదు. ప్రాపర్ ఎడ్యుకేషన్ కావాలి. అన్ని విధాలా ప్రోగ్రామ్ పాజిటివ్‌గా పోవాలి. మొత్తం మీద జనాభా తగ్గాలి. ఇటువంటి బోగస్ ఆపరేషన్స్ జరిగితే ప్రతి ఒక్కరికి లాభం కన్నా నష్టమె ఎక్కువగా జరుగుతుంది. ....

ఛైర్మన్ః పెద్దిరెడ్డిగారూ....

( Interruptions )

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః మీకు కొంచెమయినా మర్యాద లేకుండా పోతుంది. నేను మాట్లాడేటప్పుడు ఇంకొకరిని లేపిస్తున్నారు. మీరు ఎప్పుడయినా ఆ కుర్చీలో కూర్చొని ఏ ఒక్క మంత్రిని అయినా తాను మాట్లాడేటప్పుడు ఇంకొకరికి పర్మిషన్ ఇచ్చారా? ఈ విషయం ఒక్కటే చెప్పండి.

CHAIRMAN: Sri Rajasekahar Reddy garu, it is unfair on your part to make such a remark . You are taking your turns uninterruptedly and are treating the House time as your own. Kindly resume your seat.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః మంత్రులు మాట్లాడేటప్పుడు వారిని ఇంటరప్ట్ చేస్తూ, ఇంకొకరికి అవకాశం ఇచ్చారా? అలా ఎప్పుడయినా మీరు ఇచ్చినట్లు గుర్తు ఉందా?

CHAIRMAN : In fact, the Chair is very generous in your case.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఇంత పెద్ద ఎత్తున ఇర్రెగ్యులారిటిస్ జరిగాయి, కాబట్టి ఒక హౌజ్ కమిటిని అడుగుతున్నాము. హౌజ్ కమిటిని వేయించండి. విషయాలు తెలుస్తాయి.

CHAIRMAN: It is upto the Government to decide such a thing. Kindly resume your seat.

మ. 12.20

శ్రీ ఇ.పెద్దిరెడ్డి (హుజురాబాదు) :- అధ్యక్షా, జనాభా నియంత్రణ అనేది ఎంత పెద్ద పవిత్ర యజ్ఞమో మనందరకు తెలుసు. ఈ సభలోనే యునానిమస్‌గా ఒక మహోద్యమంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునివ్వడం జరిగింది. ఆ పిలుపుకి స్పందించే రాష్ట్రములోని ప్రజల, స్వచ్ఛంద సంస్థల, ఉద్యోగస్థుల, రాజకీయనాయకుల సహకారముతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు. మన వద్ద ఉన్న రెండు సంవత్సరాల గణాంకాలను చూస్తే, కేరళ తరువాత రెండవ స్థానములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ఉంది. కరీంనగర్ జల్లా విషయం ప్రస్తావించారు. మేమంతా ప్రత్యక్షంగా అన్ని క్యాంపుల్లో పార్టిసిపేట్ చేసి ప్రతి చోటా ప్రజలను మోటివేట్ చేయడం జరిగింది. సర్పంచుల దగ్గర నుండి అందరూ ఈ ఫ్యామిలీ ప్లానింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్యూబెక్టమీ ఆపరేషన్స్ కంటే వ్యాసెక్టమీ ఆపరేషన్స్ ఎక్కువగా జరిగాయి. వారుచెప్పినట్లు ఎక్కడైన ఒకటి, రెండు కేసుల్లో తప్పులు జరిగితే జరిగి ఉండవచ్చు. జిల్లా కలెక్టర్ డైరెక్టుగా ఆపరేషన్స్ చేయడు. He will give instructions to the concerned people. Concerned Doctors will perform operations. అలాగే వారిని మోటివేట్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ విధంగా జరిగే మంచి కార్యక్రమాన్ని ఇంత విలువైన సభలో తప్పుగా, నేరంగా మనం మాట్లాడుకోవడం వల్ల ఇంకెవరైనా ముందుకు వెళ్లి పనిచేస్తారా అనే విషయమై ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎక్కడైనా అటువంటి పొరపాట్లు జరిగితే ఎవరూ ఉపేక్షించాల్సిన పని లేదని గతంలో చెప్పడం జరిగింది. మాదయ్యాపూర్, మంథని ప్రాంతములో చాలా మంది మైగ్రేటెడ్ లేబర్ మహారాష్ట్ర నుండి వచ్చి, ఇక్కడ కుటుంబ నియంత్రణ క్యాంపు జరుగుతుంటే, మేము కూడా ఆపరేషన్స్ చేయించుకొంటామని చెప్పినప్పుడు అక్కడున్న డాక్టర్లు, సిబ్బంది వారికి కూడా కొన్ని ఆపరేషన్స్ చేసి ఉంటే ఉండవచ్చు. అలా ఆపరేషన్స్ చేసి ఉంటే అది జాతీయ నేరం కాదు కదా. వారు వేరే దేశం వారు కారు కదా. వారూ భారతీయులే కదా. అటువంటి దానికి పెద్ద తప్పుగా చెప్పాల్సిన అవసరం లేదని నా అభిప్రాయం. ఆపరేషన్స్ చేయకుండానే, చేసినట్లు పేర్లు నమోదు చేసి, డబ్బు ఎవరికైనా ఇప్పించి ఉంటే, ఆ విధంగా తప్పు జరిగినట్లు మీరు నిర్ధారించగల్గితే వారు తప్పకుండా శిక్షార్హులని

ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. దీని విషయమై హౌజ్ కమిటీ అవసరం లేదు. మరొక విధంగా మనం మట్లాడడం వల్ల ఈ ఉద్యమంలో పనిచేసే వారికి నిరాశ ఏర్పడుతుంది. ఇంతటి మహోద్యమాన్ని నీరు కార్చినవారమౌతాము. వ్యాసెక్టమీలో still we are first in the country. There is no doubt about it......అని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా 25% వరకు బోగస్ ఉన్నాయని సభ్యులు శ్రీ జీవన్‌రెడ్డి గారు చెప్పారు. 25 శాతం ఆపరేషన్స్ చేయకుండానే చేసినట్లు పేర్లు నమోదు చేయబడ్డాయా ? అది వారి అభిప్రాయమా ? లేక 25 శాతం ప్రజలను వేరే రాష్ట్రాల నుండి తీసుకు వచ్చి ఆపరేషన్స్ చేసినట్లా ? క్లారిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆపరేషన్స్ చేయకుండానే 25శాతం పేర్లను బూస్టప్ చేసినట్లు ప్రూవ్ చేస్తే ఆ జిల్లా మంత్రిగా నేను వారితోబాటే రిజైన్ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఈ నిండు సభలో మనవి చేస్తున్నాను. ఈ మంచి కార్యక్రమాన్ని మొత్తం మిస్‌లీడ్ చేసే విధంగా మనం చేయకూడదన్నది నా అభిప్రాయం. దీనికి నేను ప్రిపేర్డ్‌గా ఉన్నాను. ఈ కార్యక్రమంలో ఎక్కడైనా క్రింది స్థాయిలో పొరపాట్లు జరిగి ఉంటే జరిగి ఉండవచ్చు. పొరపాట్లు జరిగితే తప్పకుండా సరిచేసి చర్యలు తీసుకొంటాము. మొత్తం ఈ కార్యక్రమం తప్పు అనే పద్ధతిలో ఈ చర్చను ముందుకు తీసుకువెళ్లవద్దని నా అభిప్రాయం. దీని విషయమై ఇప్పటికే యింక్వయిరీకి ఆదేశించడం జరిగింది. రాష్ట్రం మొత్తంలో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని ఎంతో చక్కగా ముందుకు తీసుకు వెళుతున్నారు. ఈ విధంగా మాట్లాడితే వారు మానసికంగా పనిచేయడానికి ఒక అవరోధంగా ఉంటుందని, ఈ విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలని కోరుతున్నాను. తప్పు జరిగితే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. కానీ దీనిని ఒక ఇష్యూగా చేయడం మంచిది కాదని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, ఈ ఇష్యూలో రాజకీయాలు లేవు. యావత్ భారతదేశంలో, ఉన్న ప్రతి పెద్ద మనిషి దీనికి కట్టుబడి ఉన్నాడు. గత సమావేశాల్లో ఈ సభలో ఈ కార్యక్రమం విషయమై యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేశాము. ప్రభుత్వము చిత్తశుద్ధితో టార్గెట్స్‌ని మించి విజయం సాధిస్తే మేము కూడా అభినంధించడానికి సిద్ధంగా ఉన్నాము. దీంట్లో వెనక్కి పోవడం లేదు. ఇక్కడ ఒక అశం ప్రస్తావనకు వచ్చింది. సభ్యులు శ్రీ జీవన్ రెడ్డి గారి వద్ద 25 శాతం బోగస్ ఆపరేషన్స్ జరిగాయని సమాచారం ఉన్నట్లు ఆయన ఛాలెంజ్ చేసి చెపుతున్నారు. ఆయన ప్రూవ్ చేయకపోతే తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేస్తానని అన్నారు. I would really like to congratulate the Hon'ble Minister for Tourism. ఆయన మాట్లాడినప్పుడు in a way పొరపాట్లు ఒకటో, నాలుగో పదో ఉంటే స్పెసిఫిక్‌గా రమ్మన్నాడు. That means, in a way, he has accepted the mistake. జీవన్‌రెడ్డి గారు చెప్పినట్లు 25 శాతం తప్పులను ప్రూవ్ చేస్తే ఆయన (మంత్రి ) రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశాడు. అలా జరగలేదంటే ఈయన (జీవన్‌రెడ్డి) రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేసుకొన్నారు. వీరిద్దరి ఛాలెంజ్‌ని ఎవరు తేల్చేట్లు. Now the challenge has come from the Government. So, it is all the more imperative and necessary to constitute a House Committee. లేకపోతే ఏమి జరుగుతుందంటే ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఆషామాషీగా ఫ్యామి ప్లానింగ్ లాంటి అంశాన్ని, దుర్వినియోగపరచి డబ్బులు, అనవసరమై క్రెడిట్ సంపాదించుకొంటున్నారనే కార్యక్రమంగా చేసుకొంటున్నారని అనుకోవాల్సి వస్తోంది. దీని విషయమై తప్పకుండా హౌజ్ కమిటి వేయాలని కోరుతున్నాను. కేవలం అంకెల గారడీ చేస్తున్నారని తెలుస్తోంది. దయచేసి మీరు హౌజ్ కమిటి వేయండి. I would, therefore, request your honour to kindly direct the Government to constitute a House Committee.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, అనవసరంగా ఈ అంశాన్ని ప్రొలాంగ్ చేసి, మరీ కాంప్లికేట్ చేసుకొంటున్నాము. ఫ్యామిలీ ప్లానింగ్ కార్యక్రమం పీస్‌ఫుల్‌గా, విజయవంతముగా ఆంధ్రప్రదేశ్ లో జరుగుతోంది. ఇటువంటి ఛాలెంజస్‌కి, కౌన్టర్ ఛాలెంజస్‌కి తావు లేదు. ప్రతి మంచి కార్యక్రమం పైన హౌజ్ కమిటీ వేయమంటే అది మంచిది కాదు. గౌరవ సభ్యుల దృష్టికి వచ్చిన ఒకటి, రెండు ఇన్‌సిడెంట్స్‌పై యింక్వయిరీ వేస్తామని చెపుతున్నారు. ఒక్క పర్సన్‌ని దృష్టిలో పెట్టుకొని అలిగేషన్స్ చేసి, దానిపైన హౌజ్ కమిటీ వేయమని కోరి సభా సమయాన్ని వృథా చేయడం మంచిది కాదు. అందుకని హౌజ్ కమిటీ అక్కరలేదు.

It is a good programme. Let it go smoothly and fairly. Whatever suggestions, you want to give, you can give the same to the Government. If possible, we will implement them.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా , అధ్యక్షా....

CHAIRMAN : let us close the topic.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- జీవన్‌రెడ్డి గారు క్లారిఫికేషన్ అడుగుతానంటే అవకాశం ఇవ్వకపోతే ఎట్లా ? భలేవారే. మీరు అవకాశం ఇవ్వండి.

CHAIRMAN : The House does not ask for the resignation of Sri . T. Jeevan Reddy. Do not waste the time of the House. Kindly co-operate with the Chair.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- ఈ హౌజ్‌లో కేవలం మంత్రులు మాత్రమే మాట్లాడాలా. సభ్యులు మాట్లాడక్కరలేదా ?

CHAIRMAN: Kindly cooperate with the Chair. అందరూ మాట్లాడుతున్నారు. అవకాశం ఇస్తే గంటలకొద్దీ మాట్లాడుతున్నారు.

శ్రీ టి.జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు స్పందించినందుకు ధన్యవాదాలు. కుటుంబనియంత్రణ కార్యక్రమం జాతీయ కార్యక్రమం. మనందరకూ తెలిసిందే. దీనిని రాజకీయాలకు అతీతంగా చేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసే విధంగా కేవలం సంఖ్యని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ జిల్లాలో ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ చేసే ముందు we have to verify as to whether the couple is eligible or not. దీనితో సంబంధం లేకుండా గతంలో భర్తకి ఆపరేషన్ జరిగి ఉంటే నేడు భార్యకి, భార్యకి ఆపరేషన్ జరిగి ఉంటే నేడు భర్తకు ఆపరేషన్ చేశారు. అంతేకాకుండా, మా నాయకుడు అన్నట్లు 60 సంవత్సరాల పైబడి రిప్రోడక్టివ్ కెపాసిటీ కోల్పోయిన వారికి కూడా ఆపరేషన్స్ చేశారు. పొరుగు రాష్ట్రాల ప్రజలకు కూడా ఆపరేషన్స్ చేసినట్లు మంత్రి గారు ఒప్పుకొన్నారు.

మ. 12.30

ఈ ప్రాంతాలలో అనుమతించామని చెపుతున్నారు. మీరు ఒకటి, రెండు అంటే కాదు. నాకు తెలిసి కరీంనగర్‌లో 25 శాతం కాకుండా యింకా ఎక్కువ జరిగాయి . నేను పెరొఫై చేయించమని అడుగుతున్నాను. అది నిజమయినట్లయితే గౌరవ మంత్రి గారు వారి సభ్యత్వానికి రాజీనామా చేయడానికి సిద్ధంగా వుండాలి అని నేను మీ ద్వారా కోరుతున్నాను. యావత్ కరీంనగర్ జిల్లాలో ఇతర ప్రాంతాలలో చేయించిన ఆపరేషన్సు తీసుకుని వారు చేయించినట్లుగా అంటున్నారు. కనుక దీనికి వాస్తవంలో హౌస్ కమిటీ వేయించాలి. I am sticking to my challenge. Let the Government order an enquiry by a senior officer or appoint a House Committee

శ్రీ వై.రామ కృష్ణుడు :- ఇందాకే చెప్పడం జరిగింది. ఇటువంటి ప్రధానమయిన కార్యక్రమాల మీద మనం హౌస్ కమిటీ వేయాలి, ఎంక్వయిరీ వేయాలి అనడం మంచిది కాదు. గౌరవ సభ్యులు తమ వద్ద వున్న ఇన్ఫర్మేషన్ యిస్తే డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ వేయడం జరుగుతుంది.

CHAIRMAN: Do you want to discuss the twin cities drinking water problem?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :- అధ్యక్షా, సమయం 45 నిమిషాలు మాత్రమే వుంది. మాకు అక్కరలేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, ఇంత ముఖ్యమయిన జాతీయ కార్యక్రమాన్ని ఈ రాష్ట్రంలో చాలా ఈజీగా తీసుకుంటున్నట్లు కనపడుతున్నది. మా సూచనలో చాలా స్పెసిఫిక్‌గా కరీంనగర్ జిల్లాలో 25 శాతం బోగస్ ఆపరేషన్స్ జరిగినట్లు వుంది. కనుక దాని మీద మీరు ఎంక్వయిరీ వేయండి . మంత్రి గారు ఎంక్వయిరీ చేయిస్తామంటున్నారు. హౌస్ కమిటీ కాకపోతే కనీసం ఒక సీనియర్ ఐ.ఏ.ఎస్ అధికారిని అయినా వేసి ఎంక్వయిరీ చేయించండి. ఒక సీనియర్ అధికారిపై డిపార్ట్‌మెంట్ జూనియర్ అధికారిని వేసి ఎంక్వయిరీ వేయించడం ఎంతమటుకు సబబు? ఆ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఒక జె.డి. లేదా డి.డి చేత ఎంక్వయిరీ చేయిస్తే ఎలాగండీ? కలెక్టరు మీద సీనియర్ ఐ ఏ ఎస్ అధికారిచేత ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా వున్నారా?

శ్రీ వై.రామ కృష్ణుడు :- దీని మీద యింత రాద్ధాంతం చేయవలసిన అవసరం లేదు. Government is clear. Whatever cases and information is submitted to the Government by the Hon'ble Member, that will thoroughly be enquired into by the departmental officers. Definitely we will take action and inform the Hon'ble Member of the action taken.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, ఇది సీరియస్ ఎఫయిర్. ఖచ్చితంగా ఈ సభలో యిప్పుడు జరిగిన విషయాలు విన్న ఏ ఒక్కరయినా నూటికి నూరు శాతం విషయాన్ని అర్థం చేసుకుంటారు. తప్పనిసరిగా ఇది ఇర్రెగ్యులర్‌గా జరుగుతున్నది అని యింత చర్చ ద్వారా ఎస్టాబ్లిష్ అయింది. అయినా ఈ ప్రభుత్వం ముందుకు రాకపోవడం విచారకరం . ఐ.ఎ.ఎస్. ఆఫీసరు పైన ఎంక్వయిరీ చేయిస్తామని అంటే వాళ్లు ఏ విధంగా హ్యాండిల్ చేసేదీ తెలుస్తుంది. అన్ని విధాలుగా ప్రోగ్రామ్ ముందుకు పోవాలి. దేశానికి రాష్ట్రానికి అవసరమయిన విషయం . We are second to none in encouraging this programme. తప్పనిసరిగా దేశ జనాభా విషయమై కోపరేట్ చేస్తామని చెప్పిన ప్రోగ్రాము యిది. ఈ విషయమై నిర్వహించిన కార్యక్రమంలో 25 శాతం బోగస్ అని చెపుతూ వుంటే కూడా డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ అంటూ, ఐఎఎస్ ఆఫీసరుపై డిపార్ట్‌మెంటుకు సంబంధించిన జూనియర్ ఆఫీసరుతో ఎంక్వయిరీ చేస్తాము అంటున్నారు. దీనిని బట్టి ఈ ప్రభుత్వానికి ఈ విషయమై ఎంత చిత్తశుద్ధి వుందో తెలుస్తోంది. కనుక నేను మా కాంగ్రెసు పార్టీ తరపున నిరసన తెలియజేస్తున్నాను.

CHAIRMAN: We are going to the next 304.

## 2. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జరిగిన హింసను గురించి

శ్రీ ఎన్.రఘు వీరా రెడ్డి (మడకశిర) :- అధ్యక్షా, దీనికి కేవలం 45 నిమిషాలు మాత్రమే వుంది. ఇది చాలా ముఖ్యమయిన విషయం కాబట్టి యిప్పుడు ప్రారంభించినప్పటికీ కూడా రేపు కూడా కంటిన్యూ చేయించాలని కోరుతున్నాను. ఇటీవల జరిగినటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో చాలా హింస జరిగింది. దళితులు, వెనుకబడిన తరగతుల మీద మరీ ఎక్కువగా హింస జరిగింది. అందుకు బాధ్యత ఈ ప్రభుత్వం నడుపుతున్న పార్టీదే. ఈ ప్రభుత్వానిదే. .

దీనికి సంబంధించి ఒక నోట్ హోమ్ మంత్రి గారు సర్క్యులేట్ చేశారు. అది చూస్తే చాలా ఆశ్చర్యం వేస్తున్నది. ఇందులో Polling went off peacefully barring a few incidents-- అంటారు. అంటే ఇంకా ఎన్నో సంఘటనలు జరిగాయి. అయితే మంత్రి గారికి యింకా సంతృప్తి కలిగినట్లుగా నాకు కనపడటం లేదు. మేము చాలా స్పష్టంగా అడిగాము. నోటీసు యిచ్చినపుడు షెడ్యూల్డ్ కులాలు, తరగతులు, బి.సి లు , మైనారిటీస్ అంతా కాంగ్రెసు పార్టీకి ఓట్లు వేయాలన్న దృష్టితో వున్నారు. అందుకని చాలా పెద్ద ఎత్తున హింసకు పాల్పడ్డారు. చంపడాలు చేశారు. మంత్రి గారు ఈ ఎన్నికలలో షెడ్యూల్ కులాలు, తరగతుల మీద జరిగిన జనరల్ స్టాటిస్టిక్స్ మాత్రమే యిచ్చారని తెలియజేస్తున్నాను. మొన్న జరిగిన ఎలక్షన్స్‌కు సంబంధించి మంత్రిగారు లెక్కలు యివ్వలేదు. 1995లో జరిగిన లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించి యిచ్చారు. ఇటీవల జరిగిన లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు సంబంధించిన ఫిగర్స్‌ను కంపేర్ చేసి చూస్తే ఆ విషయం స్పష్టంగా తెలుస్తుంది.
మ.12.40

సంవత్సరం సంవత్సరానికి కేసులు తక్కువ అవుతున్నాయని చెబుతున్నారు. కేసులు బుక్ చేయకుండాపోతే, ఎంతోమంది చచ్చిపోతే పోలీసులు ప్రభుత్వం వారు కుమ్మక్కై బాధితులను విస్మరించి తెలుగుదేశంపార్టీకి సంబంధించిన వాళ్ల మీద కేసులు పెట్టకపోతే ఈ స్టాటిస్టిక్సు ఎవరు నమ్ముతారు? ఎట్లా జరుగుతుంది? దయచేసి మీరు ఆలోచన చేయవసిన విషయం . ఈ నోటు మేము ఇచ్చినటువంటి నోటీసుకు అనుగుణంగా లేదు. ప్రభుత్వం కాకి లెక్కలు చెప్పి తప్పించుకోడానికి చేసినటువంటి ప్రయత్నం. చాలా బాధ వేస్తోంది. మొన్న రెండు రోజులు రాష్ట్రంలో ఉన్న కరువు గురించి మాట్లాడుకున్నాము. ఈ రోజు తెలుగుదేశం పార్టీకి , ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నోరు విప్పినా, ఓటు వేసినా వాళ్లను ఎలిమినేట్ చేసే టటువంటి ప్రక్రియ జరుగుతున్నది. ఈ రోజు హింసకు గురి అవుతున్న వాళ్లను గురించి మాట్లాడడం చాలా బాధ కలుగుతున్నది. పాము తన పిల్లలను తానే తింటుందని అనేటటువంటి మాట వింటున్నాము. ఈ రోజు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వమే తన విధానాలకు వ్యతిరేకంగా ఓటు చేసిన వాళ్లను ఎన్నికల తరువాత కూడా హత్యలు చేయడం వాళ్లను కాల్చిపారవేయడం చాలా దురదృష్టకరమైన విషయం . ఆ పాముకు ఈ ప్రభుత్వానికి పెద్ద తేడా లేదని నేను భావిస్తున్నాను. స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్ అయినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ ఒక రహస్య ఎజండాను తన ముందు ఉంచుకొన్నదని స్పష్టంగా అర్థం అవుతుంది. ఈ ఎన్నిల ప్రక్రియ పూర్తి చేస్తూ వాళ్ల రహస్య ఎజండాలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఇతర పార్టీ వాళ్లు నామినేషన్ వేయకూడదు . ఒక వేళ నామినేషన్ వేసినా వారు ఉపసంహరించుకోవాలి. ఒకవేళ ఉపసంహరించుకోకపోతే వాడు ప్రచారం చేసుకోవద్దు. ఒకవేళ ప్రచారం చేసుకొన్నా ఎన్నికలలో గెలవవద్దు. ఒకవేళ ఎన్నికల్లో పొరపాటున గెలిస్తే వాళ్లను హతమార్చడం జరుగుతోంది. రహస్య ఎజండా తెలుగుదేశం పార్టీ చేసుకొన్నదే అనేదిఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా నాకు అయితే అర్థం అవుతుంది. దీనికి పూర్తిగా ఈ రహస్య ఎజండాకు స్క్రీన్ ప్లే, దర్శకత్వం ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు, వీళ్లు అందరూ కూడా వాళ్ల కర్తవ్యాన్ని, విధిని నిర్వర్తించారని చెప్పడానికి ఎటువంటి సంకోచం లేదు. ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికలు అయిపోతే గెలుపు ,ఓటములను బేరేజు వేసుకోవడం అవసరం . ఈ రోజు తెలుగుదేశం పార్టీకి ఘోర పరాజయం జరిగింది. స్థానిక ఎన్నికలను వీళ్లు తీసుకొన్నటువంటి ప్రజా వ్యతిరేకం వాళ్లు అర్థం చేసుకోవాలి. వాళ్లు చేస్తున్నటువంటి అక్రమాలను, అవినీతిని విశ్లేషించకుండా ఈ రోజు వాళ్లు ఓడిపోయామని కాంగ్రేస్ పార్టీకి గణనీయంగా సీట్లు వచ్చాయి. ఈ ప్రభుత్వం వాళ్ల మీద ప్రతికారం తీర్చుకొనేటటువంటి దానిలో నిమగ్నమైంది. ముఖ్యమంత్రిగారు ఎన్నికల ముందు చాలా ఎక్కువగా శ్రీరంగ నీతులు చెబుతారు. నేరస్థులకు అవకాశం ఇవ్వకూడదని మేము దానికి కమిట్ అయినామని అంటూ తద్విరుద్ధంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. కేవలం కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఈ అసెంబ్లీ వేదిక మీద కపత్రాల వెంకటప్పనాయుడు అనే అతను పట్టపగలు 6 హత్యలు చేస్తే 4 గంటల సేపు చర్చ జరిగితే ఫ్యాక్షనిజం నిర్మూలించాలని ఒక హౌస్ కమిటీ వేశారు. అటువంటి వ్యక్తికి జిల్లా పరిషత్తు టెరిటోరియల్ నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ టికెట్టు ఇచ్చినటువంటి ఘనకీర్తి ఈ ప్రభుత్వానికి, ఈ ముఖ్యమంత్రిగారికి , తెలుగుదేశం పార్టీ అధ్యక్షునికి దక్కుతుందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

(అంతరాయం)

మంత్రిగారు దయచేసి మీరు గుండె మీద చేయి వేసుకొని చెప్పండి . అక్కడ కంప్లైంటు ఇచ్చేటటువంటి దిక్కుకూడ లేదు.

(అంతరాయం)

నవ్వండి నాయనా, నవ్వండి, ఎల్లకాలం ఇదే విధంగా వుంటుందని దయచేసి అనుకోవద్దు . బాదితులు అయిన వారు 10 సంత్సరాల క్రితం ఊరు వదిలి ఆరోజు వస్తే వాడిని చంపితే ఎవరు లేరు . ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే సూమోటోగా కేసు పెట్టవలసింది పోయి ఆ రోజు కంప్లైంటు కూడా ఇవ్వలేదు. కేసు పెట్ట లేదని అంత ఘనంగా చెప్పుకుంటున్నారా మంత్రిగారు సిగ్గుతో తలవంచుకోవలసిన విషయం . ప్రజాస్వామ్యంలో ఇటువంటివి వెనుకవేసుకోవడం ఎవరికి మంచిది కాదు. ప్రభుత్వమే వుంటే మంత్రిగారు ఆ విధంగా మాట్లాడే వారు కాదు . ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో రామకుప్పం మండలంలోని గుడిపల్లి ప్రాదేశిక సభ్యులుగా ఇద్దరికి తెలుగుదేశం పార్టీ టిక్కెట్లు ఇచ్చారు. వాళ్లు ఎవరు అంటే 1999 అక్టోబరు, 11వతేదీన రామకుప్పంలో జరిగిన మతకలహాలలో వాళ్లు ఇద్దరు ప్రధానమైన ముద్దాయిలు. ఎఫ్ఐఆర్ 58/99 , ఈ రోజు కూడా వాళ్లు ముద్దాయిలుగా ఉన్నారు. మైనారిటీస్ ఎవరు ఉన్నారో వాళ్ల మీద దాడులు చేసినటువంటి వారికి తెలుగుదేశం పార్టీ టిక్కెట్లు ఇచ్చి గెలుపించుకొన్నటువంటి గొప్ప ఘనకీర్తి ఈ తెలుగుదేశం పార్టీకి అందులోనూ ముఖ్యమంత్రిగారి నియోజకవర్గంలో జరిగిందని మీ అందరికి మనవిచేస్తున్నాన. ఆ విధంగా రాష్ట్రం మొత్తం మీద తీసుకున్నా తెలుగుదేశం పార్టీ వాళ్లు దారిదోపిడి చేసే వాళ్లికి టిక్కెట్లు ఇచ్చారు. మత కంపెనీలు నడుపుతున్నటువంటి వాళ్లకి టిక్కెట్లు ఇచ్చారు. దొంగసారా యదేచ్ఛగా చేసుకొన్న వాళ్లకి టిక్కెట్లు ఇచ్చారు. ఐపిసిలో ఎన్ని సెక్షన్సు ఉన్నాయో అన్నీ సెక్షన్సుకు ఎట్రాక్టు అయినట్టి నేర చరిత్ర ఉన్నటువంటి వాళ్లకి తెలుగుదేశం పార్టీ టిక్కెట్లు ఇచ్చారు. అది నిజమా కాదా దయచేసి అలోచన చేయండని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ ఉద్భవించింది ఎన్నికలు కోసం, అధికారం కోసం కాదు. ఈ దేశ స్వాతంత్ర్యం కోసం ,ఈ దేశంలో ఉన్న పేదరికం నిర్మూలన చేయడం కోసం . ఈ దేశంలో ఉన్న అసమానతలు తొలగించడం కోసం . మాకు బాగా తెలుసు మేము కూడా అర్ధం చేసుకోగలం . ఈ తెలుగుదేశం పార్టీ ఉద్భవించిందే కేవలం అధికారం కోసం . కేవలం అధికార వాంఛ తప్పా రెండోది లేదు. అధికార పీఠం కోసం ఎంతకైనా ఒడిగట్టగలరు . ఎంతకైనా దిగజారుతారు, ఎంతపని చేయడానికి వెనుకాడరని మాకు బాగా తెలుసు. ఈ ఎన్నికల్లో డబ్బు యధేచ్ఛగా ఖర్చు పెట్టారు. ఒకటి, రెండు ఉదాహరణలు మాత్రమే నేను చెబుతాను . చిత్తూరు జిల్లాలో పెనుమూరు మండలంలో నీర్రగుంట గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ముఖ్యమంత్రిగారి ఇంట్లో పనిచేసే నాగరాజునాయుడు అనే అటెండరు అభ్యర్ధి కోసం 3 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇది నేను చెప్పేది కాదు . తెలుగుదేశం పార్టీ సమావేశంలో శ్రీ వి. హరిబాబునాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యుడు అతని మాట్లలో రిపోర్టు అయినటువంటిది. ఒక అటెండరు ఆ విధంగా ఖర్చు పెడతాడా, ముఖ్యమంత్రిగారి అటెండరు అంత ఖర్చు పెడతాడా? ఎం .పి.టి.సి. తెలుగు దేశం పార్టీ సభ్యునికి 10 వేల రూపాయలు ఇచ్చారు. జడ్.పి.టి.సి . సభ్యునికి 2 లక్షల నుంచి 5 లక్షల రూపాయల వరకు పార్టీ తరపున డబ్బు ఇచ్చారు. యధేచ్ఛగా డబ్బు ఖర్చు పెట్టారు.

మ.12.50

అదేవిధంగా అక్రమ మద్యంగురించి చెప్పాల్సి వస్తే ఈ కరువులో త్రాగటానికి నీరు దొరకలేదుగాని ఆ రెండు నెలలు త్రాగటానికి నీటికి బదులు అక్రమసారాను, చీప్‌లిక్కర్‌ను ప్రతి ఇంటిలోనూ డ్రమ్ములు డ్రమ్ముల కొలది నింపిన ఘనకీర్తి ఈ ప్రభుత్వానికి, ఈ తెలుగుదేశం పార్టీకి దక్కుతుంది.

శ్రీ కడియం శ్రీహరి: అన్ని పార్టీలకా లేక ఒక్క పార్టీకేనా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: కొన్ని సంఘటనలు ఉన్నాయి. నీరు పీకలదాకా త్రాగించిన కారణాన మత్తునుండి కోలుకోకుండా చనిపోయినవారు ఉన్నారు. దానికి బాధ్యులు మీరు కాదా? ప్రతి మండలానికి ఒకటి, రెండు లారీల మద్యం లోడును దింపారు. ఎన్ని కేసులు మీరు పెట్టారు? మీకు తెలుసు, ఈ రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్కటైనా ఇటువంటివి పట్టుకున్నారా? కేసులు పెట్టారా? దయచేసి తెల్పండి. ప్రచార సామగ్రిగురించి ఇక చెప్పాల్సిన అవసరం లేదు. ఎంత నీచానికి దిగజారారంటే ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్‌లో కూడా తెలుగుదేశంకు సంబంధించినవి ముద్రించారు. గ్రామాల్లో పంటలు ఎండిపోయాయి. ఓట్లు రాకపోయినా పసుపు పచ్చ బ్యానర్లు , జెండాలతో ఊర్లు పసుపుమయం అయ్యాయి. వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. ప్రజాస్వామ్యాన్ని పరిహసించే పనులు ఎవరూ చేయవద్దని నా అభిప్రాయం. దయచేసి ఆలోచించండి.

ఈ రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి అయినా స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రచారానికి పోయారా? రామారావుగారు మొదలుకొని కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఎవరూ కూడా ఇంతవరకు స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రచారానికి పోలేదు, పోలేదు. ఈ దేశంలో కూడా ఏ ముఖ్యమంత్రి స్థానికసంస్థల ఎన్నికల్లో ప్రచారానికి పోయినట్లు నాకు తెలిసినంతవరకు లేదు. మొన్న కర్ణాటకలో స్థానికసంస్థల ఎన్నికలు జరుగుతుంటే ఎస్.ఎమ్. కృష్ణగారు నిజంగా మంచి మాట చెప్పారు. గ్రామాల్లో ప్రజలు జరుపుకునే ఎలక్షన్స్‌కు ప్రచారానికి తాను రానని చెప్పారు. రాజశేఖరరెడ్డిగారు కూడా ప్రచారానికి నేను వద్దు, ఎవరూ వద్దు , ప్రజలనే నిర్ణయించుకోనీయమంటే ముఖ్యమంత్రిగారు మాత్రం హెలికాప్టర్ తీసుకుని 86 ఎన్నికల సభల్లో మాట్లాడారు. ప్రచారానికి పోవడమే తప్పంటే, సభల్లో మాట్లాడుతూ స్థానికసంస్థల స్ఫూర్తిని మంటగలిపే విధంగా ఈ ఎలక్షన్స్ తరువాత కాంగ్రెస్ పార్టీ భూతద్దం పెట్టి వెతికినా కనపడదని, ఈ ఎలక్షన్స్ తరువాత కాంగ్రెస్‌పార్టీ కనుమరుగవుతుందని వారు చెప్పిన మాటలు జనం ఇంకా మరచిపోలేదు. కాంగ్రెస్ పార్టీ ఫినిష్ అయిపోతుందని, ఫినిష్ చేస్తామని చెప్పారు. మహబూబ్‌నగర్‌లో ఒక సభలో మాట్లాడుతూ నీటిపారుదలకు సంబంధించిన ప్రాజెక్ట్‌లు అన్నీ ఒక సంవత్సరంలో పూర్తిచేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పటం వాస్తవమా, కాదా? దయచేసి ఆలోచించండి. మహబూబ్‌నగర్‌లోని నీటి ప్రాజెక్ట్‌లన్నీ పూర్తిచేయటానికి ఈరోజు రూ.6000 కోట్లు అవుతుంది. కేవలం ఓట్ల కోసం కక్కుర్తిపడి అటువంటి వాగ్దానాలు చేశారు. 24 గంటలూ గ్రామాల్లో కరెంట్ ఇస్తామని చెప్పారు. అది నిజంగా జరిగిందా? తరువాత 12 గంటలు రైతులకు కరెంట్ ఇస్తామని చెప్పారు. ఎలక్షన్స్ అయిన మరుసటి రోజే 9 గంటలు కాదు, 4 గంటలు కూడా కరెంట్ ఉండటంలేదని మంత్రివర్గంలోని మంత్రులే చెప్పిన సంగతి మీకు గుర్తుచేస్తున్నాను.

ఎన్నికల్లో అనేక అక్రమాలు జరిగాయి. బలవంతపు ఉపసంహరణలు జరిగాయి. ధర్మవరం, పెద్దవరుగూరులో కేండిడేట్స్‌ను విత్‌డ్రా చేపించారు. కర్నూలులో 11 జడ్.పి.టి.సి.ల్లో యునానిమస్ అయ్యాయి. ఏ పరిస్థితుల్లో యునానిమస్ అయ్యాయి? స్వచ్ఛందంగా అయ్యాయా? మంత్రులందరి అధికారం అడ్డంపెట్టుకుని అయ్యాయా? కర్నూలును ఈ రాష్ట్రంలో ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రిగారు ప్రశంసిస్తున్నారు. ఇంతకంటే సిగ్గుమాలినది ఏదైనా ఉందా? ఉపసంహరణలు చేపిస్తున్నారు. అనంతపురం జిల్లాలోని బచ్చలపల్లి అనే గ్రామంలో కాంగ్రెస్ తరఫున నామినేషన్ వేసి నాలుగు రోజుల ప్రచారం పూర్తిచేసిన తరువాత అతని ఇంటికివెళ్లి అతనిని విత్‌డ్రా చేసుకోమని బెదిరించటమేకాకుండా అతని జీపుకు బలవంతంగా తెలుగుదేశం జెండా కట్టిన నీచ చరిత్ర మీకు ఉందో, లేదో ఒక్కసారి ఆలోచన చేయండి. పాపిలిలో ఒక ఎమ్.పి.టి.సి. మెంబర్‌వద్దకు మంత్రులు వెళ్లి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని చెప్పవలసినదిగా అడిగారు. అతను ఆవిధంగా చేయకపోతే అతనిని ఎలక్షన్స్‌కు రెండు రోజులముందు తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీ మంత్రులు ఇంట్లో పెట్టుకోవటం జరిగింది. ఎలక్షన్స్‌లో అతనికి ఏజెంట్స్ కూడా లేరు. అయినప్పటికీ అతను కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్.పి.టి.సి.గా గెలవటం జరిగింది. దానితోనైనా మీకు బుద్ధి రాలేదా? ఆలోచన చేయమని చెబుతున్నాను.

ఈ ఎలక్షన్స్‌లో కాంగ్రెస్‌పార్టీకి ఓట్లు వేస్తారనే దుగ్దతో ఎస్.సి., ఎస్.టి. వారిని విపరీతంగా హెరాస్ చేశారు, చంపారు, గ్రామాలు విడిచి పారిపోయేట్లు చేసిన సంఘటనలు కొన్ని వందలు ఉన్నాయి. కేవలం రెండు, మూడు మాత్రం ఈ సభద్వారా గౌరవసభ్యుల దృష్టికి తేదలచాను. తిమ్మయ్యగారిపల్లె , చిట్వేల్ మండలం, కడప జిల్లాలో ఒక సంఘటన జరిగింది. జస్టిస్ పున్నయ్యగారు కూడా అక్కడకు వెళ్లారు. అక్కడ పోలీస్ పికెట్ ఒకటి ఉంది. గత ఎలక్షన్స్‌లో అనేకసార్లు వారిని ఓటింగ్‌కు రానీయలేదు. మొన్న ఎలక్షన్స్‌కు ఒక రోజు ముందు ఉన్న పోలీస్ పికెట్‌ను విత్‌డ్రా చేశారు. మొన్న కూడా వారిని ఎలక్షన్స్‌లో పాల్గొనటానికి రానీయలేదు. వారిని మరలా ఊరు విడిపించారు. ఇది వాస్తవమా, కాదా? మహబూబ్‌నగర్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం, కల్వకోల్ అనే గ్రామంలో ఒక ఎస్.సి. యూత్ బాలస్వామిని మండుతున్న మంటలలో తెలుగుదేశంపార్టీవారు సజీవంగా కాల్చివేశారు. దానికి మీరేమంటారో దయచేసి చెప్పండి. తుంగతుర్తి నియోజకవర్గంలో నవ్వులతండా అనే గ్రామంలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయలేదని ట్రైబల్స్‌ను కొట్టడమే కాకుండా ఈనాటివరకు వారిని గ్రామంలోకి వెళ్లనీయలేదు. ట్రైబల్ తండాలోని ఒక ట్రైబల్ మహిళను రేప్ చేసి వారు ఊరు విడిచివెళ్లే దిక్కులేని పరిస్థితిని ఈ తెలుగుదేశం పార్టీవారు కల్పించారు. చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో పిచ్చాటూరు అనే గ్రామంలో తమకు ఓట్లు వేయలేదనే దుగ్దతో ఆ గ్రామస్తులను తెలుగుదేశంపార్టీవారు గ్రామం విడిచివెళ్లేట్లు చేశారు. కేసు రిజిష్టర్ చేయలేదు. ఎస్.సి.ల మీద అత్యాచారాలు తగ్గాయని మంత్రిగారు అంటున్నారు. కేసులే రిజిష్టర్ చేయకుండాపోతే తగ్గక ఏమౌతాయి? ఆదిలాబాద్ జిల్లాలోని చిల్వగుంట గ్రామంగాని ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి మండలంలోని రుద్రాక్షపల్లి గ్రామంలోగాని జరిగిన సంఘటనలు ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. రుద్రాక్షపల్లిలో అసిస్టెంట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ సమక్షంలో దళితులు ఓటింగ్‌కు రాగా '' మీరు ఓటింగ్‌కు వస్తారా, కాంగ్రెస్‌కు ఓటు వేస్తారా, కాళ్లు చేతులు విరగగొట్టండి ఇంకో ఎలక్షన్లో ఓటు వేయటానికే రారు '' అనే విధంగా వారిని దిక్కులేని పరిస్థితిలోకి నెట్టి పోలీసులు కుమ్మక్కైన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. నెల్లూరు జిల్లా కనిగిరి మండలంలోని ఒక గ్రామంలో ఏడుగురి ఎస్.సి.ల పుర్రెలు పగలగొటితే వారికి దిక్కులేదు. నిజామాబాద్‌లోని అడ్లూరు, ఎల్లారెడ్డి అనే గ్రామాల్లో ఎస్.సి.లను ఓట్లు వేయలేదని ఊరు విడిపించారు. వరంగల్ జిల్లాలో టి.ఆర్.ఎస్.కు ఓటు వేశారని ట్రైబల్స్‌ను చితకబాదితే వారి అడ్రస్ లేకుండాపోయింది. కృష్ణా, మెదక్ జిల్లాల్లో అనేకచోట్ల ఈవిధమైనటువంటి సంఘటనలు జరిగాయి. వెస్ట్‌గోదావరిలోని రాయకోడూరు అనే గ్రామంలో ఒక వ్యక్తిని కొట్టారు. ఫోటోతో సహా చూపిస్తున్నాను, చూడండి. ( ఈ సందర్భంగా గౌరవసభ్యులు ఒక ఫోటోను సభలో చూపించారు ). ఆ వ్యక్తి చావుబ్రతుకుల మధ్యన ఉన్నాడు. కంప్లైంట్ ఇస్తే కేసు కూడా రిజిష్టర్ చేయని పరిస్థితి ఉన్నది. అప్పయ్యపల్లి అనే గ్రామంలో 500 మంది ట్రైబల్స్, 300 మంది ఎస్.సి.లు ఉన్నారు. వారిని ఓటు వేయటానికి రానీయలేదు. వారు ఈరోజువరకు ఊరు చేరుకోలేని పరిస్థితి అక్కడ ఉంది.

మ. 1.00

గుంటూరు జిల్లాలోని నకిరేకల్ మండలం తుంకల కుంటలో ఎలక్షన్లు అయిపోయిన తరువాత ఎస్.సీ., ఎస్.టి., బి.సి.లకు చెందిన వారి యొక్క 15 ఇళ్లను ఇళ్లను పోలీసు వారి సహాయంతో లూటీ చేసి ధ్వంసం చేశారు. వాళ్లందరినీ ఊరు వదిలించి వెళ్లిపోయేలా చేశారు. వాళ్లు ఈనాటికీ ఆ ఊరు చేరుకోలేకపోయారు.గౌ.సభ్యురాలు శ్రీమతి ఎన్.రాజలక్ష్మి గారు కూడా అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శించి రావడం జరిగింది. పోలీసు కంప్లెయింటు ఇచ్చినప్పటికీ ఈ రోజు వరకు కూడా కేసులు పెట్టని పరిసితి ఉందక్కడ. మా అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి మండలం చెర్లోపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ వాళ్లకు ఓటు వేయలేదనే దుగ్ధతో కాంగ్రెస్ పార్టీ వారికి చెందిన వారిని హింసించి వారి మీద తప్పుడు కేసులు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వం మీద ఉంది. అది నిజమో కాదో చెప్పమని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నెల్లూరు జిల్లా కొత్తకుర్రు గ్రామంలో తెలగుదేశానికి ఓటు వేయలేదని కాంగ్రెస్‌కు ఓటు వేశారని 400 మంది పోలీసులను తీసుకువెళ్లి 250 కుటుంబాలను తరిమి తరిమి కొట్టారు. వీరంతా ఇంతవరకు ఇంకా ఆ గ్రామానికి చేరుకోలేకపోతున్నారు. మీ ఏలుబడి ఎంత బ్రహ్మాండంగా ఉందో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకొమ్మని హోం మినిస్టర్ గారినికోరుతున్నాను.

( అంతరాయం )

ఈ ఎలక్షన్లలో మీరు చేసిన అరాచకాలే కాకుండా పోలీసులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను యధేచ్ఛగా పిట్టల్ని కాల్చినట్లు కాల్చి చంపడం జరిగింది. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ వాళ్ల మీటింగులకు వెళతారా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ప్రచారం చేస్తారా, కాంగ్రెస్ పార్టీ వాళ్లకు ఓట్లు వేస్తారా అని వాళ్లు, ఎస్.సీ.లని, ఎస్.టీ.లని, బీ.సీ.లని చూడకుండా అన్ని వర్గాల ప్రజలను కూడా నానా హింసలు పెట్టడం జరిగింది.కనగల్ మండలం ఎడ్లపల్లి గ్రామంలో తెలుగుదేశం వాళ్లు వారు చేసిన హింస చాలదన్నట్లు పోలీసులను కూడా వెంటపెట్టుకొని వెళ్లి మీరు కాంగ్రెస్‌కు ప్రచారం చేస్తారా కాంగ్రెస్ పార్టీ మీటింగులకు వెళతారా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లేస్తారా అని అక్కడి వారిని చితకబాదుతున్నారు. స్టేట్ ఎలక్షన్ కమీషనర్ శ్రీ కె.మాధవరావు గారు కూడా అటువంటి సంఘటన భారతదేశ చరిత్రలోనే జరగలేదని చెప్పడం జరిగింది. అదేవిధంగా గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలోని కనపర్రు గ్రామంలో 103, 104, 109 112 పోలింగ్ కేంద్రాలకు టి.రామారావు, పి.ఉదయలక్ష్మి,ఎమ్.సాంబయ్య, మొదలైన వారిని పోలింగ్ అధికారులుగా నియమిస్తే వారి స్థానంలో కొల్లా శ్రీనివాస్, పెరుసాని ఏడుకొండలు, చక్రాని శ్రీనివాసరావు, షేక్ మస్తాన్‌వలి అనే వీరు నకిలీ ఆఫీసర్లుగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లడానికి ప్రయత్నం చేశారు. అదేరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీరిని గుర్తించి కలెక్టర్ గారికి కంప్లెయింట్ చేసినప్పుడు ఆయన ప్రాంప్ట్‌గా స్పందించి వారిని అరెస్ట్ చేయించడం కూడా జరిగింది. అక్కడ ఉన్నటువంటి కళాశాల డైరెక్టర్ నాచాని వెంకటేశ్వర్లు ఎక్స్ సర్పంచ్ మరియు తెలుగుదేశం అభ్యర్థి తమ్ముడేనా కాదా? ఈ ప్రభుత్వాన్ని చెప్పమనండి. ఈ ఎలక్షన్లలో కాంగ్రె స్ పార్టీకి సంబంధించిన వారినిమొత్తం 18 మందిని చంపారు.

శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల మండల ప్రెసిడెంటు శ్రీ పోలినాయుడును తెలుగుదేశం వారు చంపారు. దురదష్టవశాత్తూ గౌ.స్పీకర్ గారి కాన్‌స్టిట్యుయన్సీ కూడా అది. with due respect to the honourable Speaker....కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన . ఆయన మండల ప్రెసిడెంటుగా ఎన్నికైన మూడవ రోజున్నే ఆయనను చంపేశారు.

ఛైర్మెన్ః ఆయనను చంపింది ఆయన స్నేహితుడే అని తెలిసింది.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః పూర్వాశ్రమంలో ఆయన స్నేహితుడుగా ఉండవచ్చు. ఇప్పుడు కూడా స్నేహితుడేనని ఎలా చెబుతారు? మీరు ఏ విధంగా ప్లీడ్ చేస్తారు? మీరు ఆవిధంగా ప్లీడ్ చేయకూడదు.

( అంతరాయం )

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీవారు కర్కశంగా కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల మండల ప్రెసిడెంటుగా గెలిచిన శ్రీ పోలినాయుడు గారిని చంపివేసినందుకు నిరసన తెలియజెయ్యడానికి ఆ జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు శ్రీ ధర్మాన ప్రసాద రావు గారు ఏ.ఐ.సి.సి. సెక్రటరీ శ్రీ వి. హనుమంత రావు అక్కడికి వెళితే వారి మీద నిర్దాక్షిణ్యంగా లాఠీఛార్జి చేశారు ఈ తెలుగుదేశం పార్టీ ఏలుబడిలోని పోలీసులు. కనీసం అక్కడ ప్రొటెస్ట్ చేయడానికి కూడా వీలు లేదా? మీ బండారం బయటపడుతుందని మీకు భయమా?ఈ విధంగా ఎన్నో అన్యాయాలు, అక్రమాలు చేసి పోలీసుల అండదండలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, కార్యకర్తలను, సానుభూతిపరులను నానా హింసలు, ఇబ్బందులు పెట్టడం జరిగింది. కంప్లెయింట్ చేసినా పట్టించుకునే నాథుడే లేకపోయాడు. ఈ విధంగా తెలుగుదేశం పార్టీ వారు చేసిన అకృత్యాలకు అంతూ పొంతూ లేకుండా పోయింది.

మ.1.10

బాల సతీష్‌కు పెళ్లి జరిగి సంవత్సరం అయింది. యాడికి మండలాధ్యక్షునిగా ఎన్నికైన వారం, పది రోజుల్లోనే అతన్ని పొట్టన పెట్టుకున్నారు, అతని రక్తాన్ని త్రాగారు ఈ తెలుగుదేశం పార్టీ రాక్షసులు. ఇది ఎంతవరకు న్యాయమో దయచేసి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అనుకుంటాం . పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించేటటువంటి అనుకూల వాతావరణం వుందా ఈ రాష్ట్రంలో? యాడికి లో ఎలక్షన్స్ సందర్భంగా ముఖ్యమంత్రిగారు హెలికాప్టర్‌లో అక్కడికి వచ్చారు. అక్కడ ఈ బాల సతీష్‌కు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ తరపున బాలరాజు పోటీ చేస్తే, అతని తండ్రి వెంకట్రామయ్య గారిని డయాస్ మీద కూర్చోబెట్టుకుని, వెంకట్రామయ్యగారూ బాగా వున్నారా, ఎలక్షన్ బాగా చూసుకోండి, ఏదేమైనా మీరు గెలవాలి అని సీనియర్ పోలీసు అధికారుల సమక్షంలో ముఖ్యమంత్రిగారు భుజం తట్టి మాట్లాడిన తర్వాత ఇక బాల సతీష్‌కు న్యాయం జరుగుతుందా? ముఖ్యమంత్రే సాక్షాత్తు ఒక నేరస్తుని భుజం తడితే ఇక ఇతరులకు న్యాయం జరుగుతుందా? ఈరోజు కరవు సహాయక చర్యలు గాని, లేకపోతే ప్రజల విషయాలు గాని ప్రభుత్వం దృష్టికి ఎప్పటికపుడు తీసుకొద్దామంటే, ఈ ఎన్నికల తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వల్ల కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఎవరైతే హత్యగావింపబడుతున్నారో వారి సంతాప సభలలో పాల్గొనడమే మాకు నిత్యకృత్యమైపోయింది. ఇది మా దిన చర్యగా మారింది. అధ్యక్షా, ఈవిషయాన్ని నేను చాలా బాధతో చెబుతున్నాను. ప్రజాస్వామ్యం ఎక్కడికి పోతోందో ఆలోచించమని కోరుతున్నాను.

ముఖ్యమంత్రిగారు కొన్ని మంచి డెసిషన్స్ తీసుకున్నామని చాలా ప్రౌడ్‌గా చెబుతుంటారు. మెదడు వాపు వ్యాధి వున్నపుడు ఈ రాష్ట్రంలో ఒక పంది కూడా వుండకూడదు, వెంటనే వాటిని చంపేయండని అధికారులకు ఆదేశాలు ఇస్తున్నారు. అదేవిధంగా అడవులు అభివృద్ధి కాకపోవడానికి, చెట్లు పెరగకపోవడానికి మేకలు కారణమని, అందువల్ల మేకలన్నింటినీ హతమార్చండని మరొక ప్రక్క ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇస్తున్నారు. ఈ ఎలక్షన్స్‌లో తెలుగుదేశం పార్టీ ఘోరాతి ఘోరంగా ఓడిపోయింది కాబట్టి, పార్టీకి నష్టం జరిగింది కాబట్టి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో గెలిచింది, ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వెంటనే వున్నారు కాబట్టి ముఖ్యమంత్రిగారు ఈరోజు తెలుగుదేశం పార్టీ గూండాలు, దౌర్జన్యకారులెవరైతే వున్నారో వారికి, పోలీసులకు – పందులను, మేకలను ఏవిధంగా నరికిపారేశారో, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్లను కూడా నరికేయండని, ఎలిమినేట్ చేయండిని, ఈ రాష్ట్రంలో లేకుండా చేయండని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారనే విషయం మాకు స్పష్టంగా అర్థం అవుతోంది. ఇది వారి రహస్య ఎజెండాలోని భాగంగా మాకు అర్థం అవుతోంది. ఈ దుర్మార్గానికి అండదండలు ఎవరని ఈరోజు మనం ఆలోచన చేస్తే, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారేనని నిస్సందేహంగా చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కొంతమంది ఎంఎల్ఏ లు దౌర్జన్యకారులుగా, మాఫియా గ్యాంగులుగా వున్నారు, వాళ్ల గురించి మాట్లాడడానికి నేను సిద్ధంగా లేను. వీళ్లందరినీ సాక్షాత్తు ముఖ్యమంత్రిగారే ప్రోత్సహిస్తున్నారనే విషయం మాత్రం చెబుతున్నాను.

ఛైర్మన్‌: రఘువీరారెడ్డిగారూ, మీరేదో ఊహించుకుని మాట్లాడుతున్నారు. Don't make wild allegations against the Ministers. It is nothing but wasting of time.

(అంతరాయం)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: సార్, నేను వాస్తవాలే చెబుతున్నాను. వైల్డ్ ఎలిగేషన్స్ చేసే సంస్కృతి, సంస్కారం నాకు లేదు, ఐ యామ్ సారీ సార్ . మేము ఏదైనా మాట్లాడితే వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులకు అప్పీల్ చేస్తున్నాను. ఈ 304ను 1.30కల్లా క్లోజ్ చేయాలి. ఇంచుమించు ఆల్ పార్టీస్ వారు మాట్లాడతారు. ఆ తర్వాత మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఒక్క సభ్యుడే 45 నిమిషాలు

మాట్లాడుతున్నారు. వారు మాట్లాడితే మాకు అభ్యంతరం లేదు కాని కొద్ది సమయంలో ముగిస్తే బాగుంటుంది. ఒక్క సభ్యుడే సలభై అయిదు నిమిషాల నుంచి గంట వరకు తీసుకుంటే ఎలా? 304కు సంబంధించి ఒక గంట వుండాలని మనం బిఏసి లో అనుకున్నాం . కాబట్టి తొందరగా వారు క్లోజ్ చేస్తే బాగుంటుంది. మిగతా సభ్యులు కూడా మాట్లాడాల్సి వుంది. చాలా ఇష్యూస్ డిస్కస్ చేయాలి. I request the Members to please confine to the time allotted by the Chair.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది సబబుగానే వుంది. కాని కొన్ని ఇష్యూల సీరియస్‌ను బట్టి ఎక్కువ సేపు మాట్లాడవలసిన అవసరం వుంటుంది. ఈ ఇష్యూకు సీరియస్‌నెస్ వుంది కాబట్టి ఎక్కువ మాట్లాడవలసిన అవసరం వుంది. కొన్నిసార్లు ఒకే 304 మీద రోజంతా చర్చ జరిగిన సందర్భాలున్నాయి. అవసరమైతే హౌస్‌ను మరో మూడు, నాలుగు రోజులు ఎక్స్‌టెండ్ చేయండి, దయచేసి దానికి ఒప్పుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, మనం చెప్పదలుచుకుంది ఎఫెక్టివ్‌గా అయిదు నిముషాలలో చెప్పవచ్చు, అన్‌ఎఫెక్టివ్‌గా అయితే గంట సేపు చెప్పవచ్చు. గౌరవ సభ్యులను తొందరగా క్లోజ్ చేయాలని కోరుతున్నాను. రెండు 304లు, షార్ట్ డిస్కషన్ టేకప్ చేస్తున్నాం, ఈ రోజు ఎజెండా పూర్తి కాకపోతే అది రేపటికి క్యారీ ఫర్వర్డ్ అవుతుంది, దాని మూలంగా రేపటి ఎజెండా డిస్టర్బ్ అవుతుంది. గౌరవ ప్రతిపక్షనాయకులు ఆలోచించి నిర్ణయం చెప్పాలే తప్ప మేము ఇదే విధంగా డిస్కస్ చేసుకుంటూ పోతాం, హౌస్ వర్కింగ్ డేస్ ను ఎక్స్‌టెండ్ చేయమని అడగడం మంచిది కాదు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, సమస్య చాలా తీవ్రమైనది, భయంకరమైనది. ఇప్పటికీ మేము చెప్పినది చాలా తక్కువే . కొంతమంది మీద జరిగిన ఎట్రోసిటీస్‌కు సంబంధించి మా పార్టీ తరపున రఘువీరారెడ్డిగారు మాట్లాడుతున్నది చాలా తక్కువ. చెప్పవలసింది ఇంకా వుంది. ఈ పాపాల పుట్ట చాలా పెద్దది, ఇది చిత్రగుప్తుని భాగవతం మాదిరిగా వుంది. నా పర్సనల్ రిక్వెస్ట్ ఏమంటే, ఈరోజు ఇది 1.30కి పూర్తి కాకపోతే మళ్లీ రేపు కంటిన్యూ చేద్దాం . మిగతా పార్టీల వారు కూడా మాట్లాడవలసి వుంది. తెలుగుదేశం పార్టీ వారికి కూడా మాట్లాడడానికి అవకాశం వుంటుంది. వాళ్లనూ మాట్లాడమని చెప్పండి. భోజనం అయిన తర్వాత సాయంత్రం మళ్లీ కూర్చుందాం, నో ప్రాబ్లం . ఎక్స్‌ట్రా గంటలు, ఎక్స్‌ట్రా రోజులు పని చేయడానికి మాకెటువంటి అభ్యంతరం, ఇబ్బందులు లేవు . కాబట్టి కావాలంటే 1.30కి హౌస్‌ను ఎడ్జోర్న్ చేసి మళ్లీ సాయంత్రం కూర్చుందాం .

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా,నిజంగా మేము ఇటువంటి హింసకు మేము దూరంగా వుండే వాళ్లం . వీటి మీద మాట్లాడడమే బాధగా వుంది. అధికార పార్టీ వారు పాపాలు తక్కువ చేసింటే అయిదు, పది నిముషాలలో ముగించవచ్చు. మీరు చాలా ఎక్కువ పాపాలు చేశారు, అందులో కొన్ని మాత్రమే చెబుతున్నాను. నాకుండే విశ్వాసం ఏమంటే, ఇప్పటికైనా మీలో మార్పు వస్తుందనే ఆశ ఎక్కడో వుంది. అందువల్లనే ఇవన్నీ చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ చేతిలో ఎలక్షన్స్‌లో, ఎలక్షన్స్ అయిన తర్వాత హత్య గావింపబడిన శ్రీ ఎ. వెంకయ్య- కోనాపురం, ఖమ్మం జిల్లా, శ్రీ ఎలమంద బాలక్రిష్ణయ్య-మహబూబ్‌నగర్, శ్రీ మాదాసు వీరన్న-వెస్ట్ గోదావరి, శ్రీ కె.పోలినాయుడు-శ్రీకాకుళం, శ్రీ పుల్లారెడ్డి, అనంతపురం జిల్లా, శ్రీ ఉస్మాన్-అనంతపురం జిల్లా, శ్రీ కొండారెడ్డి-పామిడి, అనంతపురం జిల్లా, శ్రీ కృష్ణారెడ్డి- నిమ్మగూడ, అనంతపురం జిల్లా, శ్రీ బాల సతీష్ - యాడికి, అనంతపురం జిల్లా, శ్రీ భూమిరెడ్డి నాగిరెడ్డి-వెంకటాపురం, నల్గొండ జిల్లా, శ్రీ వజ్రాల గాలిరెడ్డి- ప్రకాశం జిల్లా, శ్రీ సుంకిరెడ్డి-నల్గొండ జిల్లా, శ్రీ మోతీరాం-అదిలాబాదు జిల్లా, శ్రీ చింతల పూడి ధర్మయ్య-అదిలాబాదు జిల్లా, శ్రీ కోటా సోములు-విజయనగరం జిల్లా, శ్రీ ఎరుకల వీరయ్య-నల్గొండ జిల్లా వీరి కుటుంబ సభ్యులకు, నిస్సహాయలుగా వున్న చిన్న పిల్లలకు ఎవరు దిక్కు?
మ .1.20

బాలెమర్ల గ్రామంలో ఎరుకల వీరయ్య అనే విద్యా కమిటీ ఛైర్మన్‌ను తెలుగుదేశం పార్టీ సభ్యులు, ఎస్‌ఐని తీసుకువెళ్లి అతని ముందు కొట్టడమే కాకుండా పదిమంది ఇళ్లను పోలీసుల సమక్షంలోనే దోచుకుపోయిన సందర్భాలున్నాయి. వీటన్నిటికీ ముఖ్యమంత్రిగారే బాధ్యత తీసుకోవాలని ఎందుకంటున్నానంటే ముఖ్యమంత్రిగారు ఎలక్షన్లలో ఏదేమైనా గెలవాలనే అక్రమాలను, నేరాలను ప్రోత్సహిస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ వారి మీద ఉన్న 200కేసులను 80 జిఒలు ఇప్పించి సిఆర్‌పిసి 321 సెక్షన్ క్రింద ఉపసంహరించారు. ఆ విధంగా వారిని వెంటేసుకొని వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ వారు ఏమి చేసినా ముఖ్యమంత్రిగారు రక్షిస్తారని వారు బరితెగించి హింసకు పాల్పడుతున్నారని తెలియచేస్తున్నాను. దీని విషయమై ఆలోచన చేయమని కోరుతున్నాను.

ఛైర్మన్‌: రఘువీరా రెడ్డిగారు ఏమిటండీ ఇది?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: ఒక ప్రక్క మారణకాండ జరుగుతూ ఉంటే, ఒక ప్రక్క కాంగ్రెసు వారు గ్రామాలు విడిచి పెట్టి వెళుతుంటే, అమాయకులైన కాంగ్రెసు వారి మీద తప్పుడు కేసులు పెడుతున్నారు. గోరంట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో కొడిగొండ అన్న రామకృష్ణయ్య అనే 80 సంవత్సరాల వైశ్య వృద్ధుడు చిలమర్తి జెడ్‌పిటిసికి కాంగ్రెసు తరపున నిలబడ్డాడనే దుగ్ధతో , ఇద్దరు ఎమ్‌ఎల్‌ఎలు యునానిమస్ గా గెలిపించాలనే ప్రయత్నం చేశారు. దానిలో భాగంగా అతను ఒప్పుకోడని ఎవరో త్రాగి చనిపోతే ముసలాయన మీద తప్పుడు కేసు పెట్టిన హీనమైన సంస్కృతి మీది తెలుగుదేశం పార్టీ వారికే ఉంది. ఇప్పటికి కూడా అతను జైలులోనే ఉన్నాడు. చెర్లపల్లిలో 40 చేనేత కుటుంబాల వారి మగ్గాలను, ఆస్తులను ధ్వంసం చేసి , తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయలేదని తప్పుడు కేసులు పెడుతున్నారు. నిన్ననే బాల సతీష్ భార్య బాల శ్యామల ముఖ్యమంత్రిగారికి ఫాక్స్ పంపింది. ఆమె చాలా స్పష్టంగా చెప్పింది. ఆమెకు పెండ్లి అయి సంవత్సరం కూడా కాలేదు, ఆమె భర్తను చంపారు. వారింటిని ధ్వంసం చేశారు. ఓట్ల లిస్టు పెట్టుకొని కాంగ్రెసు పార్టీకి ఎవరెవరు ఓట్లు వేశారో వారి మీద తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. పోలీసు అధికారులు మా చేత కావడం లేదని, ఈ జిల్లా నుంచి పారిపోవలసిన పరిస్థితి వచ్చిందని అంటున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి తప్పుడు కేసులు పెట్టాలని మా మీద ఒత్తిడి తెస్తున్నారని పోలీసు అధికారులు ఆవేదన చెందుతున్నారు. ఆ విధంగా వారు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. తాడిపత్రి నియోజక వర్గంలోని దాదాపు 150 మందిని ఐదు రోజులు నిర్బంధించి పోలీసులను అడ్డం పెట్టుకొని వారిని అమానుషంగా కొట్టించారు. కర్నూలు జిల్లాలోని బనగానపల్లి మండలంలో జూలై 30వ తేదిన ల్యాండ్‌మైన్ బ్లాస్ట్ జరిగింది. అంతకుముందు ఏప్రిల్ 15వ తేదిన ల్యాండ్‌మైన్ బ్లాస్ట్ జరిగింది. ఆగస్టు 23వ తేదిన పాతపాడు గ్రామం వద్ద ఒక ల్యాండ్‌మైన్ పెట్టారు. ఇవన్నీ కూడా కాటసాని రామ్ భూపాల్‌రెడ్డిని హతమార్చడానికి చేసిన ప్రయత్నాలే. అతను కోర్టుకు వెళ్లి ఎస్కార్ట్ కావాలని ఆదేశాలు తెచ్చుకున్నారు. ముఖ్యమంత్రిగారిని, హోమ్ మంత్రిగారిని కూడా అడిగారు. ఆయన మూడు టర్మ్స్ అసెంబ్లీలో ఉన్నారు. అతనిని చంపడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు ప్రభుత్వం నిద్రపోతుంది, చూసి చూడనట్లు పోతుంది. ఆ విధంగా ప్రభుత్వం డైరెక్టుగా చేస్తుంది. ప్రభుత్వం వాయిలెన్సును ప్రోత్సహిస్తుందో లేదో దయచేసి ఆలోచన చేయండి. ఈ రోజు పోల్‌వాయిలెన్సులో ఈ మనీపవర్ అవసరం ఎందుకొచ్చింది? దీనికి కారణం తెలుగుదేశం పార్టీకి క్రెడిబిలిటీ పోయింది. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్నారు కాబట్టి ప్రజలు చీదరించుకుంటున్నారని ఏదో ఒక విధంగా బాక్సులు నింపుకోవాలని, అధికారానికి రావాలని ఈ వాయిలెన్సు మనీపవర్ చేశారన్నది నిజమో కాదో ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమంత్రిని, వీళ్లందరిని అడుగుతున్నాను. ఈ రాష్ట్ర గౌరవాన్ని , ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన హోమ్ మంత్రిగారు , ప్రజా కంటకుల మీద చర్య తీసుకోవలసిన హోమ్ మంత్రిగారు రంగారెడ్డి జిల్లాలో జిల్లాపరిషత్‌ను దక్కించుకోవడానికి వారు చేసిన ప్రయత్నాలు అంతా ఇంతా కాదు. అయినా పాపం, వారికి జెడ్‌పిటిసి మెంబర్‌గా మెజారిటీ రాలేదని కాంగ్రెసు పార్టీకి చెందిన భాస్కర్ అనే అతనిని కిడ్నాప్ చేసి కనపడకుండా చేశారు. ఆ విధంగా హోమ్ మంత్రిగారు, వెలుగులోకి రాకుండా చేశారు. ఇదెంత న్యాయమో ఆలోచించమని కోరుతున్నాను. ఇదే రంగారెడ్డి జిల్లాలో సత్యనారాయణ అనే అతను కాంగ్రెసు పార్టీ తరపున జిల్లా పరిషత్

మెంబర్‌గా ఎన్నికైతే అతనికి రు.70లక్షలు హోమ్‌మంత్రిగారు ప్రలోభ పెట్టి, చివరికి అతనితో రాజీనామా చేయించి, ఆ జిల్లాపరిషత్‌ను చేతికి తీసుకున్నారే, ఇది ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడం కాదా? మీరు చూడడానికి మంచిగా కనపడతారు. మీరు మంచివారని అనుకుంటున్నాము. తడిగుడ్డతో హత్య చేశారు. గొంతుకోశారు. ప్రజాస్వామ్యాన్ని నిలువునా పాతివేశారు. దీనికి మీరు ప్రజలకు, జాతికి క్షమాపణ చెప్పవలసిన అవసరం ఉంది. నిజమో కాదో దయచేసి చెప్పాలని కోరుతున్నాను.
మ. 1.30

(అంతరాయం )

ఛైర్మన్ : ఇది ఏదో చిన్న ఆటాలాగా వుంది ..You have to follow some rules.

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : నేను రిప్లయి ఇస్తాను . కాకపోతే ఒక లాంగ్ లిస్టు పట్టుకొని చదువుతున్నారు . కనీసం ఆ లిస్టు నాకు ఇస్తే ఐ విల్ గెట్ ఇట్ విరిఫైడ్ . ఏమి జరిగిది తెలుస్తుంది . ఇప్పుడు ఇచ్చిన హిస్టరీ అంతా మెన్షన్ చేసుకొని చివరకు ఆయన చెప్పేది ఏమిలేదు . దప్పులు ఎక్కువ వాయిస్తారండి . What are they talking about? ఏడ్ చేసుకుంటూ పోతే, సీరియస్‌నెస్ వుండదు . సీరియుస్‌నెస్‌కు ఒక పద్ధతి అర్థం వుంటుంది .సబ్‌స్టాన్సు చెప్పండి, పొరపాట్లు వుంటె సరిచేసుకుంటాము . లేకుంటె, ఈ విధంగా జరగలేదని చెప్పుతాము . ఒక లిస్టు పట్టుకుని – ఏదో రకమైన – ఈ ఖూనీలు, రక్తపాతాలు ....... అంటున్నారు .What type of language he is using? This is an important matter posted under Rule 304. దాని గురించి చాలా జాగ్రత్తగాతీసుకోవాలని చెప్పి – ఒక టైమ్ పెట్టండి?
ఇంపార్టెన్సు ఉంటె, నార్మల్‌గా కొంత సేపు మాట్లాడాలి . వన్ అవర్ మాట్లాడాడు . ఒక లిస్టు తయారుచేసుకుని చదవడం జరిగింది . దీనికి ఒక పద్ధతి వుండాలి . ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడవద్దు . ఏది అంటె అది ఎలిగేషన్స్ పెడితె ఎలా?

ఛైర్మన్: శ్రీ రఘువీరారెడ్డిగారు ఇంకాకంటిన్యూ చేస్తారా? ...

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి : ఇంకా 10 నిముషాలు పడుతుంది ....

(అంతరాయం )

CHAIRMAN: I will give you five minutes time. Not more than that.

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి : రాష్ట్ర ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం వుంది . ఈ ప్రభుత్వం ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోవాలి . రంగారెడ్డి జిల్లాలో .... చిత్తూరు జిల్లాలో స్వయంగా ముఖ్యమంత్రిగారి జిల్లాలో మెజారిటి కాంగ్రెసు, జడ్‌పిటిసిలను గెల్చుకుంది . ముఖ్యమంత్రిగారు నేరుగా తిరుపతి రూరల్ లో జడ్‌పిటిసి మెంబరు భాస్కరరెడ్డితో ఫోన్‌లో మాట్లాడి నీవు ఏది ఏ మైనా అక్కడ ఛైర్మన్ కావాలి అని చెప్పడం జరిగింది . ప్రజాస్వామ్య పరిరక్షించేవారు ముఖ్యమంత్రిగారే ఇంత దిగజారి రాజకీయం చేస్తుంటె, నిజంగా ఈ రాష్ట్రంలో వున్న తెలుగుదేశం పార్టీ వారు ఏవిధంగా ప్రోత్సహిస్తున్నారో దయచేసి ఒకసారి ఆలోచన చేయాలి . మీరు గుర్తు పెట్టుకోవాలి . స్వేచ్ఛగా ఎలక్షన్స్ జరిగి వుంటె, అధ్యక్షా, ఇవాళ రాష్ట్రంలో 4 జిల్లాపరిషత్తులు మాత్రమే వారికి దక్కేవి . ఇంత హింస జరిగినా, ఇంత ఓటర్లను ప్రలోభపెట్టినా, ఇంత దౌర్జన్యం జరిగినా, ఈరోజు 11 00 జడ్‌పిటిసిలలో కేవలం 67 జడ్‌పిటిసిలను మాత్రమే మాకంటె ఎక్కువ మాత్రమే వచ్చాయి వారికి .
.....

(అంతరాయం )

డా. పి . శంకరరావు ః కేవలం 5 నిముషాలు మాత్రమే ఇవ్వండి .He is concluding.

CHAIRMAN: I have given more than two hours' time. But there is no intention to close it. He is continuing indefinitely. It is very unfortunate. No I will not allow.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ) ః వారు మాట్లాడినది విన్నాం . సహించాం . మేము మాటాడితే వారు వినాలని, సహకరించాలని కోరుతున్నాము .

(అంతరాయం )

CHAIRMAN: I will give you only five minutes time. Please conclude.

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి ః సర్పంచులు 21 వేలు వుంటె 11283 మంది సర్పంచులు మెజారి కాంగ్రెసు సభ్యులు గెల్చుకున్నారు . ఇంత చేసినా– ఇప్పుడు జరుగుతున్న సిద్దిపేట, ఉయ్యూరు నియోజకవర్గాలలో హొం మినిస్టరుగారు మీకు రిపోర్టు రాలేదా? మీ పోలీసులే తెలుగుదేశం పార్టీ వాహనాలను తీసుకొని ప్రచారానికి పొతున్నారు – తెలుగుదేశంకు ఓటు వేయాలని అంటున్నారు ., కాంగ్రెసు పార్టీ వారిని బెదిరించి మీరు ప్రజలు భయభ్రాంతులయ్యే పరిస్థితులు కల్పిస్తున్నారు . ఇంకా మీరు ప్రజాస్వామ్యాన్ని రేపు చేయాలనుకుంటున్నారు . ఇంకా మీకు తెలియదా? ఈ రెండు నియోజకవర్గాలలో కూడా – మొన్న స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా మీరు గెలువలేదు . రాబోయే ఎన్నికల్లో నాలుగు, నాలుగు కోట్లు ఖర్చు చేస్తున్నారు . మిమ్మల్ని మాత్రం విజయం వరించదు . ఆ రెండు నియోజకవర్గాలలో ఖచ్చి తంగా చిత్తు చిత్తుగా ఓడిపోవడం తథ్యం .

మ.1.40

ప్రజాస్వామ్యంలో ప్రజలే చాలా గొప్పవారు. తరువాతే అందరం. ప్రధాన మంత్రీ కాదు, ముఖ్యమంత్రీ కాదు. చాలా ప్రజాకర్షణ గల ఇందిరాగాంధీగారే ఎలక్షన్స్‌లో ఓడిపోయారు. అటువంటిది వ్యక్తులు ఓడిపోయినంత మాత్రాన, పార్టీలు ఓడిపోయినంత మాత్రాన ప్రజాస్వామ్యాన్ని హరించివేయడం సరైనది కాదని మనవి చేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబాబాద్) ః అధ్యక్షా, 304లో అంశం క్లియర్‌గా ఉంది. Violence in local body elections held recently అని ఉంది. దాని మీద వారు మాట్లాడవలసింది పోయి, ఏదేదో చెత్త చెత్తగా మాట్లాడితే ఎట్లా? సబ్జెక్ట్ లేకపోతే కూర్చోమనండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః ఈ హౌస్‌లో జరుగుతున్న ప్రొసీడింగ్స్ మొదటి నుంచీ చూస్తే, 304 అంశం మీద డిస్కషన్ ఒరిజినల్‌గా అరగంటలో క్లోజ్ కావాలి. అటువంటిది రాను రాను సమయం మీరుతూ పోతోంది. ఛైర్‌లో గత తమరు కంట్రోల్ చెయ్యాలి. 5, 10 నిమిషాలు మాట్లాడిన తరువాత రిప్లయ్ ఇస్తారు. అటువంటిది 1 గంటా 10 నిమిషాలు ఇచ్చారు.

డా. పి. శంకర రావుః సబ్జెక్ట్ ఇంపార్టెన్స్‌ని బట్టి.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేన రెడ్డిః సమయం వచ్చినప్పుడు మాట్లాడమనండి. మా అభిప్రాయాలు చెప్పనివ్వండి. క్వశ్చన్ అవర్ తరువాత రెండు 304 అంశాలు ఉంటాయి. రెండిటికీ అరగంట చొప్పున తీసుకోవాలి. ఇంతకు ముందు 10,15 నిమిషాలు ఇంతకు ముందు ఉండేది. అటువంటిది మీరు గం . 1. 10 నిమిషాలు ఎలవ్ చేశారు. మీరు ముందే ఎంత సమయం పడుతుందనేది , 10 నిమిషాలా, 15 నిమిషాలా అనేది తెలుసుకుని దానిని బట్టి ముందు కాషన్ బెల్ ఇవ్వాలి. అప్పుడు కంక్లూడ్ చెయ్యవచ్చు. ఈ విధంగా చేస్తే మిగతా సబ్జెక్ట్స్ ముందుకు పోవు. ఇదే తీసుకుంటే హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ తీసుకోడానికి వీలు పడదు. రేపు కూడా ఇదే అయితే రేపూ రాకుండా పోతుంది. ఆ రకంగా చెయ్యవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః అధ్యక్షా, మీ మీద గౌరవంతో కంక్లూడ్ చేస్తున్నాను. చెప్పవలసినవి చాలా ఉన్నాయి. ఈ ఎన్నికలలో జరిగిన హింసకు, అక్రమాలకు అన్నిటికీ నూటికి నూరు శాతం బాధ్యత ప్రభుత్వానిదే. అన్ని విషయాల మీద చెప్పవలసినవి చాలా ఉన్నాయి. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వెయ్యాలి. ఈ తెలుగుదేశం పార్టీ రక్తదాహానికి బలి అయిన కాంగ్రెస్ వారు, అమాయకులైన ప్రజలు ఉన్నారు. ప్రతి ఒక్కరికీ రు. 1 లక్షకు తక్కువ కాకుండా ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. మా పార్టీకి సంబంధించి ఇద్దరు మండల ప్రెసిడెంట్స్‌ను పొట్టన పెట్టుకున్నారు. వారి కుటుంబాలకు రు. 5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. తెలుగు దేశంలో వారి శిష్యులు, అనుచరులనందరినీ బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలి. ఫైనల్‌గా ఒక అప్పీల్. వారి పద్ధతులు ఇప్పటికయినా మార్చుకోకపోతే, గెలుపు, ఓటమిలను స్వయంగా స్ఫూర్తితో తీసుకోకపోతే, ప్రజాస్వామ్యంగా నడుచుకోకపోతే కాలగర్భంలోకలసిపోవడం తథ్యం. తస్మాత్ జాగ్రత్త. అడ్రస్ లేకుండా పోతారు. '' మీ పద్ధతి మార్చుకోండి, మార్చుకోండి, మార్చుకోండి'' అని మనవి చేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ వారి హింసా చరిత్ర, అక్రమాలు పుంఖానుపుంఖాలుగా ఉన్నాయి. భారతానికి 18 పర్వాలయితే, కాంగ్రెస్ చరిత్రకు 36 పర్వాలు ఉంది. వారికి గం.1.10 నిమిషాలు ఇచ్చారు. దానికి రెట్టింపు సమయం నాకు ఇవ్వాలి. మూడు గంటలు ఇవ్వాలి.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

డా. పి. శంకర రావుః సాయంత్రం కూడా పెట్టండి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః వారి సంఖ్య కంటే మా సంఖ్య రెట్టింపు కనుక రెట్టింపు సమయం ఇవ్వండి. వారు మాట్లాడింది మేము విన్నాము, మేము చెప్పేది వారూ వినాలి. బయట ప్రజలు చూస్తున్నారు.

శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం) ః అధ్యక్షా, ఇప్పుడు సమయం గం.1.30 దాటింది. ఇప్పుడు ఆపేసి ఈవినింగ్ పెట్టండి.ఈ విధంగా అయితే చాలా కష్టం.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇప్పటికే గం. 1. 45 నిమిషాలయింది. చాలా మంది షుగర్ పేషెంట్స్ ఉన్నారు. ఎక్కువ సేపు కంటిన్యూ చెయ్యడానికి వర్కింగ్ లంచ్ అయినా పెట్టకపోతిరి. ఈవినింగ్ పెట్టండి. గం.4.00కు కూర్చుందాము.

శ్రీ కె. హరిబాబుః అధ్యక్షా, ఎన్ని గంటలకు అడ్జర్న్ చేస్తారో చెప్పండి.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టండి.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః రామకృష్ణుడు గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. సాయంత్రం గం. 4.00 కో గం.4.30కో పెట్టమనండి. ఈ సబ్జెక్ట్ ఈ రోజు కంప్లీట్ చేస్తే మంచిది.

శ్రీ వై. రామకృష్ణుడుః ఈవినింగ్ కూర్చునేది బిల్స్‌కు సంబంధించి రెండు రోజులు మాత్రమే. ఈవినింగ్ కూర్చునే సాంప్రదాయాన్ని పెట్టుకోవడం లేదు. బి.ఎ.సిలో అదే అనుకున్నాము. గౌరవ సభ్యులు మాట్లాడిన తరువాత క్లోజ్ చేస్తాము. కావాలంటే రేపు కంటిన్యూ చేసుకుందాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః రేపు ఈ సబ్జెక్ట్ కంటిన్యూ అయితే దీంతోనే సమయం పోతుంది. ముందు డ్రింకింగ్ వాటర్‌ను తీసుకుని, తరువాత ఇది తీసుకోండి. డ్రింకింగ్ వాటర్ చర్చ పోస్ట్‌పోన్ చెయ్యవద్దు.

DR. P. SHANKAR RAO : We are for it. ఇప్పుడు సభ్యులు కొలాప్స్ అయితే కష్టం సార్.

మ1.50

(అంతరాయం)

శ్రీ కె. హరిబాబు:- సమావేశాలు ఏ విధంగా నిర్వహించుకోవాలో అన్నది పూర్తి స్వేచ్ఛ స్పీకర్ గారికి ఉంది. సమావేశాలను మనం ఉదయం 8.30 నుంచి 1.30 గంటల వరకు ఏర్పాటు చేసుకుంటామని నిబంధనలలో చెప్పారు. మీరు ఏ కారణం చేతనైనా 1.30 తరువాత పొడిగించదలచుకుంటే మీరు 1.30 కి ఆపి ఒక గంట సమయం భోజనానికి ఇవ్వండి. మళ్లీ 2.30 గంటలకు పెట్టి కంటిన్యూ చేయండి. మీకు ఎంత సమయం కావాలంటే అంత సమయం కూర్చోవడంలో మాకు అభ్యంతరం లేదు. భోజన విరామ సమయం లేకుండా పెట్టి సమావేశాలు జరపడం ప్రపంచంలో నేను ఎక్కడా చూడలేదు. ఇదే అసెంబ్లీలో చూస్తున్నాను. ఈ పద్ధతిని మనం మార్చుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, మీరు అడ్జర్న్ చేయండి. మాకు అభ్యంతరం లేదు. రేపు తీసుకోండి. లేక పోతే ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పినట్లు అలా తీసుకోండి. ఒక్క విషయం మనవి చేయదలచుకున్నాను. 304 నిబంధన వనవర్ కంటే తీసుకోవడానికి లేదు. మామూలుగా అరగంట. ఎక్స్‌ట్రార్డినరీ కేసులో గంట. ఇక్కడ ఒక్క మెంబరే ఒక గంట 15 నిముషాలు గంటలు మాట్లాడారు. ఇంకా దీనిని కంటిన్యూ చేద్దామని చెప్పి మరో వైపు రూలింగ్ పార్టీ మెంబర్ మాట్లాడుతుంటే ఈ విధంగా అభ్యంతరం చెప్పడం మంచి సంప్రదాయం కాదు. టైమ్ ఇవ్వండి. లేకపోతే అడ్జర్న్ చేయండి. మీ ఇష్టం. It is purely left to

the Chair to adjourn the House. రేపు కావాలంటే రేపు కంటిన్యూ చేయండి. మాకు అభ్యంతరం లేదు. ఏదైతే వారు చెప్పారో దానికి అన్ని రకాలుగా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. ఇంద్రసేనా రెడ్డి గారు ఒక సజెషన్ చెప్పారు. ఇప్పుడు డిస్‌కంటిన్యూ చేసి రేపు ముందు సిటీ వాటర్ సప్లయ్ గురించి తీసుకుని మళ్లీ దీనిని కంటిన్యూ చేద్దాము. ఏ విధంగా చేసినా it is purely left to the Chair.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఇష్యూ సీరియస్ కాబట్టి డిస్కషన్ ఇంత దూరం చేయవలసి వచ్చింది. సమస్య కూడా నెంబరాఫ్ ఇన్సిడెంట్స్ చాలా ఎక్కువ ఉన్నాయి. ఇంద్రసేనా రెడ్డి గారు అంటున్నారు. ఇది మళ్లీ రేపు మార్నింగ్ తీసుకుంటే సిటీ వాటర్ సప్లయ్ గురించిన అంశం వెనక్కు పోతుంది అని. ఒకవేళ సిటీ వాటర్ సప్లయ్ గురించి తీసుకున్న తరువాత తీసుకున్నా మళ్లీ రేపు వేస్ట్ అవుతుంది. అధికార పక్షం ఎట్టి పరిస్థితులలో 22 వ తేదీ దాటిన తరువాత అసెంబ్లీ సమావేశాలు ఉండడానికి వీలులేదు. అది మాత్రం అడగకండి అంటున్నారు. ఆ ఒక్కటీ అడక్కు అంటున్నారు. నాకైతే బెస్ట్ సొల్యూషన్ గౌరవ సభ్యులు హరిబాబు గారు చెప్పినట్లు ఇప్పుడు అడ్జర్న్ చేయండి. గంటో, గంటన్నరో టైమ్ ఇవ్వండి. మళ్లీ 4 గంటలకు కూర్చోండి. ఇబ్బంది ఏముంది? 4 గంటలకు కూర్చుని 6, 7 గంటల వరకు పూర్తి చేసుకుందాము. ఇప్పుడు రూలింగ్ పార్టీ సభ్యులు మేము గంట మాట్లాడాము కాబట్టి వారు రెండు గంటలు మాట్లాడతాము అంటున్నారు. ఆయనతో మూడు గంటలు మాట్లాడించండి. మాకు అభ్యంతరం లేదు. అదే రకంగా మళ్లీ మాకు అలాంటి అవకాశం వస్తుంది. కాబట్టి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. నాలుగు గంటలకు కూర్చుందాము.

చైర్మన్:- రూలింగ్ పార్టీ నుంచి పల్లె రఘునాథరెడ్డి గారు మాట్లాడుతున్నారు. పావు గంట, అరగంటలో పూర్తి చేస్తే we will adjourn. మనం ఇంకో పావు, అరగంట కూర్చుందాము. తరువాత క్లోజ్ చేద్దాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- ఉదయం 8.30 గంటలకు వచ్చాము. ఇప్పుడు ఆల్‌రెడీ రెండు గంటలయింది.

చైర్మన్:- 2.30 గంటలకు అడ్జర్న్ చేద్దాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అట్లా కాదు. ఇది పద్ధతిగా లేదు. సాయంత్రం కూర్చుంటే ఇబ్బంది ఏముంది? మళ్లీ రేపు అనే సరికి ఇంకో సబ్జెక్టు రాకుండా పోతుంది. పబ్లిక్ ఇంపార్టెన్స్ ఇష్యూ రాకుండా పోతుంది. సాయంత్రం నాలుగు గంటలకు కూర్చుందాము. ఏదో విధంగా ఇంకో 304 రాకుండా చేసుకునే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నది. అంతే తప్ప మరొకటి కాదు. Let us have evening sitting.

శ్రీ నోముల నర్సింహయ్య:- ఇప్పటికే రెండు గంటలు కావచ్చింది. మీరు అధికార పక్షం నుంచీ కొంత సమయం ఇచ్చి క్లోజ్ చేద్దాము అనుకుంటే నాలుగు గంటలకు కూర్చోండి. ఇప్పటికే అరగంట ఎక్కువ అయింది. అందరూ ఏదో ఒక రకంగా ఆకలిగా ఉన్నారు. అందరూ ముగించమంటున్నారు. కాబట్టి సాయంత్రం నాలుగు గంటలకు పెట్టండి.

చైర్మన్:- ఈ రోజు నాలుగు గంటలకు పెట్టే ప్రసక్తి లేదు. మీరు చెప్పినట్లుగా అడ్జర్న్ చేసి రేపు తీసుకుందాము.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- అధ్యక్షా, మీరు రూల్ చూడండి. Rule 304 says like this: 'No matter, however important and urgent may be, shall be raised by any Member, without having given at least half an hour's notice to the Speaker before the commencement of the sitting for the day and obtained his permission.' నేను కూడా గత రెండు శాసన సభలలో ఉన్నాను. 304 నోటీసు ఏ పార్టీ వారు ఇస్తే ఆ పార్టీ మెంబర్స్

మాట్లాడతారు. మంత్రి గారు రిప్లయ్ ఇస్తారు. తరువాత 3, 4 క్లారిఫికేషన్స్ ఇస్తారు. ఇదంతా అరగంటా, నలభై నిముషాలు అవుతుంది. ఇప్పుడు మాకు ఏమీ అర్థం కావడం లేదు. మీరు 22 వ తేదీ ఆఖరు అని సీలింగ్ పెట్టారు. ఈ నాలుగు రోజులు ఏదో ఒకటి గడపాలి అన్నట్లు కనపడుతున్నది. కాంగ్రెస్ పార్టీ తరఫున 304 పైన మెంబర్ మాట్లాడారు. మంత్రి గారిని రిప్లయ్ ఇవ్వమనండి.

(అంతరాయం)

దయచేసి పూర్తిగా వినండి. కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడారు కాబట్టి తెలుగు దేశం పార్టీ సభ్యులు మూడు గంటలు ఇవ్వమంటే నాకేమీ అర్థం కావడం లేదు. ఇదేమైనా వక్తృత్వ పోటీనా? మీరు సమయం కేటాయించారు. మంత్రి గారు రిప్లయ్ ఇవ్వాలి. క్లారిఫికేషన్స్ ఇవ్వాలి. అది మాకు తెలిసిన సంప్రదాయం. ఈ సంప్రదాయం పోయి వక్తృత్వ పోటీలాగా పోటీ ఏమిటి?

చైర్మన్:- మీరు మాట్లాడిన తరువాత ఇంక ఎవరూ మాట్లడకూడదు అంటే ఎట్లా?

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, మైసూరా రెడ్డి గారు చదివిన రూలు చాలా క్లియర్‌గా ఉంది. వారు చెప్పారు. 304 అంటే 30, 40 నిముషాలలో పూర్తి చేసుకోవాలి అన్నారు. వారి సభ్యులే ఒక గంట 15 నిముషాలు మాట్లాడారు. ఇంకో సజెషన్ కూడా చెప్పారు. ఆ సజెషన్‌కు కూడా మాకు అభ్యంతరం లేదు. అటు నుంచి గౌరవ సభ్యులు మాట్లాడారు. మీరు పర్మిషన్ ఇస్తే హోమ్ మినిస్టర్ గారు రిప్లయ్ ఇస్తారు. దీనిని క్లోజ్ చేసుకుని రేపటి నుంచీ మామూలుగా రెగ్యులర్ అజెండాలోకి వెళ్లడానికి అవకాశం ఉంటుంది. గౌరవ సభ్యులందరూ ఒప్పుకుంటే హోం మినిస్టర్ గారు రిప్లయ్ ఇస్తారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, ఈ హౌస్‌లో ఈ సభ్యులు, ఆ సభ్యులు తప్ప మధ్యలో ఇంకెవరూ కనపడరా? మేము కూడా నోటీసు ఇచ్చాము. మీరు ఏదైనా రూలు పెట్టండి. ఆ రూలుని ఆచరించే వారం మేము. మీరు ఒకవేళ మేము మాట్లాడవద్దు అంటే మేము ఊరుకుంటాము. ఏమీ మాట్లాడము. రిమెయినింగ్ డేస్ ఇదే రూలు పాటిస్తాము అని చెప్పమనండి . యాక్సెప్ట్ చేస్తాము. ఎవరైతే నోటీసు ఇచ్చారో వారే మాట్లాడాలి. రిప్లయ్ ఇవ్వాలి అంటే ఆ రకంగానే చేస్తాము. మీరు ఏ రూలైతే పెడతారో దానిని పాటించాలి. మా ఇంటికి వస్తే ఏం తెస్తారు? మీ ఇంటికి వస్తే ఏం పెడతారు అన్నట్లుంది. మీకో రూలు, వారికో రూలు పెట్టి మధ్యలో ఉన్న మమ్ములను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దని మనవి చేస్తున్నాను.

CHAIRMAN: Now, the suggestion is given by the Hon'ble Finance Minister and if it is not acceptable he does not force the House.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- మా అభిప్రాయం మేము చెప్పాలి కదా?

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:- నా అభిప్రాయం చెప్పాను. ఇది గతంలో జరుగుతున్న సంప్రదాయం. మరి మధ్యలో ఎక్కడ మిస్ అయిందో మిస్ అయింది. ఇది మా పార్టీ ఇచ్చిన 304. ఎప్పుడూ కూడా ఏ పార్టీ 304 ఇస్తే ఆ పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడతారు. మళ్లీ కావాలంటే క్లారిఫికేషన్స్ ఇస్తారు. ఎప్పుడూ కూడా ఇటు నుంచీ వరస పెట్టి మాట్లాడించడం నాకు తెలియదు. ఇంతకు ముందు రామకృష్ణుడు గారు కూడా మెంబరుగా ఉన్నారు.

మ. 2.00

మంత్రిగారు ఎందుకు మిస్‌లీడ్ చేస్తున్నారో అర్థం కాదు. వారు స్పీకర్‌గా కూడా పని చేశారు. రేపటి నుండి అదే పాటించమనండి. 304ను తప్పకుండా అరగంటలోనో, 45 నిముషాల్లోనో ముగించండి. ఇదేమి అన్యాయం?

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈరోజు మా అభిప్రాయాలు విన్నారు. మిగతా సభ్యుల అభిప్రాయాలను కూడా విని ఒక డెసిషన్ తీసుకుంటే బాగుంటుంది. 304 ఎంత టైమ్‌లో పూర్తి కావాలనే దానికి సంబంధించి చర్చించి ఒక కన్‌క్లూజన్‌కు వస్తే నేను సంతోషిస్తాను. సెషన్ జరిగే మిగతా కాలంలో కూడా దీన్నే పాటిద్దాము. మా సభ్యులు మాట్లాడవద్దంటే పూర్తిగా వదలివేస్తాము.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: రూల్ ప్రకారం చూసినా ఏమెంబర్ రెయిజ్ చేస్తే ఆ మెంబర్ మాట్లాడిన తరువాత మంత్రిగారు క్లారిఫై చేయాలి. అదేవిధంగా యిస్తే మాకు అభ్యంతరం లేదు. యూనిఫార్మిటీ వుండే విధంగా చేస్తే నో ప్రాబ్లమ్.

CHAIRMAN: The rules are very clear. We have been following the rules strictly and we will do so. Today, there is a little deviation from the rules and it will not be repeated in future.

Now, the House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 2.02 P.M to meet again at 8.30 A.M on Tuesday, the 18th September, 2001.)

----